

ఆంధ్రసచిత్ర వారపత్రిక
పాఠకుల కోరికపై
గర్భస్థ శిశువు
చెప్పిన కథలు
ప్రారంభం!
28, నవంబర్-4, డిసెంబర్, '86

ఒక సరికొత్త కలర్ టీవీని రూపొందించడంలో 48,500 మంది ఏం చేశారో తెలుసా?



ప్రశంసార్హులైన లక్షలకొలది సాలిడేర్ ఖాతాదార్లలో ఈ 48,500 మంది ఒక లేశాంశం మాత్రమే. మా కంప్యూటరైజ్డ్ ఖాతాదార్ల డిక్షనరీనుంచి వీళ్ళను మేమురమారమిగా ఎన్నుకొన్నాం. వారి అభిప్రాయాన్ని గురించి అడిగాం. అందరూ ఏకకంఠంతో తప్పక చెయ్యవలసిందేనన్నారు, తదుపరి మా డిజైన్ ఇంజనీర్లు అలాగే చేశారు. ఫలితం: తయారైన వస్తువు అన్నిటికంటే అందంగా అన్నిటికంటే బాగా పనిచేసేదిగా కూడా రూపొందినది.

అయితే మా సరికొత్త CTS 606ను డిజైన్ చెయ్యడంలో ఈ 48,500 మంది ఖాతాదార్లు ఏం చేశారు? చాలా సరళమైన సాయం. మేం పంపిన ప్రశ్నల పత్రానికి ఎంతో శ్రద్ధగా, బాధ్యతగా జవాబులు వ్రాసి పంపారు. అందులో చాలామంది కొన్ని ప్రత్యేక సలహాలతో కొంత ముందడుగు వేశారు. ఆ సలహాలు ఆచరణాత్మకమైనవి, ఉపయోగకరమైనవి, కన్నుల పండువైనవి, విమర్శనాత్మకమైనవి కూడా. కొందరైతే డ్రాయింగులు కూడా వేసి పంపారు. వాటిని శ్రద్ధగా పరిశీలించినకొద్దీ మా R & Dకి అదొక ఆత్మ పరిశోధనావకాశంగా సహకరించిందంటే అతిశయోక్తికాదు, మేం ఊహించిన దానికంటే అధికమయింది. అన్ని వేల మందిలో అంత శ్రద్ధతోగూడిన, మనఃపూర్వకమైన ఉత్సాహం ఆశ్చర్యకరం, వారి అమూల్య సలహాలను మేం ఏకత్ర సమ్మేళనం చేశాం. యథార్థంగా అంతే. సరికొత్త CTS 606. కాని మీరు దాన్ని "ఖాతాదార్లచే నిర్మితమైన కలర్ టీవీ" అని పేర్కొనవచ్చు. మీ కోసం!

1. సుందరమైన, బలిష్టమైన ప్లాస్టిక్ మోల్డెడ్ క్యాబినెట్.
2. ఇల్యూమినేటెడ్ డిస్ప్లే.
3. సాఫ్ట్‌టచ్ చానల్/ప్రోగ్రాం- సెలెక్టర్లు.
4. స్మూత్ స్లైడింగ్ వాల్యూం కంట్రోల్.
5. పవర్ ఆన్/ఆఫ్ స్విచ్.
6. కనిపించని ఆపరేషన్ కంట్రోలు.
7. ఆడియో హార్మోనీకోసం 2-వే స్పీకర్ సిస్టమ్.
8. అన్నిటిని మించి, మీకు కావలసిన హామీకోసం మీరెంతోకాలంగా కోరుకున్నది. దీనికి తోడుగా పశ్చిమ జర్మనీ ఐటిటి నుండి వచ్చిన జీరో-డిఫెక్ట్ హై-టెక్ కంపొనెంట్లు.
9. సజీవతుల్యమైన కలర్ రీ ప్రొడక్షన్‌కోసం బ్లాక్ స్ట్రైప్ 90° ఇన్-లైన్ పిక్చర్ ట్యూబ్.

CTS 606
Looks better. Works even better!

Solidaire COLOUR
-that seldom fails!

నిలిచింది అంధకారానికీ, ఆమెకీ మధ్య కేవలం మీ సంతకం

శ్రీ. ఇ. కె. యస్. గుప్తా
ప్రధాన కార్యదర్శి, లోక కళ్యాణ సమితి, సుచేత భవన్,
11-ఎ, విష్ణు దిగంబర్ మార్గ్, కొత్త ఢిల్లీ-110 002.

రూ. 100/-కి అపరేషన్


○ ఒక శుక్లాల అపరేషన్ ఏడాదికి
○ 2 శుక్లాల అపరేషన్లు ఏడాదికి — ఏడాదికి/ఆర్నెల్లకి వోసారి కట్టవచ్చు డబ్బు
○ 4 శుక్లాల అపరేషన్లు ఏడాదికి — ఏడాదికి/ఆర్నెల్లకి/మూడు నెలలకీ చొప్పున డబ్బు కట్టవచ్చు.
○ 6 శుక్లాల అపరేషన్లు ఏడాదికి — ఏడాదికి/ఆర్నెల్లకి/రెండు నెలలకీ చొప్పున డబ్బు కట్టవచ్చు.

నేను, లోక కళ్యాణ సమితి పేర రూ.________లకు క్రాస్డ్ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ జతచేసి పంపుతున్నాను.

దయచేసి నేను, ఖర్చు భరిస్తూన్న వ్యక్తి/వ్యక్తుల ఫోటో, వివరాలు పంపండి.

పేరు________
చిరునామా________
వృత్తి________
తేదీ________ టెలిఫోన్________

ఆదాయపు పన్ను చట్టం, సెక్షన్ 80-2 క్రింద ఆదాయపు పన్ను మినహా యింపు వుంది.



ఊహించండి అలముకొంటూన్న చీకట్ల ప్రపంచాన్ని అలుక్కొని కనుమరుగవుతూన్న దృశ్యాలనీ, చదువనుకంటె మాటలకే అలవైన ప్రపంచాన్ని, రోజు రోజుకీ అంధకార బంధమవుతూన్న ప్రపంచాన్ని

అదే కాటరాక్ట్: శుక్లాల వ్యాధి. కంటి పొరల్ని కప్పివేస్తూ వెలుతురు పడకుండా నిరోధిస్తుంది. మీరీ మాటలు చదువుతూండగానే లక్షలాది మంది మన దేశంలో, 60వ పడిలో పడ్డవారు ఈ మసగ చీకట్ల వెలుతురులో బందీలవుతున్నారు వారికి సహాయం కావాలి. లోక కళ్యాణ సమితిలో మేము మీ సహాయం అర్థిస్తున్నాం.

మాకు తెలుసు, మీరు సహాయపడ్తారని. మేము ఏటా సుమారు 24,745 మంది నేత్రాలని పరిరక్షిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో 35 నేత్ర చికిత్సా శిబిరాలని నిర్వహించాం. ఇంతవరకూ 2100 మందికి శుక్లాల ఆపరేషను చేశాం. మీరూ సహాయం చేయవచ్చు ఈ ఆపరేషన్‌కి చాలా తక్కువ రూ 100/- అవుతుంది. శస్త్ర చికిత్స లేకపోతే దృష్టి అలుక్కుపోయినట్లు వుంటుంది. ఇది చదువుతూ సజల నయనాలతో మీ దృష్టి అలుక్కు పోయినట్లు. మీ దృష్టిని అంధత్వపు అంచున వున్న వారిపై నిలపండి. సహాయపడండి.

లోక కళ్యాణ సమితి

(స్థాపకురాలు: స్వర్గీయ శ్రీమతి సుచేత కృపలాని)

రాజకీయాలకి అతీతమైన, లాభాపేక్ష లేని స్వచ్ఛంద ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంస్థ

మీ దృష్టిని నిలపండి అంధత్వపు అంచునవున్న వారికై సహాయపడండి

(ప్రజా సేవలో లింటాస్ ఇండియా లిమిటెడ్ కొత్త ఢిల్లీ వారి సృజన)

దీపావళి సంచిక

విశాల నయన తార 'భానుప్రియ' కాకర పువ్వొత్తులు వెలిగిస్తున్న దీపావళి సంచిక ముఖచిత్రం అత్యంత ముగ్ధమనోహరంగా ఉంది దీపావళి కార్టూన్స్ చూడగానే నవ్వించేలా ఉన్నవి మొత్తం మీద 'దీపావళి సంచిక' మాకెంతో సంతృప్తిని కలిగించింది.

–కొండమూరి శ్యామ, గుత్తినదివి

★ ★ ★

31 అక్టోబరు –6 నవంబరు, 1986 'భానుప్రియ' ముఖచిత్రంతో వెలువడిన "దీపావళి సంచిక' ఆంధ్ర సచిత్ర వారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది

–చొడాబత్తుల సరోజ, కుప్పనపూడి

★ ★ ★

నటి. భానుప్రియ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రుల అభిమాన పత్రికలో వెలువడిన ఇమంది రామారావు గారి 'బ్రహ్మ! నీరాత తారుమారు' కథ చాలా బాగుంది రావినూతల సువర్నా కన్నన్ గారి కరిగిన శిల సీరియల్ అత్యద్భుతంగా సాగుతుంది. ఇంత మంచి సీరియల్ ప్రచురించిన వారికి నా హృదయ పూర్వక అభినందనలు.

-రెడ్డి పద్మావతి, మాచర్ల

★ ★ ★

దీపావళి సంచిక ఆంధ్ర సచిత్ర వారపత్రిక చూడ ముచ్చటగా వుంది సీరియల్స్ అన్నియు రసవత్తరంగా సాగుతున్నాయి దీపావళి కార్టూన్స్ మమ్మల్ని కడుపుబ్బ నవ్వించాయి.

–లంక వాసుదేవరావు, బొబ్బిలి

★ ★ ★

దీపావళి మెరుపులతో నటి భానుప్రియ (ముఖ చిత్రం) అందాలు ఒలక బోసింది 'దీపావళి హాస్య కథనం' చదివి నవ్వు ఆపుకోలేక పోయాం. కృష్ణావతార వైశిష్ట్యం' భక్తి రసామృతం అందించింది.

–పక్కి గోపాలకృష్ణపట్నాయక్,

బల్లిగూడ (ఒరిస్సా)

★ ★ ★

అందాల అభినేత్రి 'భానుప్రియ' ముఖచిత్రం ఆకర్షణీయంగా ఉంది. ఎ విమలా గణేష్ గారి 'పావని' సీరియల్ మాకు బాగా నచ్చినది. ఇంత మంచి సీరియల్ అందించిన రచయిత్రికి నా అభినందనలు.

–మైత్రేస్ ఉమాబాయి, కొవ్వూరు



దీపావళి సంచిక లోని కార్టూనులు తారా జువ్వల్లా వెలిగాయి కవితలు చాలా బాగున్నాయి

–చెంగల కృష్ణమూర్తి, లింగన్నపాలెం

ముఖచిత్రం

నిండైన తెలుగు దనము
నడుము నిండా వడ్డాణము
మెడ నిండా హారాలు
నయనాల వయ్యారాలు
అరుణిమ అంటిన కరాలు
నవ్వులు చిందిస్తూ–
నృత్య భంగిమై
'అష్టలక్ష్మి వైభవం'గా
అలరించే ముద్దుగుమ్మ (రాధ)
ఆంధ్ర సచిత్ర వార పత్రిక
అట్ట బొమ్మకె అందమొచ్చె .

–కె రాజేశ్వరి, విజయవాడ

వ్యాసాలు

రాధ (7–13) ముఖచిత్రంతో వెలువడిన సంచికలో పులిగడ్డ విశ్వనాధరావు గారి "అంతు చిక్కని అంతరిక్ష అతిథులు" బాగుంది. "విచిత్ర యధార్ధ గాథలు" శీర్షిక ద్వారా మాకు తెలియని ఎన్నో విషయాలను తెలియచేస్తున్న వ్యాసకర్తకు మా అభినందనలు.

–సింగం దత్తాత్రేయమూర్తి, ఒంగోలు

★ ★ ★

7–13వ సంచిక అత్యద్భుతంగా ఉంది. దీనిలోని "శ్రీశైల దివ్యక్షేత్రములో శిల్ప సౌందర్యాలు "వ్యాసం చాలా బాగుంది. అలాగే "అంతరిక్ష అతిథులు" కూడా బహు చక్కగా ఉంది.

–కొవ్వూరి వెంకటసాయిరామారెడ్డి,

పిట్టల వేమవరం

(73వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

28 నవంబరు – 4 డిశంబర్, 1986
శ్రీ అక్షయ నామ సం కార్తీక బ ద్వాదశి.

సంపుటము 79 : సంచిక 13

ముఖ్య సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు. 2.75
పోస్టులో 6నెలల చందా	రు. 78.00
పోస్టులో 12నెలల చందా	రు. 156.00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


ముఖచిత్రం :
నటి : శ్రీదేవి
(ఫొటో : ఎన్. ప్రభాకర్)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

ఇప్పుడు సౌందర్య పరిచర్యలో ఆనందం...
చందనము, పసుపుతో అనుదినం!



సంతూర్
చందనము, పసుపు చేరిన సబ్బు



సుఖానుభూతినిచ్చే సుగంధం గల చందనం. సౌందర్య పరిచర్య చేసే శుభ్రకారకమైన పసుపు. సాంప్రదాయిక సౌందర్య పరిచర్య గురించిన ఈ రహస్యం ఇప్పుడు ఒక కొత్త సౌమ్యమైన సబ్బుకు పరిమితం.

సంతూర్. నిన్నటి సౌందర్య రహస్యం నేటి స్త్రీకి స్వంతం.

100 గ్రా. గరిష్ఠ ధర. రు. 3.21 స్థానిక పన్నులు అదనం.

WIPRO Closer to the consumer

మీ సహజ సౌందర్య పరిచర్య.

everest/86/WIL/309 t

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

మాయాదర్పణం-మంత్రివర్గంలో మార్పులు!

కేంద్ర మంత్రివర్గంలో జరిగిన మార్పుల గురించి రాజీవ్ గాంధీ బృందం నన్ను సంప్రదించారన్నది నిజం కాదు. నన్ను కొన్ని సార్లు పిలిచారు కానీ ఆ చర్చలు ఒక తీరూతెన్నూ లేనివిగా ఉండి ప్రస్తుతానికి వాళ్ళేమీ మార్పులు చెయ్యాలనుకోటం లేదన్న అభిప్రాయం నాకు కలిగింది. అలాంటప్పుడు ఆ మార్పుల విషయం అందరి కన్నా ముందు నాకే తెలుసని పుకార్లెందుకు? అది అంతే! ఎందుకంటే నా దగ్గర ఒక చిన్న మాయాదర్పణం ఉన్నది. భవిష్యత్తుని తెలుసుకోడానికి చాలా మంది అధికార పార్టీ రాజకీయవాదులు నా దగ్గరకు వస్తూ ఉంటారు. కేంద్ర మంత్రివర్గంలో మార్పు-గురించి వినపడటానికి చాలా ముందుగానే వాళ్ళలో కొందరు నా దగ్గరకు రావటం మొదలు పెట్టారు.

అలా నా దగ్గరకు వచ్చిన మొట్టమొదటి వ్యక్తి అర్జున్‌సింగ్ - ముందు వచ్చిన పిట్టకి మేత దొరుకుతుందన్న సూత్రం ఆయనకి బాగా తెలుసులా ఉంది. ఆయన చాలా ఆందోళన పడుతున్నట్లు కనిపించారు. పాము లాంటి ఆయనే అలా ఉన్నారేమిటని పి. సి. సేథీ వంటి వ్యక్తి కూడా అన్నారు. ఏమిటి మీ ఇబ్బంది అని నేను అర్జున్‌సింగ్‌ని అడిగాను.

"నన్ను తీసివేస్తారేమోననుకుంటున్నాను" అన్నారాయన.

ఆయన్ని ఉత్సాహపరచటానికి ప్రయత్నిస్తూ "అలా జరగటానికి వీలులేదు. అసలు మీరిప్పుడు మంత్రివర్గంలో నే లేరు కదా?" అన్నాను నేను.

"వాళ్ళందరూ నాకు వ్యతిరేకంగా ఉన్నారు. పార్టీలో నేను చేస్తున్న కృషిని వాళ్ళు మెచ్చుటం లేదు" అన్నారాయన.

"ఎలాంటి కృషి?" అడిగాను.

"పార్టీని క్షాళన చేస్తున్నాను. రాజీవ్ అవినీతికి వ్యతిరేకి కాబట్టి అవినీతి పరులందరినీ ఏరిపారేస్తున్నాను. ఫలానా వారితో సహా..." అంటూ వివరించారు అర్జున్‌సింగ్.

నా మాయాదర్పణంలోకి చూసాను. ఆయన నిజంగానే కష్టాలలో ఉన్నట్లు నాకు కనిపించింది. పదవిలో నుంచి ఆయనని తీసి వేస్తారనటంలో ఏ మాత్రం సందేహం లేదు. కాని ఆయనని ఎక్కడికి పంపిస్తారన్నది మాత్రం స్పష్టంగా కనిపించలేదు. ఆయనని ఉన్నతమైన స్థానానికే పంపిస్తారని బహుశ మారిషస్‌కి హైకమిషనర్‌గా వెయ్యవచ్చుని చెప్పాను. అర్జున్‌సింగ్ నిరుత్సాహ పడ్డారు. కాని మాయాదర్పణం మాయాదర్పణమే, అర్జున్‌సింగ్ మాత్రం ఏం చేస్తారు?

ఆయన వెళ్ళిన తర్వాత నా వద్దకి వచ్చిన వ్యక్తి విఠల్ గాడ్గిల్. దాదాపు ప్రతి పగలూ లేదా రాత్రి టి. వి. పై కనిపించే ఆయన స్పృహ తప్పి పడిపోతారేమో అన్నంత దుఃఖాతిరేకంతో ఉన్నట్లు కనిపించారు. నా మాయాదర్పణంలోకి ఆయనని చూడనిచ్చి ఉంటే తప్పకుండా మూర్ఛపోయి ఉండేవారు. ఆయన రోజులు బాగా లేవనటంలో ఎంత మాత్రం సందేహం లేదు. అయితే పాపం, ఆ మాట ఆయనతో చెప్పటానికి నాకు ధైర్యం చాలలేదు.

"బాధ పడకండి, మీకేమీ ఫర్వాలేదు. కాని తరచు మీరు టి. వి. లో కనిపిస్తారని మాత్రం నేను గట్టిగా చెప్పలేను" అన్నాను. నేను అన్నదాంట్లో సూచనని ఆయన పసిగట్టి ఒక్క ఉదుటున బయటికి వెళ్ళిపోయారు. మరిక చాలా కాలం వరకూ ఆయన నా దగ్గరకు రారని నాకు తెలుసు.

తరువాత ఎవరు? అన్నాను. పి. సి. సేథీ నా గదిలోకి రావటం చూసి ఆశ్చర్యపోయాను. అదీ రివాల్వర్ లేకుండా.

"మీ టెలిఫోను ఇంకా బాగు పడలేదా?" కాస్త ఆశాజనకంగా ఉండేందుకు అడిగాను. కాని ఆయన మనస్సు వేరే వాటిపై లగ్నం అయి ఉన్నదని స్పష్టంగా నాకు తెలుస్తూనే ఉన్నది.

"నా విషయంలో మీరు ఏమి చెబుతారు?" ఢిల్లీలోని చిన్న పత్రికా విలేఖరికి కూడా ఇప్పుడు సుపరిచితమైన పెద్ద గొంతుకతో అడిగారాయన.

"అర్జున్‌సింగ్ బయటికి వెళ్ళటం మీరు వస్తూ ఉండగా చూసారా?" అన్నాను.

"అర్జున్‌సింగా ఆయన? ఏదో దయ్యాన్ని చూసినట్లు కనిపిస్తున్నాడు ఆయన!" అన్నారు సేథీ.

"త్వరలో నే చూస్తారాయన" అన్నాను.

సేథీకి శుభవార్త ఏదీ నా దగ్గర లేదు. అయితే ఆయన కళ్ళలో ఒకరకమైన కాంతి ఉన్నది. కాని నేను అదృష్టాన్ని పరీక్షించుకోదలుచుకోలేదు. నా మాయాదర్పణం చెప్పకపోయినా ఆయనని రాజీవ్‌గాంధీ భద్రతా వ్యవస్థకి అధిపతిని చేస్తారని చెప్పాను. అమెరికా వెళ్ళి తమకి నచ్చిన ఎలాంటి ఆయుధాన్ని లేదా ఆయుధాలని తెస్తారని, ఆయన ట్రంక్ కాల్స్ అన్నీ తక్షణం అందుతాయని ఆయనకి చెప్పాను.


సేథీ మూర్ఖుడేమీ కాదు. తమకి ఇంకా శని వదలలేదని ఆయన తెలుసుకున్నారు. ఆయనటు వెళ్ళగానే ఒక మహా కాయం ద్వారంలోకి ప్రవేశించింది. ఆ వచ్చింది అరుణ్ నెహ్రూ తప్ప వేరెవరూ కాదని కొంత సేపటికి గాని గ్రహించలేక పోయాను.

"ఈ జనం అంతా ఇక్కడి కొస్తున్నారు దేనికి? మీ దగ్గర ఏమైనా ఉన్నదా?" అడిగారాయన.

అర్జున్‌సింగ్, గాడ్గిల్, సేథీ, అరుణ్ నెహ్రూ వంటి వాళ్ళు మాయాదర్పణం ఉన్న ఎవరి వద్దకైనా వెళ్తారు.

ఇదంతా మామూలేనని, ఇందులో ప్రత్యేకత ఏమీ లేదని అరుణ్ నెహ్రూతో అన్నాను.

"అన్నట్లు నాకు సంబంధించిన సమాచారం



ఎదైనా మీ దగ్గర ఉన్నదా?" అడిగారాయన

మాయాదర్పణంలోకి దృష్టి సారించాను. కాని అది మసకగా కనిపించింది ఏది స్పష్టంగా లేదు. ఎన్నో టెంపోలు, ట్రక్కులు ఒక బంగళా బయట ఉన్నాయి సామాను బయటికో లేదా లోపలికో చేర వేస్తున్నట్లుగా ఉన్నది అంత స్పష్టంగా కనిపించటం లేదు అరుణ్ నెహ్రూకి స్థానభ్రంశం తప్పదని, లేదా ఆయన వస్తువులకి కదలిక ఉన్నట్లు స్పష్టం అయింది ఆయన పై స్థాయికి వెళుతున్నారో లేక క్రింది స్థాయికి దిగుతున్నారన్నది మాత్రం మాయాదర్పణం చూపించలేదు

"నాకేమీ విపరీతంగా కనిపించటం లేదు." అన్నాను అరుణ్ నెహ్రూ చాలా నిర్మొహమాటంగా ఉంటారు. విషయాన్ని త్వరగానే అవగాహన చేసుకున్నారు ఆయన చుట్టూ కదలిక ఎక్కువగా ఉందని చెప్పాను.

"అంటే నేను కొత్త ఇంట్లోకి వెళుతున్నానా?" అన్నారాయన

"అలాగే కనిపిస్తున్నది" చెప్పాను

"రేస్‌కోర్స్ రోడ్డు 5 వ నెంబరు ఇంటికేనా?" అన్నారు అరుణ్ నెహ్రూ.

ఇటువంటి వారి విషయంలో మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ఆయన ఎక్కడికి వెళతారన్నది చెప్పటానికి తగిన సమయం ఇంకా రాలేదు. అదే మాట ఆయనతో అన్నాను

"రేస్‌కోర్స్ రోడ్డులోని 5 వ నెంబరు ఇంటికి తప్ప మరెక్కడికీ మారటం నాకు ఇష్టం లేదు" అన్నారాయన.

ఏదో ఒక పెద్ద కదలికని పసిగట్టకపోతె వీళ్లందరూ కన్నాట్ ప్లేస్‌కి చాలా దూరంగా ఉన్న చిన్న టిక్కీ లాంటి నా ఆఫీసుకి రారన్న విషయం నాకప్పుడు తట్టింది ఏమై ఉంటుందది? అవిధేయులంతా కలిసి 150 మంది పార్లమెంటు సభ్యులని పోగుచేసి ప్రణబ్‌ని ప్రధానమంత్రిగా చెయ్యాలని అనుకుని ఉండవచ్చు. ఎప్పుడైనా, ఏ కాంగ్రెసులోనైనా తమకి మంత్రి పదవి ఎవరు ఇస్తే వారితో కలవటానికి సిద్ధంగా ఉన్న శరద్ పవార్‌తో కలిసి అరుణ్ నెహ్రూ కూడా వారితో చేరటానికి నిర్ణయించుకుని ఉండవచ్చు. రాజీవ్ చాలా మెత్తని వ్యక్తి అని గొర్బచెవ్ అనుకుని ఉండవచ్చు.. అలా అనుకోవటానికి అవకాశాలు అనేకం ఉన్నాయి

సరిగ్గా అప్పుడే, అదిగో, ఆ వచ్చేది మరెవరూ కాదు, సాక్షాత్తు రాజీవ్‌గాంధియే!

"హల్లో రాజీవ్" అన్నాను.

'నా కంప్యూటర్ చెడిపోయినట్లుంది. మీ మాయా దర్పణం నాకోసారి ఎరువిస్తారా?"

అంతే, ! ఆ మరునాడే మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ జరిగింది □

ఆంధ్రసచిత్రవారపత్రిక

పాఠకులకి అవకాశం

'గర్భస్థ శిశువు చెప్పిన కథలు' శీర్షిక క్రింద పాఠకులెవరైనా తమ రచనలని కథా రూపంగా కానీ వ్యాసంగా కానీ రాసి పరిశీలనకి పంపవచ్చు. తమ రచనతో పాటు ఈ క్రింద ఇచ్చిన కూపన్‌ని జతపరచి పంపవలసిందిగా కోరుతున్నాము. రచనలు తమ స్వంత ఊహలేనని, ఎవరినీ ఉద్దేశించినవి కావని, దేనికీ అనువాదం, అనుకరణ, కాపీ కాదని హామీ రాసి పంపాలి. రచన వ్రాత ప్రతిపై రాసినవారిపేరు, పూర్తి చిరునామా స్పష్టంగా రాయాలి. రచనతో పాటు దానిని రాసిన వారి ఫొటో కూడా జతపరిచి పంపవచ్చు. ప్రచురణకి స్వీకరించిన రచనలని అవి రాసినవారి ఫొటోలతో సహా ప్రచురిస్తాము.

రచనలు ఒక అరఠావు పేజికి మించరాదు. కాగితానికి ఒకవైపే సిరాతో లేదా బాల్‌పెన్‌తో రాయాలి.

ప్రచురణార్హంకాని రచనలని తిప్పి పంపగోరేవారు తమ రచనలతో పాటు తగినన్ని స్టాంపులు అతికించిన స్వంత చిరునామా కల కవరు జతపరచి పంపాలి. లేకపోతే వాటిని తిప్పి పంపటం, జరగదు. వాటిపై ఎటువంటి "ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదు.

ఈ శీర్షికకి పంపే రచనలని సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520003 అన్న చిరునామాకి పంపాలి. కవరు పై భాగంలో "గర్భస్థ శిశువు చెప్పిన కథలు" శీర్షికకి అని స్పష్టంగా రాయాలి.

ప్రచురించిన ప్రతి రచనకీ పారితోషికం ఉంటుంది. పాఠకులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము.

–సంపాదకుడు

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు


కథ వ్యాసం రాసిన వారి పేరు : ____________________

పూర్తి చిరునామా ____________________

____

____

పిన్ కోడ్ : ____________________



(గత సంచిక తరువాయి)

''ఏమిటి' నేను తోటలోకా' నన్ను రమ్మని అతను నీతో కబురంపాడా' ఆశ్చర్యంగా అన్నది మంజీర

నిన్నే' ఎందుకంత ఆశ్చర్యం? అన్నది హైమ

ఎవరైనా చూస్తే?'

'అది గతంలో' ఇప్పుడు పర్లేదు నిన్ను అతనికిస్తున్నట్టు ఊరందరికీ భోజనాలుపెట్టి మరి చాటాడు మామయ్య అయినా మీ ఇద్దరూ తోటలో కెళ్ళి మాట్లాడుకుంటున్నారు గానీ, ఎటూ ఉడాయించటంలేదుగదా! అక్కడ తోటమాలీ వగైరాలున్నారు అక్కడో పాడుబడ్డ బంగళా అయినా లేదు టింగురంగా అంటూ మీ ఇద్దరూ అందులో దూరి తలుపేసుకుని కొంప ముంచుతారనుకోటానికి

అందుకని ఎవరూ ఏమి అనుకోరుగానీ వెళ్ళు. కావాలంటే నేను తోడుగా వస్తాను'

"నువ్వెందుకూ మద్య?'

'అయింది? అంత వరకూ వచ్చావన్నమాట నీ సంగతి నాకు తెలీదూ?

'ఎలా వెళ్ళనూ' అంటూ ముందు నంగనాచిలా ఫోజు'

హైమ సాగదియ్యటం చూసి నవ్వింది మంజీర

తోటలో అతనితో ఏకాంతంగా

అతనికెంత ధైర్యం' ఉద్వేగంతో తనువంతా కంపిస్తోందా సన్నివేశాన్ని తలుచుకుంటే

జరిగిన కథ-3. ప్రణీత్ తండ్రి వెంకట్రామయ్య పైడిపల్లికు స్కూలు టీచరుగా వచ్చారు ఆయన భార్య కామేశ్వరి, పట్నంలో చదువుతున్న వారి కుమారుడు ప్రణీత్ పండక్కి పైడిపల్లికు వస్తాడు బాబూరావు, శర్వాణిల కూతురు మంజీర -బాబూరావు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మంజీర, హైమ ప్రాణస్నేహితులు తల్లిలేని హైమ మేనత్త దగ్గర ఉంటూంటుంది బావ రాజారావుకి హైమంటే ఇష్టం మంజీరను ప్రణీత్ ప్రేమిస్తున్నాడని తెలుసుకున్న హైమ అతనిని ఆటలు పట్టిస్తుంది ఏకాంతంగా మంజీరతో మాట్లాడాలనే కోరిక తీరకుండానే పట్నం వెళ్ళిపోతాడు ప్రణీత్ మంజీర తల్లిదండ్రులు, తాతగారు ఆమెను ప్రణీత్‌కిచ్చి వివాహం చేయాలని నిర్ణయించుకొంటారు ' ప్రణీత్ మంజీరకు ఓ ఉత్తరం వ్రాస్తాడు. అందులోని భావుకతకి అచ్చెరువొందుతుంది మంజీర ప్రణీత్, మంజీరల వివాహానికి పెద్దలు తాంబూలాలు పుచ్చుకున్నారు

అంటే వెళ్లటానికే నిశ్చయించుకున్నట్టా?

వెళ్లకుండా ఉండగలదా తను?

వెళ్ళాలంటే భయమేస్తోంది వెళ్ళొద్దనుకుంటే దిగులేస్తోంది

వెడితే అతనేం మాట్లాడుతాడు? ఏం చేస్తాడు?

ఏదయినా చేస్తే?

ప్రతి పురుషుడూ ఒంటరి స్త్రీని ఆమె బలహీనతల్ని క్యాచ్ చేసి ఎలా వాడుకుంటాడో అలా .

ఛ! ప్రణీత్ అలాంటి వాడుకాడు. అతనిలో భావుకత ఒక్కటేకాదు నిజాయితీ, ఆర్ద్రత కూడా ఉన్నాయి

"ఒంటరి ఆడదాన్ని గోడచాటుకో... ఇరుకు గదిలో మాసిన పక్క మీదికో, లాక్కెళ్ళి, ఆత్రంగా. అబగా ఎగబడి, కర్కశంగా నలిపి అవతల పారేసి పారిపోయే పిరికి సన్యాసి కాడతను."

'స్త్రీని తెల్లని మల్లితో పోల్చి ఆమెను స్పందింప చేసి బాధ్యతను, అనురాగాన్నీ సమపాళ్ళలో ప్రదర్శించి నెమ్మదిగా శాంతంగా ఆమెను తన కనుకూలంగా మలుచుకుని, తన ఉద్రేకాని కామె మధురమైన స్పందనలను కూడా తోడు చేసుకుని, ఆమెను తనలో లయింప చేసుకుని, ఆ మాదుర్యాన్ని తనతో పాటు ఆమెకూ పంచగల నేర్పున్న ఉదాత్తుడు తన ప్రియుడు.'

ఈ ఎలుగూ నీదేనురా ఊపిరి ఉండేదాకా ఈ జలమ కడదాకా " అనే కృతజ్ఞతను ప్రియురాలిలో సృష్టించగల మగధీరుడతను

మంజీర ఎర్రటి పెదాల మీద పాలమీగడలాంటి చిరునవ్వు తెల్లగా అందంగా జాలువారుతోంది తను తప్పకుండా వెడుతుంది

అతనికి ఆశాభంగాన్ని కలిగించటం తన తరంకాదు అసలు అప్పుడతను రాసిన ఉత్తరంలో నిండి ఉన్న మాధుర్యాన్ని ప్రత్యక్షంగా అనుభవించాలనే కోరిక తనలోనూ ఉంది

ఏం చీర కట్టుకోనూ? అన్నది మంజీర పక్కకు తలతిప్పి హైమను చూస్తూ

నా తల్లే' నేను అనే మనిషి నిక్కడున్నాననే స్పృహ ఇప్పటికైనా కలిగింది ధన్యురాల్ని

రాధమ్మ విరహాన్ని గురించి పైట తొలగిపోవటం , గొలుసులు పక్కకు జేరి చిక్కులు పడటం చీరకట్టు జారి పోవటం ఏ లోకంలోనో ఉన్నట్టు కళ్ళు ఆకాశంలోకి పెట్టి చూడటం తమలో తామే నవ్వేసుకుంటూ పరవసించి పోవటం

ఇదంతా బొమ్మల్లో చూసి నవ్వుకునేదాన్ని ఇన్నాళ్ళూ ఇప్పుడూ నిన్నే

చూస్తుంటే ఆ చిత్రకారుడి నేర్పును అభినందించకుండా ఉండలేక పోతున్నాను ఇంత ఖచ్చితంగా ఊహించ గలిగిన అతని మేధాశక్తికి నా జోహార్లు!" డ్రమెటిక్‌గా అన్నది హైమ

"మీ బావని రానివ్వు నేనూ ఇంతకింతా బదులు తీర్చుకుంటాను సమయం రాక ఇన్నాళ్లు అలా నిమ్మకు నీరెత్తినట్లున్నావుగానీ హమ్మా! టీజ్ చెయ్యటంలో నువ్వింత సిద్ధహస్తురాలివని నాకే తెలీదు "కళ్లలో దొంగ కోపాన్ని, కురిపిస్తూ అన్నది మంజీర

ఆ ముడుచుకున్న పెదాల్ని అందంగా ముద్దెట్టుకోటానికి ప్రణీత్ ఇక్కడ లేడే! పాపం! దురదృష్టవంతుడు అయినా రేపు ఇలాంటి ఒక్క అవకాశాన్ని కూడా మిస్సవడులే

పోవే తాతగారు వింటారు నీకింత సిగ్గు లేకుండా పోతోందేం? నీ సిగ్గునంతా మీ బావ టోకున దోచుకెళ్ళి పోయాడా?

సీరియస్‌గా అడుగుతున్నాను చెప్పు ఏం కట్టుకోను?

కాసిని చల్లటి మంచినీళ్లు పట్రా పో

'సరే

ఆగు

ఏం?

అందులో కాస్త నిమ్మరసం పిండి, పంచదార వేసుకురా"

ఏం ? పైత్యం చేసిందా?

అధికప్రసంగం చెయ్యకు ఆ నీళ్ళను తెల్లటి గాజు గ్లాసులో పోసి, ఆ గ్లాసు మీద నీ వేళ్ళ గుర్తులు పడకుండా తీసుకురా

'ఓసి రాస్కెల్' ఏం చీర కట్టుకోనూ అని అడిగితే అది చెప్పటానికింత పోజా! ఇంత అధికార ప్రదర్శనమా!

అంతే! అడిగేవాళ్ళ చెయ్యి కిందా చెప్పేవాళ్ళ చెయ్యి పైనా! వెళ్లు వెళ్లు

నవ్వు బిగబట్టుకుంటూ వంటింట్లోకెళ్ళింది మంజీర లోపల్నుంచి 'ఏమ్మా' వేడి చేసిందా?" అని శర్వాణి అడగటం.. 'నాక్కాదమ్మా హైమకి పైత్యం చేసిందట అని మంజీర జవాబివ్వటం హైమకు వినపడి నవ్వును అణచుకుంది

"ఇహ చెప్పు'

"ఊఁ .'

'ఈసారిందాకటిలా ఫోజు కొట్టావంటే తంతాను"

"తెలుసు వంగపువ్వు రంగు పట్టు జరీ లంగా కట్టుకో మాచింగ్ ఓణీ, బ్లౌజూ ఉన్నాయిగా! నీకా డ్రస్సు అందంగా నప్పుతుంది. జడకుప్పెలు... ముక్కుపుడక ఉంచుకో, పట్టాలు, చేతులనిండా ఉన్న గాజులు తీసెయ్యకు...

ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే... అతను బస్తీ బాబని, నీ అలంకరణనందు కనుగుణంగా మార్చుకుంటావేమోనని. అలా ఒద్దు.

ప్రకృతిని స్త్రీని పక్క పక్కన చూస్తాడతను. ఆ తోటలోకి నువ్వు నేను చెప్పినట్టు అలంకరించుకొని వెడితేనే బాగుంటుంది. కళకళలాడే తోట తల్లికి ముద్దుబిడ్డగా... అలవోకగా తామరలతో అలరించే చెరువుకు సోదరిగా.. అందాల తామర కన్యకు అనుంగు చెలిగా... ప్రకృతి సహజ సౌందర్యానికి దర్పణంగా అతని సరసకు నడిచి వెళ్ళు" అన్నది హైమ

"థాంక్యూ హైమా.... థాక్యూ వెరిమచ్.' సంతోషం ఆపుకోలేక హైమ బుగ్గను ముద్దు పెట్టుకొంది మంజీర

"ఓసి మిత్రద్రోహి! ఎంత పని చేశావే!" అన్నది హైమ

"ఏం చేశాను?" బిత్తరపోతూ అన్నది మంజీర.

'నా కన్నె బుగ్గను ఎంగిలి చేశావు! దీన్ని మా బావకెలా సమర్పించను?

విరగబడి నవ్వసాగింది మంజీర.

"ఏమిటర్రా అలా నవ్వుకుంటున్నారు? నాక్కూడా చెప్పండి నేనూ నవ్వుతాను." అంటూ వచ్చేరు తాతగారు.

ఆడపిల్లలిద్దరూ టక్కున నోరు మూసుకున్నారు.

తాతగారు మళ్లీ రెట్టించారు.

'ఏమీలేదు తాతయ్యా. రాత్రి హరికథకు వెళ్లాం నేను, అత్తయ్య రామ పట్టాభిషేకం హరికథ



ఒడిలో వెలి మోహన రాగం

రావణాసురుని చంపి సీతను తెచ్చుకున్న సందర్భంలో... చాలా రోజులు వియోగం తర్వాత సీతను చూసి చలించిన రాముడు "కసిగా ఉంది.... కసి కసిగా ఉంది." అని పాడుతూ సీత దరి జేరబోతుండగా హనుమంతుడు 'స్వామి' అంటూ వచ్చారట.

"అబ్బా నువు కాసేపు బయట కెళ్ళవయ్యా" అని రాముడు విసుక్కున్నాట్ట–

"ఎందుకూ?" అన్నాడట హనుమంతుడు.

"ఎందుకంటే ఏమి చెప్పను... అందుకేనని ఎలా చెప్పను...." అంటూ రాముడు నుదురు కొట్టుకున్నాట్ట.

ఈ విధంగా సాగింది హరికథ మొత్తం. దీన్ని నేను చెబుతుంటే విని మంజీర నవ్వుతోంది" అన్నది హైమ.

"ఛ. ఛ. వెధవపాటలు వీళ్ళూను. ఇప్పుడు వాళ్ళకసలు భక్తి బందలు ఉంది ఏడిస్తే కదూ? ఈ వెధవ సినిమా పాటలు వచ్చి పవిత్రమైన భారత, భాగవతాల్లోకి రామాయణంలోకి కూడా ప్రవేశించి ఇలా కలుషితం చేస్తున్నాయన్నమాట!

ఇలాంటి వాటిని మీరు ఖండించాలిగాని ఇలా నవ్వకూడదమ్మా" ఆవేశంగా అన్నారు తాతగారు.

"సారి తాతయ్యా" బుద్ధిమంతురాలిలా అన్నది హైమ....

"నీ జోక్ తుస్సుమంధి" తాతగారెళ్ళిపోయాక అల్లరిగా అన్నది మంజీర.

"అంటే అందిలే. కనీసం మనని ఈ ఆపద నించి రక్షించింది కదా" అన్నది హైమ.

* * * * * * *

తోటలో టెన్షన్‌గా ఎదురు చూస్తున్నాడు ప్రణీత్.

ఆమె వస్తుందా? వస్తుందనే చెప్పింది హైమ.

తలవంచి వాచీ చూసుకున్నాడతను.


నిర్ధేశించుకున్న టైం దాటి పదిహేను నిమిషాలయింది. ఎక్కడా ఆమె జాడలేదు.

కొంప తీసి ఆమె రాదా! అమ్మో! ఇంతగా ఎదురు చూశాక ఆమె రాకపోతే నిజంగా చచ్చిపోతాడు తను. ఈ ఆశాభంగాన్ని భరిచలేక... ప్రణీత్ కళ్ళు తళుక్కున మెరిశాయి.

ప్రకృతి మాత ముద్దు బిడ్డలా నడిచి వస్తోంది మంజీర.

"ఇన్నేళ్ళుగా ఒదిగి ఒదిగి ఉన్న ఒక మధురిమ, పైకి ఉబికి, అడుగులు తడబడగా కొత్త కళలు నేర్చుకుంటున్నట్లు ఉన్నదామె నడక...." కాంతులు చిమ్మే కళ్లతో ఆమె ప్రతి అడుగును... ఏ ఒక్కదాన్నీ మిస్ అవకుండా అపురూపంగా చూస్తున్నాడు ప్రణీత్.....

"పాలు మీగడల్లో నుంచి, జాబిల్లి అంచుమీద నుంచి, పువ్వుల పెదాల మీద నుంచి నడిచి వస్తున్నట్టుందామె.......!"



క్రమ క్రమంగా దగ్గరవుతున్న ఆమె మొహంలో ఎన్నెన్నో భావాలు. వర్ష సంధ్యాకాల హరిధనుః విహిత నీల వర్ణ మేఘాచ్ఛాదిత పశ్చిమ దిశవలె బహువర్ణ కిర్మీరితమై మనోహరంగా ఉందామె మొహం.

రెండడుగులు ముందుకు వేసి ఆమెకెదురేగి స్వాగతం చెప్పాడతను.

తల వంచుకొని చేతి గోళ్ళ వైపు చూసుకుంటూ అతని పక్కన నెమ్మదిగా నడుస్తోందామె. ఉద్వేగంతో కంపించిపోతోంది....

తన స్నేహితురాళ్ళ మధ్య ఆటలాడేటప్పుడు ఆ రోజు ఆమెలో పెల్లుబికిన చిలిపితనం... పెంకితనం ఇప్పుడు మచ్చుకు కూడాలేవు.

అడుగులేయడం నేర్చుకుంటున్నదానిలా.... మాటలాడటం మర్చిపోయిన దానిలా... సిగ్గు బరువున ఒదిగి ఒదిగి ముగ్ధలా నడుస్తోంది.

"మంజూ!" అన్నాడు ప్రణీత్.

"కొమ్మ మీదున్న కోయిల తన స్వరానికింకా తీపి నద్దుకుని సమీపంగా వచ్చి "మంజూ" అన్నట్లనిపించిందామెకు."

"ఊఁ" అన్నాననే అనుకుంది.

"అక్కడ కూర్చుందామా?" గున్నమామిడి చెట్టు క్రింద శుభ్రంగా ఉన్న ప్రదేశాన్ని చూపిస్తూ అడిగాడతను....

ఇద్దరూ ఎదురెదురుగా కూర్చుని ఉన్నారు. మోకాలిమీద మోచేతులానించి అరచేతలో గడ్డాన్ని దాచుకొని కూర్చుందామె. సిగ్గుతో పులకింతలో వింతగా మెరుస్తోందామె ముఖం.

ఆమెకి అనుభూతి కొత్త.

ఆమె "ఇంద్ర ధనుస్సు యొక్క ఒరిపిడి నెరుగని ప్రాగ్గగనరేఖ"

లజ్జారుణమైన ఆమె ముఖం మనోహరంగా ఉంది.

"మంజూ!" అరచేతిలో దాచుకున్న ఆమె గడ్డాన్ని పైకెత్తుతూ లాలనగా అన్నాడు ప్రణీత్.

"ఆమె పెదవుల మీద చిరునవ్వు సిగ్గుబారి అటు ఇటు పరుగెడుతోంది. ఆమె కళ్ళలోకి చూడాలనే అతని ప్రయత్నానికి చంచలమైన ఆమె చూపులు సహకరించటంలేదు."

ఆమె మొఖాన్ని రెండు చేతులతో పట్టుకొని ఆమె చూపుల్ని క్రాస్ చేయడంలో విజయం సాధించాక "మాట్లాడవా?" అన్నాడు ప్రణీత్.

"......"

"మాటలు రావా?"

తల అడ్డంగా తిప్పింది రావన్నట్లు.

ఊరికినే నవ్వొస్తోందామెకు. కారణంలేని ఆ నవ్వు కూడా ఆమె మొఖానికి అందాన్నే ఇస్తోంది.

"నేను నేర్పనా?" అన్నాడతను.

".........."

"ఏదీ నేను చెప్పినట్లను."

ఏమనను అన్నట్లు కళ్లెత్తి చూస్తుందామె.

"ఏం చెయ్యను ? నీకు మాటలు నేర్పాల్సిన బాధ్యత కూడా నామీదే పెట్టావాయె. సరే. అను "ప్రణీత్."

ఈ సారి ఆమె పెదవుల మీద చిరునవ్వు అలాగే నిలబడిపోయింది.

"అనూ"

శబ్దం రాకుండా "ప్రణీత్" అన్నట్లు ఉచ్చరించాయామె పెదవులు.

అతను చెప్పబోయేదాని మీద ఆసక్తి ఆమె మొఖంలో స్పష్టంగా కన్పిస్తోంది.

"నాకు వినపడేలా అనాలి" అన్నాడు ప్రణీత్.

అనను అన్నట్లు తల తిప్పిందామె.

"అనవూ?"

"......"

"సరే ఏం చేస్తాం ... గురువును లెక్కచేసే శిష్యుల కోసం ఈ కాలంలో వెతకటం తెలివితక్కువే మరి. ఈసారైనా కాస్త... కాస్త గట్టిగా ఉచ్చరించు". "ప్రణీత్" నిన్ను నేను మనసారా ప్రేమిస్తున్నాను. నువ్వంటే నాకు పడి చచ్చేంత

"లవంగ నూనె లేని టూత్ పౌడరు నాకు పనికిరాదు"




"నాకిష్టమైన టూత్‌పౌడరు ప్రామిస్. ఎందుకేమిటి, దీన్లో లవంగ నూనె ఉంది! అందుకే ఇది ఊరూరా పేరు మోసింది. లవంగ నూనెలో రెండు గొప్ప సుగుణాలున్నాయి. ఇది చిన్నచిన్న బాధలనుంచి పళ్లను సదా కాపాడుతుంది. పైగా పళ్లకు చెడుపుచేసే సూక్ష్మజీవులు దీనిదెబ్బకు నశించిపోతాయి.

ఇందువల్ల పళ్లు గట్టిగా ఉంటాయి. దీని మరొక గొప్ప గుణమేమిటంటే, ఇది నోటిని తాజాగా, సువాసనగా ఉంచుతుంది. అంటే మనం మాట్లాడుతుంటే ఎదుటి వాళ్లు మొహం తిప్పుకోరన్నమాట!

మరొక ముఖ్య విషయమేమిటంటే, ప్రామిస్‌లోని సద్గుణాలతో పోలిస్తే దీని వెల చాల తక్కువ. దీనిపైన పెట్టిన పైసపైసకూ మనకు ఫలితం దక్కుతుంది.

నన్నడిగితే ప్రామిస్ టూత్‌పౌడరే తెచ్చుకోమంటాను. ఇది లవంగ నూనెతో నిండినది. బల్సారా వారు ఎంతో ఆలోచనతో సృష్టించినది".



30 గ్రా. పౌచ్‌లో కూడా లభిస్తుంది.

లవంగ నూనెతో అద్భుత సృష్టి

ప్రామిస్
టూత్‌పౌడర్



బల్సారా—
టూత్‌పేస్ట్ విశేషజ్ఞులు

CHAITRA-B BLS 828 TEL

ఒడిలో చెలి మోహన రాగం

ఇష్టం. అనుక్షణం నీ సమీపంలో ఉండాలని మనస్సు తహతహలాడుతోంది.- ఇహనుంచి ఒక్క క్షణం కూడా నీకు దూరంగా ఉండను. నీ చేతిలో చేయి కలిపి ... కళ్లల్లో కళ్ళు కలిపి ... పెదవుల్లో పెద ..."

ఇహ ఆపుకోలేక పకపకా నవ్విందామె. ఆమె మొహం ఎంత కాంతితో తళతళలాడుతోంది

ఆమె పక్కగా జరిగి భుజాలచుట్టూ చెయ్యేశాడతను ... అతని భుజం ఒంపులో ఆమె తల అందంగా చిక్కుకుంది ... ఆమె జడలోనుంచి ఒక పచ్చ చేమంతి పూవు అతని షర్ట్‌లోకి జారిపడి, గుండెల మీదున్న గుబురు వెంట్రుకల మధ్య ఆగిపోయింది. దాన్ని తీసి ఆమె వేపు చూస్తూ పెదవులకానించుకొని జేబులో వేసుకున్నాడతను ..

ఆమె పెదవుల మీదున్న నవ్వును తన పెదాలతో స్పృశించాడు ప్రణీత్.

ఆమె గుండె ఝల్లుమన్నది

"తోటమాలివాళ్ళు చూస్తారు", అస్పష్టంగా అన్నదామె.

తననితాను నిగ్రహించుకోడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడతను.

అతనుదూరంగా జరిగితే దాన్ని భరించలేనట్లు ఆత్రంగా అతనిమీద చెయ్యేస్తోందామె. అతను దగ్గరగా వస్తే సిగ్గుతోనూ, భయంతోనూ, బేలగా మారిపోతోంది.

మాటలకన్నా మౌనమే వాళ్ల మధ్య అధికంగా చోటుచేసుకుంటోంది. అయినా ... ఎన్నో మాట్లాడుకుంటున్నట్లు ఒకరి మనసు ఒకరు చదివేసుకున్నట్లు భావాలు ఒక్కటిగా మారినట్లు అనిపిస్తుంది వాళ్లకి.

ఆమె సిగ్గుల్ని జయించిన విజేతలా గర్వంగా మెరుస్తున్న అతని మొహాన్ని చిరునవ్వుతో చూస్తుందామె ...

భావాలకు కూడా భాష ఉంటుందని, ఆ భాష మౌనంగా గాలిలో కలిసిపోయి మనసులోకి జొరబడి అపురూపమైన అనుభూతిని కలిగిస్తుందని ... వాళ్లకి తెలీదు.

నిశ్శబ్దం ఇంత అందంగా ఉండటాన్ని వాళ్లెరుగరు.

చీకటి నవ్విన చిన్ని వెలుతురులాంటి ఉషోదయంలా ఉందామె.

ఎరుపెరుపు చెక్కిళ్లతో విరిసిన చెంగల్వలా ఉంది.

మెల్లగా ఆమె చేతిని తన చేతిలోకి తీసి పెట్టుకున్నాడతను.

అరటిచెట్టు మొవ్వులాంటి అతని ఛాతిలో ఒదిగి ఫక్కున నవ్విందామె.

అతని గుండెలో ఆ నవ్వు చప్పుడు అందంగా ప్రతిధ్వనించింది. అప్పుడతని గుండె కింద నెత్తురు శరవేగంతో పరుగులు పెట్టింది. వంగి ఆమె నుదుటిని పెదవులతో స్పృశించి అలాగే ఆగిపోయి కళ్ళు దించి చూస్తూ "భూమధ్యరేఖ దగ్గరకన్నా, ఆడదాని భ్రూమధ్యరేఖ దగ్గర వేడి ఎక్కువని నాకిప్పుడే తెలిసింది". అన్నాడు ప్రణీత్.

అతని మాటలకి, స్పర్శకి ఆమె శరీరం రెండింతలవుతోంది.

"మృదు వక్షోజ నితంబ భారమై యౌవన ధనుస్సులా వంగిపోతోందామె..."

సంజ ఎరుపు సెలయేటి మీద చల్లిన తొలి సిగ్గులా ఉందామె ... సంధ్యవారం పులకరించి చిరుసిగ్గు పూలను పూసినట్లుంది ... ఆమె నవ్వు నొక్కిపడుతున్న ధ్వని నీళ్లను చేత్తో కదిపినట్లుంది... దూరం నుంచి దగ్గరవుతున్న ఒకసవ్వడి వాళ్ల మధ్యనున్న నిశ్శబ్ద మధురిమను భగ్నంచేసింది.

నీళ్ళు సరిగ్గా అందాయో లేదో చూడ్డానికి వస్తున్నాడు ముసలయ్య.

ఇద్దరూ లేచి ముందుకు నడిచి అరటితోట నడుమును చుట్టి కాలువ ఏటవాలుగా మలుపు తిరిగినచోట నిలబడ్డారు.

"చిన్నమ్మాయిగారూ పొద్దుగూకితే పురుగుపుట్ర వస్తాయి. ఇంటికెళ్లండమ్మా" అన్నాడు ముసలయ్య.

"ఇదిగో వెడుతున్నాం". అప్పుడేనా అన్నట్లు నిరాశగా మారుతున్న ప్రణీత్ మొహంలోకి జాలి కన్నులతో చూసి అన్నది మంజీర.

"పద మంజూ! ఇహ ఇంటికెడదాం" అంటూ వచ్చిన హైమను ఒ "వచ్చావా తల్లీ!" అన్నాడు ప్రణీత్ నిస్పృహగా.

"రాక? అలా వదిలేస్తే తెల్లవార్లూ ఒకళ్ల కళ్లలోకి ఒకళ్ళు చూసుకుంటూ ఇక్కడే కూచుంటార్కు మీరు. అప్పుడు మంజు ఏదమ్మా అంటూ తాతగారునన్ను పంటుతారు". అన్నది హైమ దబాయింపుగా.

"ఇప్పుడిహ నువ్వు కూడా మాతో పాటే నడుస్తావా ఇంటిదాకా?"

"వద్దాగా".

"మేం వస్తున్నాంగా?నువు ముందెళ్లరాదూ?"

"వెళ్లను. మిమ్మల్ని అంటిపెట్టుకునే ఉంటాను".

"రాక్షసి?"

"నీ చెల్లెల్నిగా".

....

ఉన్నట్లుండి హైమ మొహం వికసించింది.

డొంకదారి వెంట ఎయిర్‌బ్యాగ్ భుజానికి తగిలించుకుని నడిచి వస్తున్నాడొక యువకుడు.

సంధించి వదిలిన బాణంలా ఆ యువకునివేపు రివ్వున దూసుకెళ్లింది హైమ.

"వాళ్ల బావకదూ?" అన్నాడు ప్రణీత్.

"ఔను". అన్నది మంజీర చిరునవ్వుతో.

"బావా", అతని చేతిలో బ్యాగ్ అందుకొబోతూ ఆర్తిగా అన్నది హైమ.

"బాగున్నావా హైమా?" ఆమెను వారిస్తూ మృదువుగా అడిగాడతను.

అతని కుడి చెయ్యి ఆమె చెంపను ఆప్యాయంగా స్పృశించింది ...

మంజీరతో కలిసి వాళ్లకు ఎదురెళ్లాడు ప్రణీత్.

ఒకరికొకర్ని పరిచయం చేసింది హైమ.

హైమ మొహంలో వెలుగు చూసి కొంటిగా నవ్వాడు ప్రణీత్.

ప్రణీత్ చేతిని అందుకుని "హైమ ప్రతి ఉత్తరంలోనూ మీ గురించి రాస్తూనే ఉంటుంది. ఆ రకంగా మీరు నాకు ఇంతకుముందే పరిచయస్థులు." అన్నాడు రాజారావు అభిమానంగా

నలుగురూ కబుర్లు చెప్పుకుంటూ ఊరి వేపు సాగారు ...

* * * * * * *

పైడిపల్లిలో దుర్గ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన సందర్భంగా జరిగిన ఉత్సవాల్లో అది ఆఖరు రోజు.

ఆ రోజు ఊరేగింపు. ఊళ్లో సగంమంది పాల్గొంటున్నారు ... మిగిలిన ఆడవాళ్ళు కాయా, కర్పూరం తీసుకుని గుమ్మాల్లో నిలబడ్డారు. హైమ ఒక పళ్లెంలో కొబ్బరికాయ, కర్పూరం పెట్టుకొచ్చి కామేశ్వరికి తోడుగా నిలబడింది

తనూ వెళ్ళి, వాకిట్లో ఉన్న పొట్టి గోడ మీద నుంచి ఊరేగింపును చూడసాగాడు ప్రణీత్ ...

ఊరేగింపు దగ్గరవుతోంది ...

ఒక బండిమీద కనకదుర్గ ఉత్సవ విగ్రహం నిలబెట్టి ఉంది ...ఆ బండికి కాస్త ముందుగా ఉన్న గుంపులో కనకదుర్గ వేషం వేసుకున్న మనిషి ఉన్నాడు. కళ కళలాడే ముఖంతో ... దుర్గాదేవి అలంకరణతో ఉన్నాడా యువకుడు ...

అంతా అతన్ని ఆసక్తిగా చూస్తున్నారు ..

బండి వెనకాల పెద్ద గుంపు చేరింది. ఒక మోటారు వాహనం మీద వేదికలాంటిది ఏర్పాటు చెయ్యబడి ఉంది.

ఆ వేదికమీద ఇద్దరమ్మాయిలు, ఒకబ్బాయి కలిసి రికార్డ్ డాన్స్ చేస్తున్నారు.

అమ్మాయిలిద్దరూ సెక్సీగా వున్నారు. అర్ధ నగ్నంగా అలంకరించుకున్నారు.

"వంగమాకు ..." అనే పాటకనుగుణంగా అశ్లీలంగా ... జుగుప్సాకరమైన స్టెప్స్ వేస్తున్నారు వాళ్ళు. జనం వేలంవెర్రిగా ఆ బండి చుట్టూ చేరారు.దుర్గ ఊరేగింపునొదిలేసి అటు ఎగబడ్డారు. వాళ్లలో ఉన్న ఎర్రటి పిల్ల కాస్త నదరగా కనపడ్డ మగాళ్లకు ఒంగి తాంబూలమిస్తోంది. తాంబూలమందుకున్నవాడు అందులో డబ్బులు పెట్టి, తిరిగి ఆమెకందిస్తున్నాడు ...

"ఆరేసుకోబోయి ...పాడు" అంటూ ఒకడు కేకపెట్టాడు. అనేక కంఠాలతనికి కోరస్ పాడాయి.

వెంటనే ఆ పిల్ల "ఆరేసుకోబోయి పారేసుకున్నాను ..." అంటూ అమాంతం ఓణీ లాగి జనంలోకి విసిరేసి ఎగరటం మొదలెట్టింది ...

జనంలోంచి ఈలలు.... గోల మిన్నుముట్టాయి. ఒకడు ఆ ఓణీని జాగ్రత్తగా పట్టుకొచ్చి ఆమెకందించే నెపంతో ఆమె గుండెలమీద చెయ్యేసి నొక్కాడు.

మళ్లీ ఈలలు...!

ప్రణీత్ మనసంతా చేదుగా అయింది.


"మగాడి నలా నది బజార్లో నిలబెట్టి, ఆడవాళ్ళంతా ఈలలేసి గొలచేసే రోజాలొస్తే బావుండును." అన్నది హైమ.

"ఎవరు ఎవర్ని నిలబెట్టి గోల చేసినా ఒకటే, కాకుల్ని కొట్టి గ్రద్దలకేసినా... లేక... గ్రద్దల్ని కొట్టి కాకులకేసినా ఫలితం ఒక్కటే..." అన్నాడు.

అదికాదు అతనాలోచించేది.

కొన్ని కొన్ని సంఘటనలు మనిషిలో దాగిఉన్న పశు ప్రవృత్తిని బయటకులాగి ఎంత నగ్నంగా చూపగలవా అని. ఆ నగ్నత్వం ఇంత అసహ్యంగా ఉంటుందనే సత్యాన్ని ఆ మనిషి ఎప్పటికీ తెలుసుకోలేడా అని.....

గడుసులోకం —బాబు



ఒడిలో వెలి మోహన రాగం

పరిస్థితులు అతిదారుణంగా దెబ్బ తీస్తే తప్ప... ఏ ఆడది ఇలాంటి నికృష్ట స్థితికి దిగజారదు.

తప్పు ఆమెదికాదు. ఒక రకంగా... ఆ పరిస్థితులది కూడాకాదు. వాటిని తమ ఆనందానికుపయోగించుకునే ఈ రాక్షసులది తప్పు.

ఆడదాన్ని అపురూపంగా... సౌందర్య దృష్టితో చూసే మగాళ్ళకన్నా... హీనంగా, వెకిలిగా చూసే మగాళ్ల శాతమే అత్యధికం.

మానవుడు ఎంతో అభ్యుదయాన్ని సాధిస్తున్నారు. ఎన్నెన్నో కనిపెడుతున్నాడు..... నవనాగరికుడిగా రూపుదిద్దుకున్నాడు.... కానీ... ఈ స్థితి నుంచి బయటపడి, మానసికంగా నాగరికతను అలవరుచుకోలేకపోతున్నాడు....

తనలో ఉన్న అటవిక ప్రవృత్తి మీద విజయం సాధించలేకపోతున్నాడు. కనీసం అందుకు ప్రయత్నించ లేక పోతున్నాడు.... ఆడదాన్ని పదిమందిలో అవమానించి, అందులో పైశాచికానందాన్ని పొందే నీచత్వం ఆనాటి భారతం నుంచి, నేటి గాంధేయం వరకూ మగవాడిలో అవిచ్ఛిన్నంగా కొనసాగుతూనే ఉంది! దీనికి అంతం ఎప్పుడు?

"కనకదుర్గ సిగరెట్ కాలుస్తోంది! కనకదుర్గ సిగరెట్...." పిల్లల నవ్వులు కేకలతో ఆలోచనల్లో నుంచి బయటపడి అటుచూశాడు ప్రణీత్.

అందరి దృష్టి రికార్డ్‌డాన్స్ మీద కేంద్రీకృతమై ఉండటంతో అప్పటిదాకా ఉగ్గబట్టుకుని ఉన్న కనకదుర్గ వేషగాడు నెమ్మదిగా గోడపక్కకు జేరుకుని "అమ్మయ్య!" అనుకుని, సిగరెట్ వెలిగించి, గుండెలనిండా పొగపీల్చుకుని, అరమోడ్పు కన్నులతో తన్మయత్వం చెందుతున్నాడు....

ఈలోపున ఎవరో చిన్నకుర్రాడు అది చూసి సంభ్రమంగా.... హుషారుగా కేకపెట్టాడు. మిగతా పిల్లలంతా కూడా అక్కడికి చేరుకుని నవ్వుతూ గోలచెయ్యసాగారు...

గబుక్కున సిగరెట్ పారేసి "అరవకండెహే!" అని వాళ్ళను కసురుతున్న కనకదుర్గ వేషగాడిని చూసేసరికి నవ్వాగలేదు ప్రణీత్‌కి.

హైమా, కామేశ్వరి కూడా నవ్వసాగారు.

హడావుడిగా, గోడకానించి ఉన్న త్రిశూలం తీసుకుని జనంలో కలిసిపోయాడు కనకదుర్గ వేషగాడు...


ఊరేగింపు పూర్తిగా ముందుకెళ్ళి పోయాక రికార్డ్‌డాన్స్ బృందం అక్కడికి చేరుకుంది.

"ఛీ! పాడు ముండలు, బొత్తిగా సిగ్గూ శరం ఒదిలేసి మగాళ్ళ మీద కెలా ఎగబడుతున్నారో ఒళ్ళు బలిసిన ముండలు!" కసినంతా మాటల్లో గుమ్మరించి తిడుతూ.... కుతూహలం అపుకోలేక, తడికసందుల్లో నుంచీ, కిటికీ ఊచల్లో నుంచీ, ఉండీ ఉండీ, ఆ డాన్సర్లవేపే ఓరచూపులు చూస్తున్నారు కులస్త్రీలు, మనసులో ఏ మూలో ఆ ఆడవాళ్ళ పరిస్థితికి జాలి కలగబోతున్నా... దాని నోరు నొక్కేసి, వాళ్ళనలా తిట్టటంలోనే ఆనందాన్ని పొందుతున్నారు....

వాళ్ళు సొంతం కనుమరుగయ్యాక కూడా ఓపికున్నంత వరకూ వాళ్ళ గురించే మాట్లాడుకుని, తిట్టుకుని ఎప్పటికో ఇళ్ళలోకి వెళ్ళారు ఆ వాడకట్టు కులస్త్రీలు!

నేటి సమాజంలో ఆడదానికి, తనతోటి ఆడదానిమీదున్న సానుభూతి యొక్క స్వభావం ఇది!

(ఇంకా ఉంది)



కె. వి. ఆర్; ఎం. బి. ఆర్; భిలాయి

★ సెక్సు ఎడ్యుకేషన్‌పై మీ అభిప్రాయం?

● మొదట తల్లితండ్రులు, తరువాత టీచర్లు అవసరాన్నిపట్టి తెలియ చేయవలసిన విషయాలు పిల్లలకి తెలియ చేయాలి. తరువాత- ఏమైనా ఇబ్బందులు ఎదురైతే దాచి పెట్టుకోక యువతీ యువకులు- డాక్టర్లని సంప్రదించాలి. ఇది- క్లాసు రూంలోనూ, సెక్సు స్పెషలిస్టులనే- మోసకార్ల వద్ద నేర్చుకోవలసినది కాదు. అలాగే అడ్డమైన చెత్త పుస్తకాల ద్వారాను తెలుసుకో తగ్గది కాదు.

★ మీరు ప్రశ్నావళికి బదులు ప్రేమ శీర్షిక ఏదైనా నిర్వహించకూడదూ?

● ఏం నే[illegible]శ్నావళికి తగని వస్తువా?!

పి. ఆర్., కాకినాడ

★ మీరు కవిత్వం ఎప్పుడూ రాయలేదా?

● 'చేతకాని విషయాల జోలికి పోకూడదు' అని మా పెద్ద మామయ్య సూక్తి. అయినా 'ఓసారి కొంగ కవి కొంగ నాయిక- కొంగాత్మక' అంటూ కవిత్వం రాశా. ఎడిటరుగారు 'ఈసారికి క్షమించాను యింకెప్పుడు రాయకు' అన్నారు. దాంతో మానేశా. లేకపోతే- యీ సరికి నేనూ పుంఖాను పుంఖాలుగా మినీ కవితలు రాసేసేదాన్నే! ఒక్క నవలకి బదులు ఎన్ని కవితలు రాయచ్చో... ఊహించండి!

పి. ఎన్., గుంటూరు

★ స్వాతంత్ర్యం రాకుండా మన దేశం ఎలా వుండేదంటారు?

● ఇప్పుడున్న కంటే అధ్వాన్నమైన బ్రతుకు బ్రతుకుతూ వుండే వాళ్ళం!

ఎమ్. ఎల్. ఎస్. ఆర్., తంబళ్ళపల్లి

★ ప్రభువై వుండుటకు ఫలమేమి?

● ప్రసాదాలు! కాదా?

కె. ఎల్. ఆర్., కాశీబుగ్గ

★ రామలక్ష్మిగారూ వరకట్న దురాచారము పై ఎక్కడ చూసినా కథలు కబుర్లు వినిపిస్తున్నాయి తప్ప- సరైన పరిష్కారం లేదనిపిస్తోంది- మీ అభిప్రాయం!

● అవి కథలు కావు కబుర్లు కావు- పచ్చి నిజాలు. ఆడపిల్లలూ అబ్బాయిలూ- పెళ్ళి ప్రధానం అనుకోకుండా, ఆత్మాభిమానం ముఖ్యం అనుకునే దాకా ఇవి తప్పవు.

ఎమ్. వి. కె., సికింద్రాబాదు

★ కంటి చూపు చెప్తోంది... అన్న ఆరుద్ర పాటకి అర్థం తెలుసా?

● సినిమా పాటకి అర్థం వెతకను కాని- కంటి చూపు గురించి తెలుసు! అది నీపై గురిపెట్టిన బాణంలా భయపెట్టకలదు. అవమానించకలదు, నిప్పులు కురవ కలదు. మనిషి మనసుకి అద్దం పట్టకల యీ చూపు గుండెలను- ఆనంద తాండవం ఆడించ కలదు... తన చల్లని కిరణాలతో.

ఎస్. జడ్. హెచ్., తంబళ్ళపల్లి

★ విప్లవం అంటే ఏమిటి?



● వచ్చేదాకా తెలియనిది- తీరా వచ్చేక- ఇది కాదు యింకేదో అనిపించేది.

★ దేశ భక్తిని ఎలా ప్రకటించవచ్చు?

● చచ్చు భారతీయులు అంటూ తమ ఎదుట ఎవరేనా అంటూ వుండే గంగిరెద్దులా తలూపక నోరు ముయ్యండి- అనడం కూడ ఒక రకం దేశభక్తి.

★ సమానత్వం అనగానేమి?

● మనిషి- పుట్టుకలో సమానం. రంగు, జాతి, గుణం, ధనం - ఏదీ కాదు అని నమ్మి అలా చూడకల్గడం- సమానత్వం. నా ఉద్దేశ్యంలో మనిషి అంటే- ఆడా మగా కూడా!

వి. వి. ఎన్. ఎమ్., వరంగల్లు

★ కొందరెందుకండీ ఎదుటి వాడి బాధకి సంతోష- పడతారు?

● దెబ్బలు తిననివాడే గాయాల మచ్చలు చూసి నవ్వుతాడు అంటారు. మీరు వినలేదా? ఎదుటి వాడి దుఃఖంలో తన ఆనందం చూసుకునే వాడే- సాడిస్టు.

పి. ఎస్. ఆర్., కోటబొమ్మాళి

★ మైడియర్ అక్కయ్యా నేను మీ యింటికి చుట్టంగా వచ్చి వెడతానంటే ఎలా ఫీలవుతారు? శాశ్వతంగా వుంటానంటే ఎలా ఫీలవుతారు?

● చుట్టం చేపలాంటి వాడు. మొదటి రోజు ఫరవాలేదు. రెండో రోజుకి కంపు కొడతాడు! ఇక చుట్టమై కాక శాశ్వతంగా వుండడానికి నేనేం శరణాలయం రన్ చేయడం లేదు. మాది చాలా చిన్న కుటుంబం. చుట్టాలు తక్కువ. స్నేహ పాత్రులెక్కువ. అందుకే- హాయిగా వున్నా!!

★ మీకు అక్కయ్యా నా ప్రశ్నకి సమాధానం చెప్పండి అంటే మీరు తమ్ముడూ అనక ఫ్రెండ్ అని సంబోధిస్తారెందుకు?

● లేని చుట్టరికాలు గుర్తించను నేను! నాకు తోస్తే చిట్టి తల్లీ, బ్రదర్ అనడం వేరు. మీరు రాశారని చుట్టరికం కలపడం వేరు! ఫ్రెండ్ యీజ్ ఎ బెటర్ వర్డ్ అని నా ఉద్దేశం.

కె. కె. ఎల్. డి. పల్లి

★ పవిత్ర ప్రేమకు నిదర్శనంగా ప్రేమికులు తమ, ప్రేమను సలీం అనార్కలి లైలా మజ్ను పార్వతి దేవదాసు రోమియో జూలియట్‌లతో పోల్చు కుంటారే- వారిలో ఏ ఒక్కరి జీవితం సుఖాంతం కాలేదే....

● అందుకే లైలా మజ్నూల్లాగ - సలీమ్ అనార్కలీల్లాగ అంటారేమో.... ప్రేమ ఫలిస్తే - అది దివి నుండి భువికి దిగజారినట్టే కద! ప్రేమ ప్రేమిస్తూండడం వేరు- ప్రేమ బ్రతకడం ప్రారంభించడం వేరు!

ఎమ్. కె. ఎస్. ఎన్. అన్నవరం

★ మీరు రాసిన దేవుడు లేని చోట నవల మొన్ననే చదివాను. రియల్లీ సూపర్బ్. జైలు కుళ్ళునే కాదు ఏజెన్సీలో గిరిజనుల బాధలని కళ్ళకు కట్టినట్టు చిత్రించారు. చాలా థాంక్స్.

● సంతోషం.....

బి. వి. ఆర్. రాయగడ

★ సినీ కవి ఆత్రేయగారు ప్రేమ ఎంత మధురం ప్రియురాలు అంత కఠినం అంటున్నారు. మరి దీనికి మీరేమంటారు?

● ప్రేమ స్వేచ్ఛ భావన. ప్రియురాలు- హద్దులు దాటలేని ప్రాణం వున్న మనిషి- తన జాగ్రత్త కోసం – కఠినంగా ప్రవర్తిస్తుంది. □




పాఠకుల శీర్షిక ప్రారంభం!

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

ఎందుకు వ్యత్యాసాలు?

గర్భస్థ శిశువుచెప్పే కథలో "తల్లీ నీకు శతకోటి దండాలు" చదివి నాకు చాలా బాధకలిగింది. ఆధునిక విజ్ఞానం పెరిగి 45 రోజులు గడవగానే గర్భిణీనా? కాదా? అని యూరిన్ టెస్టువలన చెప్పగలుగుతున్నారు. సైన్సు ఇంతగా అభివృద్ధి



చెందినందులకు మనం చాలా గర్వించాలి. కానీ గర్భస్థ శిశువు ఆడో, మగో తెలుసుకొని ఆడశిశువువైతే అబార్షన్ చేయించటం కానీ, చేయించుకోవటం కానీ చాలా



అన్యాయం. ఎందుకంటె మొగకానీ, ఆడకాని కడుపులో మోస్తున్నాము, ఒకేలాకంటున్నాము. ఎందుకీ వ్యత్యాసాలు. మన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కానీయండి, మరి మితమయిన సంతానం కోసరం కానీయండి ఇద్దరి తరువాత ఇప్పుడందరూ అవకాశాన్ని బట్టి ట్యూబెక్టమీనో, వాసక్టమీనో చేయించుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఆడ అయినా, మగ అయినా ఒకటే. సంఘంలో ఇద్దరికీ సమానమయిన హక్కులు, అవకాశాలు ఉన్నయి. అలాంటప్పుడు ఎందుకీ అబార్షన్స్. తరచూ ఎబార్షన్ వలన గర్భసంచి జారటమో, అల్సర్ రావటమో జరుగుతుంది. అప్పుడు మొదటికీ మోసంవచ్చి గర్భసంచి తీసివేయటం జరుగుతుంది. దానివలన మరి బిడ్డలు పుట్టే అవకాశమే కోల్పోవటం జరుగుతుంది.

కడుపులో బిడ్డ అంగవైకల్యము కలదయితే ఎబార్షన్ చేయించుకోవటం మంచిది. కారణం ఆ బిడ్డను చూస్తూ జీవితాంతం నరకం అనుభవించలేము కనుక. ఏ స్త్రీ అయినా ఈ దురదృష్టకరమైన అబార్షన్స్‌కి బలి అవ్వకుండా ఆడో, మగో ఇద్దరిని కని అపరేషన్ చేయించుకుంటే ఈ గర్భస్థ శిశువుల మరణాలు నిరోధించవచ్చుకదా! ఆలోచించండి.

–కె. శ్యామలా కృష్ణ, బాపట్ల

పురోగమనమా?- తిరోగమనమా?

అదొక పెద్ద సిటీ, ఆ సిటీ పారిశ్రామికంగా, ఆధునికంగా, వైజ్ఞానికంగా కూడా ఎంతో అభివృద్ధి చెందినదని చెప్పవచ్చు. ఆ సిటీలో చాలా మంది ఎస్.డి.టి. ద్వారా ముందే మేల్కొని అమ్మాయిని కనడం మానేసి, అబ్బాయినే కన్నారు. కొందరు ముగ్గురూ అబ్బాయిలనే కంటే మరి కొందరు ఇద్దరబ్బాయిలతో ఒక అమ్మాయిని కనడానికి జాలితో పూనుకున్నారు. కనుక ఆ సిటీలో అబ్బాయిల సంఖ్య ఎక్కువ. అమ్మాయిల సంఖ్య తక్కువని చెప్పవచ్చు. ఈ విధంగా ఆడ జనాభా నిర్వీర్యం కాసాగిందనీ అనుకోవచ్చు. అందువల్లనే ఆ వూరిలో ఉమెన్స్



కాలేజీలోకి ఉమెన్స్ తక్కువయి ఉమెన్స్ కాలేజీ స్థాపన మానుకున్నారు పెద్దలు. ప్రస్తుతం కో- ఎడ్యుకేషనే అమలులో వుంది.

ఆ వూరిలోని పిల్లలు పెరిగి పెద్దవాళ్లు అయి పెళ్లీడుకొచ్చాక, ఓ సమస్య వచ్చి పడింది. అక్కడి అబ్బాయిలందరికి సరిజోడు అమ్మాయిలు కరువయ్యారు. ఆ వూరు కాకపోతే ఇంకో వూరనుకొని అమ్మాయిలను గాలిస్తే, అక్కడా అదే ప్రాబ్లం. అబ్బాయిలు ఎక్కువ, అమ్మాయిలు తక్కువ. అదృష్టవంతు



లైన కొందరబ్బాయిలకి పెళ్లిళ్లయితే, మిగతా వారు ఇదెక్కడి ఖర్మరా బాబూ అనుకుంటూ బాధ పడ్డారు. ఆ పరిస్థితులలో వరకట్న సమస్య కన్పించకుండా పోయి దాని స్థానంలో కన్యాశుల్కం వచ్చింది. ఈ మార్పుకు ఆడపిల్ల తల్లి దండ్రులు సంతోషిస్తే, మగ పిల్లవాని తల్లిదండ్రులు బిక్క మొఖం పెట్టారు.

ఈ పద్ధతి వచ్చాక అభ్యుదయ వాదులమనుకొనే కొందరు ఆడ జాతి నిర్వీర్యం అవుతుందని సభలు, సమావేశాల ద్వారా ఆందోళనలు జరిపారు. ఆ ఆందోళనల వలన అయితేనేమి కన్యాశుల్కం బాధ భరించలేక అయితే నేమి, చాలా మంది ఎస్.డి.టి. ద్వారా మగవాళ్లను తక్కువగా ఆడవాళ్ళను ఎక్కువగా కనడం మొదలు పెట్టారు. ఫలితం మామూలే. భూమి గుండ్రంగా వున్నట్లు సమస్య ఎక్కడి నుండి ప్రారంభమయిందో అక్కడికే వచ్చింది. కాని ఆడ, మగ అని "లాభాలతో తేడాలను" ఎంచక ఇరువురిని సమానంగా భావిస్తే ఈ తిప్పలు వుండవు కదా!

-నారదాసు పద్మ,
న్యూ పాల్వంచ.

"అమ్మా! నన్ను బ్రతకనివ్వు"

మరొక్కసారి ఆలోచించు ఉషా! మనకున్నది ఒక్క బాబే కదా! పాప అంటె నాకెంతో ఇష్టం.

మీరెన్నయినా చెప్పండి. నా నిర్ణయం మారదు. కేవలం మన ఇష్టాలతోనే సరిపోదండి! ముందు ముందు వారి జీవితాలను గురించి కూడా ఆలోచించాలి. నేడు ఆడదానికి జరుగుతున్న



అన్యాయాలను చూస్తూ కూడా మరో ఆడదానికి జన్మనివ్వలేను. ఈరోజే ఆసుపత్రికి వెళతాను.

నువ్వు చదువుకున్న సంస్కారవంతురాలవని అనుకున్నాను కాని ఇంత మూర్ఖురాలివి అనుకోలేదు. నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో! నేను ఆఫీసుకు వెళుతున్నాను. విసురుగా వెళ్ళిపోయాడు హరి.

* * *

అద్దంలో చూచి బొట్టు పెట్టుకుంటున్న ఉషకి ఏదో అస్పష్టమైన ఆకారపు ప్రతిబింబం కనబడింది.

నిన్ను ప్రాణ బిక్ష పెట్టమని అడగటానికి వచ్చాను.

అది నాకెలా సాధ్యం.

సాధ్యమయితే చేస్తావా!

ప్రయత్నిస్తాను.

అయితే మరో కొన్ని గంటలలో నువ్వు చేయించుకోబోయే ఎబార్షన్ మానెయ్.

అంటే నువ్వు....

నీ కడుపులో పెరుగుతున్న ఆడపిల్లను నేనేనమ్మా!

నో! నిన్ను బ్రతికించటం నా వల్ల కాదు. నిన్ను పెంచి పెద్ద చేసి అత్యాచారాలకు గురి చెయ్యలేను.

చూడమ్మా! దేశంలో ఎందరో ఆడవాళ్ళున్నారు. అందరూ అత్యాచారాలకు గురి అవుతున్నారా! ఎప్పుడో ఏదో జరుగుతుందని అమాయక ప్రాణాలను అంతమొందించటం అన్యాయం కాదా! నేటి బాలలే కదమ్మా రేపటి పౌరులు. ఆడవాళ్ళలో గొప్ప వాళ్ళు లేరా!పదహారు సంవత్సరాలు రాజ్యమేలి దేశాభివృద్ధికి దోహదం చేసిన "ఇందిర" స్త్రీ కాదా! ఎందరికో సేవ చేస్తూ ఉత్తమురాలనిపించుకుని, అందరికీ ప్రీతిపాత్రురాలయిన "మథర్ థెరిసా" స్త్రీనే కదమ్మా! జగతికి మూలం ఆడదే కదమ్మా! అటువంటి ఆడదాన్ని ఆదిలోనే తుదముట్టించి, స్త్రీ జాతినే నశింపచేయాలనుకోవటం మాతృత్వానికే మాయని మచ్చ కాదా! వద్దమ్మా! నన్ను చంపొద్దు. నన్ను బ్రతకనీయమ్మా!



ఏయ్ ఎవరు నువ్వు?

ప్రాణం పోసుకుని మూన్నాళ్ళు కాకపోయినా నూరేళ్ళూ నింపుకోబోతున్న ఓ పసి హృదయాన్ని.

అయితే నాకు కనిపించడం దేనికి?


ఆడదానికయినా మగవాడికయినా ఆత్మబలం విజయాన్ని చేకూర్చుతుంది. అందుకే ధైర్యంగా నాకు జన్మనీయమ్మా!

-మంతెన విజయలక్ష్మి,
విజయవాడ.

కరుణాస్త్రీ

"ఈరోజు ఉదయంనుండి మీరు కాఫీ తాగలేదట. అప్పుడే 10 గంటలు కావస్తోంది. నిజమేనా నాన్నగారూ?"

"నిజమే అనుకో! అయినా ఈ విషయం నీ కెవరు చెప్పారు?"



"శాంతి అక్కయ్య చెప్పింది. అయినా కోడల్ని 'కాఫీ యియ్యమ్మా' అని అడిగితే నామోషీయా మీకు? ఛి. పెద్దవుతున్న కొద్దీ పెడబుద్ధులు. అయ్యో! రిటైరైన నాన్నకు మరదలు కాఫీ కూడా పొయ్యడంలేదు అని అక్కయ్య అనుకోవాలనేగా మీ తాపత్రయం" ఈసడించుకొంటూ ఆఫీసుకు వెళ్ళిపోయాడు కృష్ణ.

హుం వాడికేం తెలుసు నెలకు పదిహేను రోజులైనా తను కాఫీ తాగడం లేదని, తను అడిగితేనేగాని, కోడలికి తనంత తానుగా ఏదీ యివ్వాలనిపించదని.

పక్కగదిలో బట్టుమార్చుకొని శాంతి వచ్చింది. చచ్చాం. కృష్ణమాటలు విన్నాదో ఏమిటో. శ్రీమన్నారాయణగారు కంగారు పడ్డారు. "ఏమ్మా. సాయంత్రమేనా నీ ప్రయాణం." మాట మార్చడానికి అడిగారు. లేపోతే సాయంత్రం శాంతి వెళిపోతుందని తెలీదా?


"అవున్నాన్నగారు సాయంత్రమే ప్రయాణం నాదికాదు. మనదీ."

"అదేంటమ్మా"

"అదంతే. యిక్కడ మీరొక్క క్షణం ఉండడానికి వీల్లేదు. మా ఇంటికి వెళ్ళిపోదాం. మా వారేం అనరు. ఒకవేళ ఆయనకూడా మిమ్మల్ని ఎప్పుడైనా నిస్సాకారంగా గనక చూస్తే, అప్పుడే మనం వేరేచోటికి వెళ్ళిపోదాం. మీ పెన్షను, నా జీతం మనిద్దరికి హాయిగా సరిపోతుంది. తమ్ముడికి మీరు గుడ్‌బై, మా వారికి నేను గుడ్ బై. ఒ. కె."

త్రుళ్ళిపడి లేచాడు శ్రీమన్నారాయణ. ఛీ మధ్యాహ్నం కల నిజంకాదు. ప్రక్కనే భార్య నిండు గర్భంతో ప్రశాంతంగా నిద్రపోతోంది. ఐదేళ్ల కూతురు శాంతి తల్లి ఎత్తు బొజ్జపై పుట్టబోయే చెల్లెల్ని చెత్తో నిమురుతోంది.

"నిర్మలా యింక నిద్ర చాలులెద్యూ.




మళ్ళీ నీకు రోజులు దగ్గరైపోతాయి 'కరుణ' పుట్టేలోపునే మరో సినిమా చూద్దాం. కమాన్ గెటప్."

ఏమిటి డాక్టరు యస్. డి. పరీక్షద్వారా ఆడపిల్ల పుడుతుంది అని చెప్పినప్పటి నుండి ముభావంగా ఉండే ఈయనలో సడన్‌గా ఈ మార్పు ఏమిటి. అప్పుడే పుట్టేపిల్లకు పేరు కూడా పెట్టేశారే 'కరుణ'ట. చక్కగా ఉంది పేరు.


సరస్వతులశాస్త్రి విశాఖపట్నం□

వ్యక్తిగతం



డాక్టర్ ఎం. జి. సారంగధరన్ (48) ఎయిడ్స్ (అక్వాయిర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సింద్రోమ్) వైరస్‌ని గుర్తించి ప్రపంచానికి వెల్లడించిన మొట్ట మొదటి వ్యక్తి. విజ్ఞాన శాస్త్ర అభివృద్ధిలో ఈయన సాధించిన అనేక ఘన విజయాలని పురస్కరించుకుని వాషింగ్టన్‌లో ఉన్న ప్రఖ్యాత భారతీయ సంస్థలు ఆయనని సన్మానించాయి. కేరళలోని అల్వేయిలో జన్మించిన ఈయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి రసాయన శాస్త్రంలో డాక్టరేట్ తీసుకున్నారు ప్రస్తుతం ఈయన అమెరికాలోని మేరీలాండ్‌లో ఉన్న బయోనెటిక్స్ రిసెర్చి ఇన్ కార్పొరేషన్‌లో కణ జీవశాస్త్ర విభాగం డైరెక్టరుగా ఉన్నారు

ఎయిడ్స్ మహమ్మారి 1981లో అమెరికా సంయుక్త రాష్ట్రాలపై విరుచుకుపడినప్పుడు ఆ వ్యాధి కారకమైన వైరస్ మానవ శరీరంలో ఏ విధంగా ఉంటుదో, రక్తంలో అది ఎలా వృద్ధి చెందుతుందో గుర్తించిన వ్యక్తి ఈయన. హెచ్ టి ఎల్ వి - 111 అనే ఆ వైరస్‌ని ఎదుర్కోగల రోగ నిరోధక కణాలని అభివృద్ధిచేసే విధానాన్ని ఆయన కనుగొన్నారు. విజ్ఞానశాస్త్ర సాంకేతికరంగంలో ఈయన అసమాన కృషికి గుర్తింపుగా గత ఏడాది ఆయనకి లిట్టన్ ఇండస్ట్రీస్ అవార్డు, ఈ సంవత్సరం బయో-ఎక్స్‌పో అవార్డు లభించాయి ... □



బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ఉపాధ్యక్షుడు జెఫ్రీ ఆర్చర్ సెక్స్ సంబంధమైన ఒక వ్యవహారంలో చిక్కుకుని తమ పదవికి రాజినామా చేశారు. శ్రీ ఆర్చర్ ప్రముఖ రాజకీయ నాయకుడే కాక సుప్రసిద్ధ నవలా రచయిత కూడా. అంతే కాకుండా బ్రిటిష్ ప్రధాని మార్గరెట్ థాచర్‌కి మిత్రుడు. బ్రిటన్‌లో అధికారంలో ఉన్న కన్సర్వేటివ్ పార్టీ సెక్స్ వ్యవహారాలలో చిక్కుకుని రాజకీయ సంక్షోభానికి గురి కావటం ఇది రెండవసారి. పార్కిన్‌సన్ వ్యవహారం మొదటిది. శ్రీ ఆర్చర్ కొన్ని రహస్యాలని వెల్లడించకుండా ఉండడానికి మోనికాకోగ్లన్ అనే 35 సంవత్సరాల పడుపుకత్తెకి లంచం ఇవ్వటానికి ప్రయత్నించారని 'న్యూస్ ఆఫ్ ది వరల్డ్' పత్రిక ఆరోపించింది.

తమ సన్నిహిత మిత్రులొకరి కోసం ఆయన ఈ పని చేశారని ఆర్చర్ ప్రతినిధి ఒకరు ఒక విలేఖరికి చెప్పారుట. కాని ఆర్చర్ మాత్రం తమ మిద వచ్చిన ఆరోపణలపై వ్యాఖ్యానించదలుచుకోలేదన్నారు. ఆ పత్రిక చేసిన ఆరోపణలలో నిజంలేదని ఒక ప్రకటన చేసి ఆయన తమ పదవికి రాజీనామా చేసారు. శ్రీ ఆర్చర్ భార్య శ్రీమతి మేరి కూడా తమ భర్తకి ఆ వేశ్యకి ఎటువంటి సంబంధం లేదని ప్రకటించారు ... □

వారఫలం

28-11-1986 శుక్రవారం మొదలు 4-12-1986 గురువారం వరకు

★ **మేషం :** ఇటీవల మీరు భారీ వ్యాపారంగాని, పత్రికా రంగానగాని చేసిన ప్రయత్నాలన్నీ సఫలమవుతాయి. ధన రూపేణా మంచి ఆసక్తిదాయకమైన వారం. స్థిరాస్తిని గూర్చిన చర్చలుండవచ్చు. ఉపయుక్తములయిన పనులు కొన్ని చేస్తారు, గమనించండి. స్త్రీలకు : నూతన మార్గాన ధన లబ్ధి.

★ **వృషభం :** ఇటీవల మీరు గావించిన ఒకానొక వ్యవహారమందు మంచి ఫలితం చిక్కిందని సంతోషిస్తారు. అనుకొన్న విధంగా డబ్బు అందిందని ఆనందపడుతారు. కుటుంబ సభ్యులతో గాని, చుట్టు ప్రక్కలవారితోగాని గొడవలు రాకుండా చూచుకోవాలి. స్త్రీలకు : ఉద్యోగ మందు మెరుగు కనిపిస్తుంది, ఆదాయం సమకూడు తుంది.

★ **మిధునం :** అవసరాలకు ద్రవ్యం అందుతుంది. వ్యవహారం ఏదయినా పరిష్కారం కావాలంటే సుకరంగా నెరవేరుతుంది. గమనించండి. పత్రికా రంగాన, చిత్ర రంగాన కొందరకు ప్రసిద్ధి ఏర్పడి తీరుతుంది. దేనికైనా కృషియే ముఖ్యం. 'కర్తవ్యం ముందు, తక్కిన వ్యవహారాలన్నీ తరువాతనే!' అని గ్రహించాలి. స్త్రీలకు : సుఖం, ఆనందం, ఆరోగ్య భాగ్యం.

★ **కర్కాటకం :** దూర దేశాలకు వెళ్లాలనే సంకల్పం నెరవేరుతుంది. కృషి లోపం లేకపోతే, ధనం అందుతుంది. ఇంకనైనా వారికని, వీరికని అప్పులు అందించటం మానుకోవాలి. అది ఎప్పటికైనా కష్టమే. బంధు ద్వేషానికి గురి కాకండి, అలాంటి సన్నివేశం ఏదైనా జరుగవచ్చు. స్త్రీలకు : వృత్తి యందు ప్రగతి, ధనాఢ్యుల వలన మేలు చేకూరుతుంది. అనవసరంగా మాట్లాడి యిబ్బందులు తెచ్చుకొంటారేమో!

★ **సింహం :** అయిన వారితోనో, పరిచితులతోనో, కడకు మిత్రులతోనో తగాదాలు రాకుండా చూచుకోండి, వృత్తి యందు పెంపు కనిపిస్తుంది. తోడివారి వలన కించిత్తు మేలు జరుగుతుంది. విద్యా పరిశ్రమ అనుకూలదాయం. ఎంతో కాలంగా జరుగుతుందనుకొన్న వ్యవహారం ఈనాడు సానుకూలం. స్త్రీలకు : కుటుంబానందం, విలాస కాలక్షేపానికి అస్కారమైన వారం.

★ **కన్య :** మి ధైర్యం మెచ్చుకో తగింది. ఇంట జరుగవలసిన శుభ కార్యాలను గూర్చి మంచి ధైర్యాన్ని ప్రదర్శిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంద. రాజకియ వాదులకు అనుకూల వారం. పత్రికాధిపతులకు, ఆయా కార్యాలయాలలో పని చేసే వారికి, విలేఖరులకు అనుకూల సమయం. స్త్రీలకు : వస్తు వాహన సేకరణకు అనుకూలం. ఉద్యోగంలో ఏదో మేలు.

★ **తుల :** గౌరవానికి లోపం లేకుండా చూచుకోవాలి, అంటే అప్పు సప్పుల విషయం బాధాకరమవుతుంది. కుటుంబ కలహాలు రాకుండా చూచుకోండి. రాజకీయంగా అదృష్టవంతమైన కాలంగా గ్రహించండి. వ్యవహార రీత్యా కూడా అనుకూలమే. స్త్రీలకు : నిత్య కృత్యాలకు, ఖర్చులు తట్టుకొనుటకు ఆటంకాలు వస్తవి.

★ **వృశ్చికం :** దూరాన్నుండి శుభ వర్తమానం అందుతుంది. నూతన విషయాలపై దృష్టి ప్రసరిస్తుంది. వ్యాపారం సానుకూలం అవుతుంది. కొందరకు కళా రంగాన సదవకాశాలు లభ్యమవుతాయి. కొందరకు ఉద్యోగమందు అభివృద్ధి చేకూరుతుంది. ప్రత్యక్షంగా మీకు అపకారం జరుగదుగాని, ఏదో అనానుకూలత ఉన్నది. స్త్రీలకు : కుటుంబానందానికి లోపం ఏర్పడటం చెప్పదగిన అంశం.

★ **ధనుస్సు :** యత్న కార్య సిద్ధి, గౌరవాభివృద్ధి, పత్రికా రంగ ప్రసిద్ధికి అవకాశం గల వారం, మాటకు విలువ పెరుగుతుంది. ప్రతిభ రాణిస్తుంది. ఒక్కటే మాట, అధిక వ్యయానికి గురి కాక తప్పదు. ఒక వేళ అది శుభ కార్యం కావచ్చు. మంచి రోజులు రాబోచున్నవని తెలివిడి చేసే వారం. స్త్రీలకు : అంతే, ఆదాయం, గౌరవం, ప్రసిద్ధి.

★ **మకరం :** నూతన యత్నాలకు దిగవచ్చు. నూతన వ్యాపారం ప్రారంభించవచ్చు. నూతన నిర్మాణ కార్యక్రమానికి దిగవచ్చు. చిత్ర నిర్మాణ యత్నం సాగించవచ్చు. రావలసిన డబ్బు రాబట్టకొన యత్నించవచ్చు. రాత్రింబవళ్ళు యత్నించి మేలు పొందవచ్చు. స్త్రీలకు : కృషి యందు లోపం లేకుంటే అన్ని విధాలా మేలే.


★ **కుంభం :** చిర కాలంగా ఒకానొక వ్యవహారం సానుకూలం చేసికోవాలని తపనపడ్డారు. ఆలోచనలతో కాలం గడిపారు. ఏమి జరిగింది? విధి వక్రించినపుడు ఎంతటి వారైనా ఏమి చేస్తారు. ఒక వేళ 'మోసగాడు' కూడ 'కిమిన్నాస్తి' అనవలసిందే. స్త్రీలకు : లలిత కళా వైజ్ఞానిక రంగాలలో చిక్కిన అవకాశాలు పోతాయి.

★ **మీనం :** రాశియందు స్థితుడైన 'రాహువు' ఈ వారం ఈ రాశి జాతకులకు మేలు చేయనున్నాడు. ధన సంపత్తికి కొదువ లేదు, వ్యయానికి వెనుకాడరు, కళా ప్రావీణ్య వికసిస్తుంది. మేధస్సు వికసిస్తుంది. నిర్దిష్ట కార్యం నెరవేర్చుకోగలుగుతారు. నిర్మాణ కార్యక్రమం అమలు జరుగుతుంది. స్త్రీలకు : వస్తు వాహన సేకరణకు అనుకూలం, ఆదాయమున్నది.

—విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

బొమ్మల సీరియల్


సీక్రెట్ ఏజంట్
విక్రమ్
మోహన్ * దిలీప్ కదమ్
13
హల్లో! ఠాకూర్? నేను విక్రమ్‌ని. రోసి సందేశం అందిందా?
అందింది. సరుకు వారిలో ఉన్నది. పడవ వాడు గుర్తున్నాడు కదా? అతనే మి హోటల్ దగ్గరికి తీసుకొస్తాడు.
ఠాకూర్! మన పథకంలో చివరి భాగం రేపు రాత్రికే. తిరుగు ప్రయాణానికి వేగంగా వెళ్లే చిన్న విమానం ఒకటి కావాలి.
ఆ జైలుకి 20 మైళ్ల దూరంలో ఉన్న విమానాశ్రయంలో అది సిద్ధంగా ఉంటుంది. అంతే (క్లిక్!)
అతను అక్కడ నుంచి బయలు దేరబోతూ ఉండగా వెనుకనుంచి నెమ్మదిగా ఎవరో వస్తున్నట్టు అడుగుల శబ్దం వినిపించింది.
మరుక్షణంలో విక్రమ్ పక్కకి దూకాడు.
ఆ వ్యక్తిని దొరకబుచ్చుకున్నాడు విక్రమ్.
ఎవరు నువ్వు?
© RANG REKHA FEATURES PVT. LTD. 1983
వెంటనే విక్రమ్‌కి చేదు వాసన లాంటిది వచ్చింది. ఉన్నట్టుండి ఆ వ్యక్తి లుంగలు చుట్టుకుపోతూ ప్రాణాలు వదిలాడు.
చీకట్లో నడుస్తూ ఎవరికంటా పడకుండా విక్రమ్ హోటల్‌కి చేరుకున్నాడు.
గుర్తున్నానా?
లేకేం మిస్టర్ లింగ్‌ఛూ. బాగున్నారా?
ఖచ్చితంగా ఇతన్నింతకు ముందెక్కడో చూసాను.
ఆ మర్నాడు సాయంత్రం బార్‌లో –
సరుకు తెచ్చావా?
ఆ! నా జేబులోనే ఉన్నది.
దానితో పాటే కొంత డబ్బు కూడా తీసి బారటెండర్‌కి ఇచ్చి, ఆ పొట్లాన్ని కౌంటర్ మీద పెట్టు.
(ఇంకా ఉంది)



(గత సంచిక తరువాయి)

పల్లెటూరి నుండి పట్నంకు ఆడపిల్లను పంపడం ఇష్టంలేక ఇంట్లోనే చదివించసాగారు. ఆమెకు వీణంటే ఉన్న ఆసక్తి రోజు రోజుకూ అధికంగా పెరగసాగింది. అది ఆమెకు తీరదేమో నన్న దిగులుగా తయారైంది. తల్లితండ్రులు అక్షరాభ్యాసం నాడు ఏదో ఊరడించడానికి అన్నారు. మళ్ళీ ఆ మాటే మరిచిపోయారు.

ఆఖరికి ఆమె పుట్టిన రోజు నాడు అడిగింది.

"కల్యాణీ కొత్త బట్టలు కట్టుకో! నగలు పెట్టుకో." అని తల్లి బ్రతిమాల సాగింది.

మంచం దిగలేదు కల్యాణి. మిట్ట మధ్యాహ్నం పన్నెండు గంటలకు పొలం నుండి ఆమె తండ్రి వచ్చాడు. కూతురి పుట్టిన రోజున ఇల్లింత నిశ్శబ్దంగా ఉండటం ఆశ్చర్యమేసింది.

"ఏం ఇల్లింత నిశ్శబ్దంగా ఉంది. అది కోరినవి ఏం కొని పెట్టలేదు. ఎందుకైనా కోపం వచ్చిందా. ఎక్కడా సందడి లేదు." అని అడిగారు.

"ఏమ్మా కల్యాణీ! ఎందుకమ్మా అలా ఉన్నావు? ఏం కావాలి నీకు?" అని లాలనగా కూతురి వద్దకు వెళ్ళి అడిగాడు.

"నా అక్షరాభ్యాసం నాడు ఏమన్నారు?" కోపంగా అడిగింది.

"బాగా చదువుకో మన్నాను." ఏమీ ఎరగనట్లే అన్నారు.

"నేను చదువుకో లేదా?"

"మరి అలకెందుకు?"

"బాగా చదువుకుంటే వీణ చెప్పిస్తాననలేదా?"

"అన్నాం!"

"అంటే మరి మీరు ఈ రోజు వరకూ ఆ ఊసు ఎత్తలేదు. నాకు వీణ పట్టుకోడమే కాదు, వాయించే వయసు వచ్చింది. మాట వరుసకైనా చెప్పిస్తాననరు."

జరిగినకథ-1 : వసంత తన భర్త భానుమూర్తి ప్రోత్సాహంతో గురుకుల వాస పద్ధతిన ప్రారంభించిన స్కూలులో వీణ కచేరి చేయడానికై తన స్నేహితురాలు లలితను ఆహ్వానిస్తుంది. లలిత వీణకచేరి విన్నవారంతా ఆమెని ప్రశంసిస్తారు. వసంత లలితకు కళ్యాణి కథను చెప్పడం ప్రారంభిస్తుంది. కళ్యాణి అయినింటి ఆడబడుచు. అక్షరాభ్యాసం రోజున సరస్వతీదేవిని పూజిస్తున్న కళ్యాణి దృష్టిదేవి చేతిలోని వీణపై పడింది. అప్పటినుండి ఆ అమ్మాయికి తనూ వీణ నేర్చుకోవాలనే కోరిక బలపడసాగింది.

"నీకు విజయనగరం సంబంధం చేస్తాం. అక్కడ వాసా వెంకట్రావుగారనే గొప్ప వీణా విద్వాంసులు ఉన్నారు. వారి దగ్గర నేర్చుకోవచ్చును."

"ఏం? పెళ్ళి చేసుకుంటే గానీ వెంకట్రావుగారు చెప్పరా?" పెళ్ళంటే అర్థం తెలియని పసిపిల్ల. అడగదలచుకున్నది నిర్భయంగా అడిగింది.

"అదికాదు తల్లీ! మన ఇంట్లో రజస్వల కాకుండా పెళ్ళి చేయడం అలవాటు. నువ్వు మా ఏకైక సంతానం. కన్యాదానం చేయాలి, మాకు వారసుడు పుట్టాలి." కష్టసుఖాలు పిల్లలకు చిన్నప్పటి నుండీ తెలుసు. అలవాటు చెయ్యాలనో, మరి ఏదో ఆమెకు నచ్చచెప్పడమో, అలా ఒకటొకటి అనేశారు. కల్యాణి విసుగ్గా-

"పొండి నాన్నగారూ! అవేం నాకు చెప్పవద్దు. నాకు వీణ నేర్పించాలి. అంతే! లేకపోతే నేనింకెప్పుడూ పుట్టిన రోజు చేసుకోను."

ఇంతలో అటుగా వచ్చి ఈ సంభాషణ వింటున్న తల్లి కసురుకుంది.

"అదేంటే అయినింటి ఆడపిల్లవు. అటువంటి అశుభం మాటలు బాగు లేవు. ఏదో ఇంటికి దీపంలా నువ్వొక్కర్తెవైనా పుట్టావని సంబర పడుతున్నాం. నీ కిటువంటి పాడు బుద్ధులూ, మాటలూ ఎక్కడ్నుంచి వచ్చాయి."

కల్యాణి తండ్రి తల్లిని లోపలికి పిలిచాడు.

"చూడు! దానికి ఎలాగో నచ్చచెప్పు. ఆ విజయనగరం సంబంధం గురించి కనుక్కుంటాను. అది కుదిరితే అమ్మాయికి వాళ్ళే చెప్పించుకుంటారు."

"ఆ! మీ పిచ్చిగాని పెళ్ళయిం తర్వాత వాళ్ళు నేర్చుకోనిస్తారా? అదో పిచ్చిది, దానికి మీరు వంత పాడటం." ఆవిడ తేలిగ్గా తెల్చి పారేసింది.

"ఏదో ఒక్కగానొక్క పిల్ల, దాన్ని పుట్టిన రోజు పూట కష్టపెట్టకు."

కల్యాణి అంత సులభంగా లొంగలేదు. తండ్రి చేత చేతిలో చెయ్యేసి ఒట్టు వేయించుకొంది. సంబంధం కుదరనీ, మాననీ తనకనవసరం. తనకెలాగైన వీణ చెప్పించాలని షరతు పెట్టింది.

విజయనగరం వారు వచ్చారు. గిల్లితే పాలుగారే పాలరాతి ప్రతిమ లాంటి కల్యాణి వారికి ముఖ్యం. వారి ఇల్లు, వాకిలి, తోట, పొలం, నగలు, మొ. వి. కనిస మర్యాదలయాక వారు ఆఖర్న కోరిన కోరికకు తలదిమ్మెక్కి పోయింది రమణమూర్తి గారికి. వాళ్ళకి పిల్లలు లేరా? ఇంత కోరరాని కోరిక కోరడానికి వారికెనోరెలా వచ్చింది? అయినా మర్యాద కోసం మవునంగా ఊరుకున్నారు.

ఆ రాత్రి.

"మంగా! మనకి ఆలస్యంగానైనా భగవంతుడు అనుగ్రహించి సంతానం కలిగిందని సంతోషపడ్డాం." అని విచారంగా అన్నారు.

"ఏమైందండీ? అలా ముఖం చిన్నబుచ్చుకొని ఉన్నారు." అని అడిగింది -

అలిమేలుమంగ.

"మనకి ఒక వంశాంకురం పుడతాడని పుట్టెడాశతో ఉన్నాం. ఆ ఆశ తీరేట్టులేదు. విజయనగరం సంబంధం కుదుర్చుకుంటే బాగుంటుందేమో! పిల్లదాని ఆశ తీరుతుంది. వారు కోరరాని కోరిక కోరారు. అందుకే నాకెటూ పాలుపోడం లేదు."

"ఏమిటి కోరారు? ఉదయం నుండీ మీ మనసులో దాచుకుని మథనపడితే నాకెలా తెలుస్తుంది?"

"ఏముంది! మనకున్న ఆస్తంతా మన తదనంతరం అమ్మాయికే చెందేట్టు విల్లు వ్రాయాలి. వంద తులాల బంగారం బాల తొడుగు పెట్టాలి. ఇంకా ఇంకా తరగని తంపలాంటివెన్నో... నాకు చెప్పే ఓపిక లేదు."

"వారు ఎన్నడిగినా చేస్తాం ఎందుకంటే ప్రస్తుతానికి మనకున్న దొక్కతే పిల్ల. వారు అడగనక్కర్లేదు. ఆస్తంతా ఎటూ అమ్మాయికే చెందుతుంది కదా! ఎందుకైనా మంచిది, మనకు మగపిల్లవాడు పుడతాడనే అనుకుందాం. సగం ఆస్తి వాడికే కట్టపెడతాం. సగం ఆస్తి అట్టేపెట్టి, సగం అమ్మాయి కిచ్చేద్దాం. పిల్లాడు పుట్టకపోతే అది కూడా మన తదనంతరం అమ్మాయికే చెందుతుంది. ఎంత ఆలస్యంగా సంతానం కలిగినా, మీకు నలభై దాటలేదు. నాకు ముప్ఫయి అయిదు నిండలేదు. ఉన్న ఆస్తిని అభివృద్ధి చేయడానికి వయసుంది." అంది ఆమె. దానికతడు–

"అవును! వారికివన్నీ తలకెక్కవు. ఉన్నపళంగా ఆస్తంతా అమ్మాయికి వ్రాస్తే చేసుకుంటాం? లేకపోతే మీ సంబంధం వద్దు అన్నారు".

"అంత మూర్ఖులు మనమ్మాయికి పెళ్ళయిన తర్వాత వీణ చెప్పిస్తారనుకోడం వట్టి అవివేకం. కేవలం డబ్బు కోసం మనమ్మాయిని చేసుకొనే వారింట్లో ఇది సుఖపడదు. ఇంకొక సంబంధం చూసుకుందాం."

కచ్చితంగా తన నిర్ణయం తెలియచేసిందామె.

"నేనూ అదే అనుకుంటున్నాను..." అని అతడూ ఆమెతో ఏకీభవించాడు.

ఇలా కల్యాణి బాల్యవివాహం జరగలేదు. నిత్యం ఇంట్లో వీణ నేర్పించమని అలకలు, పేచీలు ఎక్కువైనాయి. ప్రతిరోజూ ఈమెని లాలించేసరికి తల ప్రాణం తోకకి వచ్చేది. ప్రయివేటు మాష్టారు కూడా అమ్మాయి ఇంత నిరాసక్తంగా తయారైందేమిటని ఆలోచించారు. ఆఖరికి ఒకరోజున కల్యాణినే అడిగారు.

"అమ్మా! నువ్వేదో మనసులో పెట్టుకున్నావు. తెలివైన దానివి. కావాలని చదువుని నిర్లక్ష్యం చెయ్యడం ఏం బాగులేదు. పట్టణాల్లో ఇప్పటికే ఆడపిల్లలు



రసరాగ వాహిని

చదువులకి, ఉద్యోగాలకి వెళుతున్నారు. నీ చేత మెట్రిక్‌కు కట్టించాలని నా అభిలాష. పల్లెలో నువ్వే మొదట చదువుకున్న ఆడపిల్లవవుతావు." అని బుజ్జగించారు.

కల్యాణి కూడా,

"అలాగే మాష్టారూ! నాకు చదువన్నా ఇష్టమే. ఎందుకో (బొమ్మ) వీణను చూడగానే ఎంత తొందరగా వాయిద్దామా అన్పిస్తుంది. మీకు తెలిసిన సంగీతం మాష్టరు ఎవరైనా ఉంటే కాస్త మా నాన్నగారికి నచ్చజెప్పి పెట్టించండి."

బ్రతిమాలింది మరి మరి...

"అలాగేమ్మా! నీకు సంగీతం యందు ఉన్న ఆసక్తి వృధా పోనివ్వకూడదు. ఇప్పుడిప్పుడే పూర్వపు కట్టుబాట్లు సడలుతున్నాయి. నేను నాన్నగారితో తప్పకుండా చెబుతాను." అన్నారు.

కల్యాణి ప్రయివేటు మాష్టారు ఈ విషయం గురించి తీవ్రంగా ఆలోచించి ఆమె తండ్రిని అడిగారు.

"అమ్మాయికి వీణంటే ఉన్న ఉత్సాహం చూస్తే ముచ్చటగా ఉంది. మీరు తరచు పట్నం వెళ్తుంటారు. నేను వేరే చెప్పేదేముంది. ఆడపిల్లలు స్కూళ్ళకి, కాలేజీలకి వెళ్తున్నారు. డాక్టరి కోర్సు చదువుతున్నారు. టీచరు ట్రయినింగు అవుతున్నారు. విజయనగరం సంగీత కళాశాలలో ఆడపిల్లలు వీణ అభ్యసిస్తున్నారు. మీ చుట్టాలెవరైనా ఉంటే అమ్మాయిని అక్కడుంచి వీణ చెప్పించవచ్చును." అని అతి నిదానంగా చెప్పారు.

అందుకు రమణమూర్తిగారు-

"మాకు ఒక్కగానొక్క పిల్ల. పైవాళ్ళింట్లో ఎలా పెడతాం మాష్టారూ! పోనీ కాపురం పెడదామంటే ఇక్కడ పొలం వ్యవహారాలు ఎవరు చూసుకుంటారు. అందుకని ఏదైనా మంచి సంబంధం చూసి ముడిపెట్టేస్తే అత్తవారు చెప్పించుకుంటారని ఆశించాను. అదిగాక అమ్మాయికి వివాహం చేస్తే కన్యాదాన ఫలం దక్కి వంశాంకురం పుడ్తాడని చిన్న ఆశ కూడా లేకపోలేదు. కాని ప్రతీవారూ అమ్మాయి వెనుకనున్న ఆస్తినే చూస్తున్నారు. తల్లికి అదొక భయం. అమ్మాయి వెనుకనున్న డబ్బుని చూస్తారు కానీ, ఆమె సుఖసంతోషాలు చూడరమోనని భయం." తన సందేహాలు ఒకటొకటి చెప్పేశారు.

"అవన్నీ మూఢాచారాలనే చెప్పాలి. ఒక విధంగా చూస్తే కొన్ని సదాచారాలు మంచివే! ఆచరించదగ్గవే! కాని కొన్ని మూర్ఖపు కట్టుబాట్లు వల్ల తెలివైన అమ్మాయిలకు భవిష్యత్తు అన్నదే లేకుండా పోతోంది. శారదా అక్టు ప్రకారం 14 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు వివాహం చేయడం నేరం. ఇటు అమ్మాయి తన అయిదవ సంవత్సరం నుండి ఈ వాయిద్యం పట్ల ఉత్సాహం చూపిస్తోంది. మనమే మన అమ్మాయిని ప్రోత్సహించడం ఉత్తమం. మనమే అర్థం చేసుకోకపోతే ఎవరో వచ్చే అత్తవారు ప్రోత్సహిస్తారనుకోడం శుద్ధ పొరపాటు. అత్తవారింట్లో అనేకమైన సమస్యలుంటాయి. అమ్మాయి విద్యపై ఏకాగ్రత చూపడానికి అవకాశం తక్కువ. నేనిలా చొరవ తీసుకున్నానని వేరే విధంగా భావించకండి. దయచేసి నన్ను మన్నించండి. ఒక్కటి మాత్రం మనవి చేస్తున్నాను: ఏ కోరికనైనా బలవంతాన తొక్కి పట్టడం మానసికంగా అనారోగ్యానికి దారి తీస్తుంది. పైగా దానిపై ఇష్టం పెరుగుతుందే గానీ తరగదు. చక్కగా చదువుకొనే అమ్మాయిలో ఈ మధ్య నిస్పృహ చోటు చేసుకుంది. మీరింక చెప్పించరనే భావం ఆమె మనసులో నాటుకు పోకూడదు. సున్నితమైన మమకార బంధాలు తెగే ప్రమాదముంది."

"సరే మాష్టారూ. ఆఖరున ఇంక రెండు మూడు సంబంధాలు చూస్తాను. ఆ వంకన విజయనగరం వెళ్తాను. అప్పుడు ఎవరైనా మాష్టరుంటే వాకబు చేస్తాను. మీరు కూడా మీకు తెలిసిన మంచి విద్వాంసుడుంటే చూడండి."

ఇలా కల్యాణి సంగీతం గురించి దీర్ఘమైన చర్చలు కొన్ని రోజులు జరిగాయి. ఇంక చూసిన సంబంధాలు కుదరలేదు. వారు అడిగిన కోరికలకి విసుగు పుట్టింది.

ఇటు కల్యాణి కూడా తనకున్న కొద్దిపాటి పరిజ్ఞానంలోనే తమ కుటుంబపు స్థితిని గ్రహించింది.

వారు ఎటువంటి కట్టుబాట్లలో ఇమిడి పోతున్నారో చూసింది. ఆమె కుండే ఆలోచనా పరిధిలోనే ఆమె మనసు పరిభ్రమించేది.

తమ బంధువులలో తన ఈడువారు పెళ్ళికి సంతోషంగా తల వంచడం చూసింది. వారెంతో చిన్నపిల్లలయినా ముదిపేరక్కల్లా మాట్లాడేవారు. అత్తవారు, ఆడపడచులు, మరుదులు అనే బంధాల గురించి మాట్లాడుకోడం ఆశ్చర్యంగా అనిపించేది.

ఏ ఆరు నెల్లకో పట్నం వెళ్ళి సినిమా చూడడం. ఇంక సినిమాలో వారిలా అలంకరించుకోడానికి తాపత్రయం, దాని కోసం రోజుల తరబడి చర్చలు.

వారిలో ఎవరికైనా వీణ గురించి తెలుసేమోనని అడిగి ముఖం వాచేట్లు చీవాట్లు తిన్నది.

సాంప్రదాయ కుటుంబాల్లో నుండి పుట్టిన వారు అటువంటి విద్యలు చేపట్టకూడదట సంగీత విద్వాంసులంతా శృంగార పురుషులేనట. విద్య పేరుతో శిష్యురాండ్రతో వ్యవహారాలు నడుపుతారట. ఇంకా కల్యాణి పసి మనసుకు తట్టనివి ఏవేవో చెప్పేవారు.

ఈ విద్యలు కేవలం భోగం వారికి పరిమితం. సంసారం చేసుకొనే ఆడవారికి ఇటువంటి ఆలోచనలు కలలో కూడా రాకూడదట!

వీరి తీర్మానాలన్నీ విన్నాక కల్యాణికి వీణపై మరింత కోరిక పెరిగింది. నేర్చుకోవాలన్న ఉత్సాహం వీస మెత్తు కూడా తగ్గలేదు. ఆమె బుఱ్ఱలో ఒకటే ఉండేది. అది తను అక్షరాభ్యాసం నాడు చూసిన సరస్వతీదేవి బొమ్మ. విద్యలకు మాత ఆమె. ఆమె ధరించిన వీణ... అందుకే అది అతి పవిత్రమైనది. దేవతలు అభ్యసించే గొప్ప విద్యపై తనకి ఆసక్తి ఉండటం... అదో విధమైన ఆనందంగా ఉండేదామెకి. ఈ విధంగా ఆమె చిన్ని మనసులో 'వివాహం విద్యా నాశాయః' అనే భావన బలంగా నాటుకు పోయింది.

ఇంతలో చక్కటి శుభవార్త విన్నది. అది ఆమెకి ఆమె ప్రయివేటు మాష్టారు మంచి సంగీతం మాష్టారును చూశారు. దానితో ఆమెకి ఏనుగెక్కినంత సంబరమైంది.


రోజూ తల్లిని శతపోరేది.

"అమ్మా! వచ్చే పోయే వారితో ఇల్లొక సత్రమైంది. నేనూ మాష్టరుగారూ కూర్చునే గది ఎంతో అందంగా ఉండాలి."

"అలాగేమ్మా! నువ్వేమైనా నగలూ, నాణ్యాలూ, అడిగావా? ధనరాశులు అడిగావా? ఉన్నంతలో ఒక గదిని దానికై కేటాయించుదాం. నువ్వు సంతోషంగా ఉంటే నాకదే చాలు." అంది మంగ.

"అమ్మ! మన తాతల నాటి తివాచీలు, వెండి విగ్రహాలు అలా బీరువాలో పడి ఉన్నాయి. వాటికి సార్థకత వస్తుంది. వాతావరణం విద్యకు అనుకూలంగా ఉంటుంది. అవి తీసాన్నమ్మా?"

ఇంతలో అక్కడ చేరిన మాష్టారు ఇలా అన్నారు.



రసరాగ వాహిని

ఈ ఊపులో నువ్వు మెట్రిక్‌కు కట్టడం మంచిదమ్మా కల్యాణీ.

'అలాగే మాష్టారూ! మీరెలా చెప్తే అలాగే" అనేసింది సంతోషంగా.

అసలే పల్లె సంపన్న కుటుంబం మంగకి అన్నీ భారిగా జరపడం అలవాటు ఊర్లో వారిని గురుపూజకు అహ్వానించింది.

అందరూ ఎదురు చూస్తున్న సంగితం గురువు వచ్చారు. అయన శిరస్సంతా ముగ్గుబుట్టలా ఉన్నది. పండిన తమలపాకులా పచ్చగా ఉన్నారు

"ఫర్వాలేదు పెద్దాయనే! పిల్ల నేడో రేపో ఈదేరేటట్టుంది." అని గుసగుసలు పోయారు అమ్మలక్కలు.

మాష్టారి రూపు కల్యాణికి పట్టలేదు. తనింక వీణ కొనుక్కోవచ్చు! వాయించవచ్చు. అదే తృప్తి.

పూజ అడంబరంగానే జరిగింది. అందరూ కొంత సద్దుమణిగారు. అప్పుడు గురువు-

'అమ్మా! సాక్షాత్తూ సరస్వతీ స్వరూపంలా ఉన్నావు. ఏది ఈ కొబ్బరి కాయ కొట్టమ్మా" అన్నారు.

అమె చేత క్లుప్తంగా పూజా కార్యక్రమం జరిపారు. అప్పుడాయన గంభీర స్వరంతో –

"చూడమ్మా! సామవేదాది సంగితం సంజగ్రాహి పితామహిః" అని సంగిత రత్నాకరం అనే గ్రంథంలో ఉన్నది. అంటే ఈ పంగితము సామవేదం నుండి పుట్టినది. గితము అంటే పాట, వాయిద్యము అంటే వీణ మొదలైన వాయిద్యములు. నృత్యము అంటే అభినయించి చూపేది. ఈ మూడింటి కలయికనే సంగితమని అ వేదంలో లిఖించారు. లోకోపకారార్థము భరతుడు మొదలగు వారు ఈ శాస్త్రాన్ని మళ్ళీ వివిధ గ్రంథ రూపాల్లో పొందుపరిచారు అందుకే ఎందరో ఈ విద్యను కొనియాడారు మహనీయులచే సైతము కొనియాడబడిన విద్య ఇది ఈ గానాన్ని ఒక యోగంగా అభ్యసించాలి. ఆ యోగం ద్వారా మానవులు పరమాత్మయందు ఐక్యమవుతారు. దీనిని భావ, రాగ, తాళము కలయికతో పాడతారు అందుకే భరతమని అంటారు. అవునమ్మా! నే చెప్పింది అర్థం చేసుకోగలవా తల్లీ." అని అడిగారు.

తన్మయత్వంతో వింటున్న కల్యాణి తలూపింది. మళ్ళీ అయనే అందుకున్నారు.

"చూడమ్మా! సరిగమపదని" అను సప్తస్వరములలో సంగితమంతా ఇమిడి ఉన్నది కేవలం స్వరములు అనగా ఈ ఏడు అక్షరములతో రంజింప చేస్తాయి అందుకే వీణని స్వరాలు అంటారు శృతిఃర్మాత, లయఃపితః అంటారు సంగితానికి శృతి, లయలు జనని జనకులు ముందుగా ప్రతివారు మంద్ర, మధ్యమ, తారస్థాయిలలో స్వరాలను అభ్యసించాలి ఏది సాపాసా లు పట్టమ్మా

కల్యాణి గురువుకు ముందుగా నమస్కరించింది తరువాత అయన చెప్పిన విధంగా "సా, పా, సా లు పట్టింది హెచ్చుస్థాయి షట్టమం (స)లో అమె గొంతును నిలబెట్టమనంత వరకు స్వేచ్ఛగా నిలిపింది అది గ్రహించిన గురువు అనందంతో -

"అమ్మా నీకు మంచి గాత్రం కూడా ఉన్నది మానవ సహజమైన గాత్రం కలిగి ఉండటం గొప్ప అది శ్రావ్యంగా శృతి పక్వంగా ఉండటం దైవకృప, పూర్వజన్మ పుణ్యం ఉంటేనే వస్తాయి నిజంగా అదొక వరం. సహజ సిద్ధంగా అబ్బిన దానిని సద్వినియోగం చేసుకో! నీకు సాహిత్య స్పష్టత, స్వరజ్ఞానం, మంచి లయ, అలవడతాయి ఇందువల్ల వీణ మంచినీళ్ళప్రాయంగా వస్తుంది. అందుకే కొన్ని రోజులు తాళసహితంగా గాత్రం నేర్చుకో."

సరేనని తల ఊపింది కల్యాణి.

ఇలా మూడు రోజులు సా, పా, సాలు పట్టించారు కల్యాణికి గురువు దగ్గర కొద్దిగా చనువు ఏర్పడింది.

"గురువుగారు నాకు వీణ ఎప్పుడు నేర్పుతారండి!"

"అమ్మా! నీకు వీణంటే ఎంతో మక్కువని తెలిసే నేని ఊరు వచ్చి నీకు నేర్పడానికి అంగికరించింది. కాలము, మార్గము, క్రియ, అంగము, లయ, మొదలైనవి తాళ దశ ప్రాణములు గితాల వరకు శ్రీ పురందరదాసు గారు సులభ శైలిలో అభ్యాస ప్రకరణం చేశారు. ఇలా సిద్ధాంతము, అభ్యాసము కొంత శ్రద్ధగా నేర్చుకో. వీణకు పురమాయించాం త్వరలో వస్తుంది ఈ లోపున నువ్వు ఏరోజు చెప్పినది ఆ రోజు కంఠస్థం చేయాలి "

"తప్పకుండా గురువు గారూ! నాకు వీణ మీరు చెప్పడం నాకు ఇష్టం మీరెలా చెప్తే అలాగే వింటాను " వినయంగా సమాధానమిచ్చింది కల్యాణి

ఇలా మూడు నెలలలో గురువు ఆమెకు సంగితంలో ప్రారంభ పాఠాలు చెప్పారు. అమె కూడా ఆయన చెప్పిన విధంగానే సాధన చేసింది అమె శ్రద్ధ వలన, ఆయన ఓర్పు వల్ల అమెకవి క్షుణ్ణంగా వచ్చాయి తెల్లవారు ఝామున నాలుగు గంటలకు లేచి సా, పా, సా లు పట్టి సరళి, జంట, అలంకారాలను మూడు కాలాలలోనూ అభ్యాసం చేసింది. అమె తల్లితండ్రులు కూడా, అమె సాధనను చూసి ఆశ్చర్యపోయారు. ఎన్నడూ నెలకొనని సంగిత వాతావరణంలో ఏదో తెలియని మనశ్శాంతిని పొందారు. అనందపడ్డారు.

(ఇంకా ఉంది)



అందాలు చిందే ఫ్రెస్కా.
సుగంధాలు చిమ్మే ఫ్రెస్కా.



గో(దెజ్ సమర్పణ—

అద్భుతమైన లగ్జరీ సబ్బు.

(ఫెస్కా. విలాసవంతమైన, విలువైన సుగంధ పరిమళ భరితమైన సబ్బు.

ఎంతో నురుగు—పాల మీగడ తరగలా. త్వరగా తరగనిది, అరగనిది (ఫెస్కా.

లగ్జరీ సబ్బు. మీకు నచ్చే, మిమ్మల్ని ఆశ్చర్య పరిచే తక్కువ ధరలో.



గోద్రెజ్ వారి 3 రూపాయల* అద్భుతం

కాశీపట్నం చూడర బాబూ!

జీడిగుంట రామచంద్రమూర్తి

గంగా కావేరి ఎక్స్‌ప్రెస్ అలహాబాద్ స్టేషన్ నించి బయల్దేరింది. సుమారు ఇంకో మూడు గంటల ప్రయాణం!!

వారణాసి స్టేషన్ దగ్గరవుతున్న కొద్దీ చలపతికి ఆరాటం ఎక్కువవుతోంది.

సాధారణంగా ఎవరైనా కొత్త ప్రదేశానికీ – కొత్త మనుషుల మధ్యకీ వెళ్ళేముందు చాలా మందికి అలాంటి ఆరాటం కలుగుతూనే వుంటుంది.

అయితే వారణాశి చలపతికి మరీ అంత కొత్త ప్రదేశంకాదు.. నాలుగేళ్ళ క్రితం, ఉద్యోగం చేరిన కొత్తలో మొట్ట మొదటి సారిగా అతను అక్కడకు వెళ్ళాడు.

తిరిగి వచ్చిం తర్వాత అతన్ని శేషాచలం అడిగాడు–

"వారణాశిలో ఏవేం చూశావ్ బ్రదర్?" –అని!

విశ్వేశ్వర దర్శనంతో బాటు, హిందూ విశ్వ విద్యాలయం అదే ఆవరణలో వున్న బిర్లామందిర్, కాలభైరవుడి ఆలయం, మానసమందిర్, ఇంకా– గంగానదికి అవతలి వైపున వెలసిన వ్యాసకాశీ మొదలయిన వాటి నన్నింటినీ చూశానన్నాడు చలపతి....

"అయితే 'దాల్మండీ' వెళ్ళలేదన్నమాట!" – బోలెడు ఆశ్చర్యం ప్రకటిస్తూ పెదవి విరిచాడు శేషాచలం.

"లేదు... ఆపేరు విన్నట్టు కూడా గుర్తులేదు.... ఏముందక్కడ?" –

వెంటనే బదులు చెప్పలేదు శేషాచలం... క్షణం ఆగి ఓ సిగరెట్టు తీసి వెలిగించుకుని – గుండెల నిండా పొగపీల్చి – వెచ్చని మనసులో దాగిన నులివెచ్చని కోరికల్ని గుర్తు చేసుకుంటున్న వాడిలా ఊహల్లోకి చూస్తూ చెప్పాడు–

"దాల్మండీ లో నిషా వుంది!"–

అర్థం కానట్టు అయోమయంగా చూశాడు చలపతి...

శేషాచలం ఇంకా చెప్తున్నాడు–

"నిషా కళ్ళల్లో నిజంగానే నిషా వుంటుంది బ్రదర్..... దబ్బ పండులా పచ్చని శరీరం... ఏ రంగూ అవసరం లేకుండానే ఎప్పుడూ ఎర్రగా కనిపించే లేత పెదవులు.... మగాడి నరాలు జివ్వు మనిపించే వయసు వంపులు....... ఓహ్... బ్యూటిఫుల్!.... ఒక్క రాత్రి నాతో గడపటానికి 'వంద' ఇమ్మంది!.... ఖరీదు వందయినా ఆ అనుభవానికీ, అనుభూతికీ విలువ కట్టలేం!"–

"అదన్న మాట దాల్మండీ ప్రత్యేకత!"– ఇపుడు బోధపడింది చలపతికి.

ఊహల్లోంచి బయట పడిన శేషాచలం అంతటితో ఆగలేదు. దాల్మండీ గురించి బజారు వారీగా వర్ణించి చెప్పాడు.. అక్కడి వీధుల్లో అటూ ఇటూ – అతి ప్రాచీన మైన్న భవంతుల బాల్కనీలలోంచి, గుక్క తిప్పుకోనీయకుండా అందమైన వారాంగనలు విసిరే వాలు చూపుల గురించీ, చిలిపి వెక్కిరింతల గురించీ చెప్పాడు.

అవన్నీ చూడని చలపతి అమాయకత్వాన్ని ఆక్షేపించాడు. అందుకే ఇపుడు రెండోసారి మళ్ళీ అతను వారణాశి బయల్దేరుతూంటే మరీ మరీ చెప్పాడు–

"ఈసారైనా దాల్మండీ వెళ్ళటం మర్చిపోకు!" – అని.... వీలైతే ఒకరాత్రి నిషాతో గడిపి రమ్మని మరీ చెప్పాడు. ఆమె ఎక్కడుంటుందో కాగితం మీద వివరంగా రాసిచ్చాడు శేషాచలం.....

చలపతీ, శేషాచలం ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు. ఇద్దరూ పక్కపక్కనే కూర్చుంటారు.... శేషాచలానికి తాత ముత్తాత లిచ్చిన ఆస్తి చాలా వుంది; రికమెండేషన్‌తో వచ్చిన ఉద్యోగ ముంది.. దేవుడిచ్చిన వయసుంది... మూణ్ణాళ్ళ ముచ్చట లాంటి జీవితంలో మూడు యుగాలకు సరిపడ 'ముచ్చట్లు' అనుభవించాలనే ఆతృతవుంది.... జీవితంలో సుఖాలను అన్నింటినీ రకరకాల చాక్లెట్లలా చప్పరిస్తూంటాడు... అలాంటి వాడు దాల్మండి గురించి అలా చెప్పటంలో విడ్డూరం ఏముంటుంది?

కానీ –

ఒక్కొక్క మనిషికి ఒక్కొక్క రకమైన సంతృప్తి కావాలి.... ఆ సంతృప్తిలోనే అతనికి సుఖం సంతోషం, మనశ్శాంతీ – అన్నీ లభిస్తాయి.

కాశీ వెళ్ళి గంగలో స్నానం చేస్తే కొండంత సంతృప్తి కొందరికి.... అక్కడి విశ్వనాథుని సందర్శించు కోవటంలోనే తృప్తి లభిస్తుంది ఇంకొందరికి..... 'నిషాతో నిమిషం గడిపితే చాలు నిజమైన సంతృప్తి' – అంటారు శేషాచలం వంటి వాళ్ళు!...

చలపతికి మాత్రం కాశీలో గోపాలం గార్ని చూడాలనిపిస్తుంది. ఆయనతో అలాగే మాట్లాడుతూ వుండి పోవాలనిపిస్తుంది....

మొట్ట మొదటి సారి కాశీవెళ్ళినపుడు హరిశ్చంద్ర ఘాట్ దగ్గరున్న సత్రంలో ఓ గది అద్దెకు తీసుకున్నాడు చలపతి.... ఆ సత్రంలోనే ఉండే వారు గోపాలంగారు.

ఆ రోజు రాత్రి తొమ్మిది గంటల వేళ – వెన్నెల విరగ్గాస్తూంటే సత్రం అరుగు మీద తుంగచాప పరచుకుని పడుకున్న గోపాలం గారి దగ్గరకు చేరుకున్నాడు చలపతి ... తనను తాను పరిచయం చేసుకున్నాడు...

"కాశీరావటం ఇదే మొదటి సారాబాబూ?" – అడిగారు గోపాలంగారు.

"ఔనండీ! ఉద్యోగం వస్తే కాశీ వస్తానని మొక్కుకున్నాను!"

"నాలుగు రోజులుంటావా?"

"ముందు – ఉండాలని అనుకోలేదు. కానీ ఇప్పుడు ఉంటే బాగుండునని పిస్తోంది"– చెప్పాడు చలపతి.

ఆయన చిన్నగా నవ్వేరు.

"అదే బాబూ కాశీ మహత్యం ఇక్కడ ఎంత కాలమున్నా తనివితీరదు... ప్రతి రోజూ సూర్యోదయం కాకముందే గంగలో స్నానం చేసి – ఆ విశ్వేశ్వరుణ్ణి సేవించుకుంటే మనసుకెంతో ప్రశాంతత చేకూరుతుంది!"

"మీరిక్కడ చాలా కాలం నించి ఉంటున్నారట!" – కొన్ని నిమిషాల తర్వాత అన్నాడు చలపతి.....

"ఎవరు చెప్పారు?"

"సత్రం మేనేజరుగారు చెప్పారు!"

"ఔను బాబూ! నేనిక్కడ కొచ్చి పాతికేళ్ళు కావస్తోంది"–

"మరి మీకు ఎవరూ లేరా?"– వెంటనే మళ్ళీ అడిగాడు చలపతి.

గోపాలం గారు బదులు చెప్పలేదు.... కళ్ళు మూసుకుని– మనసుతో మాట్లాడు కుంటున్నట్టుగా లోలోపలే ఏదో గొణుక్కుంటున్న ఆయన వైపు, అలాగే చూస్తూండి పోయాడు చలపతి....

కాషాయరంగు ధోవతి కట్టుకున్నారు... వంకీలు తిరిగిన జుట్టు.... పొడవైన గడ్డం.... మెడలో పెద్ద పెద్ద రుద్రాక్షలు.... ! అచ్చం సాధువులా కనిపించారు.....

"ఒకప్పుడు నాకు రజియా వుండేది!"– కొన్ని క్షణాల తర్వాత, నెమ్మదిగా కళ్ళు తెరచి చెప్పారు...

"రజియా .... అంటే.... ?"

"నా భార్య!.... చాలా అందంగా వుండేది..... నిజం

చెప్పాలంటే ఈ వెన్నెలకంటే బాగుండేది!"– ఆయన కనుకొనల్లో తడి వెన్నెల వెలుగులో తళుక్కున మెరిసింది

చలపతి ఆయనవైపే ఆసక్తిగా చూస్తున్నాడు . ఆయన మాత్రం గతంలోకి చూస్తూ చెప్తున్నాడు

'మేం ఇద్దరూ ఒకే వీధిలో ఉండేవాళ్ళం ఒకే కాలేజీలో చదువుకునే వాళ్ళం ట్యూషన్ కూడా ఒకే లెక్చరర్ దగ్గర చెప్పించుకునే వాళ్ళం . మా మధ్య స్నేహం ఏర్పడింది ఆరు నెలల స్నేహం అభిమానాన్ని పెంచుకుంది ఏడాది తిరిగేసరికి అది ప్రేమగా మారింది .. అయితే మా పెద్ద వాళ్ళు మా ప్రేమకి పెళ్ళికీ అడ్డం పడ్డారు. మతాలు వేరన్నారు.... మాట్లాడితే మర్యాద దక్కదని మండిపడ్డారు .. అంతలో మా పరీక్షలయి పోయాయి . ఇద్దరం ఇంట్లోంచి పారిపోయి విశాఖపట్నం చేరుకున్నాం ... సింహాచలం గుళ్ళో పెళ్ళి చేసుకున్నాం. . ఓడల రేవులో చిన్న ఉద్యోగం కూడా సంపాదించుకున్నాను. . మా ఇద్దరి మధ్యా రోజులు నెలలూ మాకు తెలియకుండానే క్షణాల్లా దొర్లి పోయాయి' . అంతలో నా భార్య గర్భవతయింది..

" . పెద్ద వాళ్ళ పంతాలు, పట్టింపులు మధ్య నలిగిపోతూ– ఈ ప్రపంచంలో మా కిద్దరికి మరెవ్వరూ లేరని మేం నిరాశపడుతున్న సమయంలో – మా మధ్యకి, మా కోసం, మారక్తం పంచుకు పుట్టే మరో ప్రాణి వస్తోందంటే ఒక వైపు ఆనందం . మరో వైపు గాభరా అదొక విచిత్ర మైన అనుభూతి. .

" ... ఆక్షణం రానే వచ్చింది. రజియాని ఆస్పత్రిలో అడ్మిట్ చేశాను ..

"అమ్మాయి కావాలా? అబ్బాయి కావాలా" అని అడిగింది రజియా బెడ్ మీద ఒక వైపు నొప్పులు పడుతూనే . .

నేను చిన్నగా నవ్వాను . కాదు! పక్కనే డాక్టరూ, నర్సులూ వున్నారని– బదులు చెప్పటానికి సిగ్గు పడ్డాను . కానీ మనసులో నే అనుకున్నాను–

నారజియా క్షేమంగా తిరిగి వస్తే నాకంతే చాలు!"– అని.

"అదే నేను చేసిన పొరపాటయింది బాబూ! మనం ఏం కోరుకుంటామో, ఏం కావాలని ఆశిస్తామో – దానికి విరుద్ధంగా చేస్తాడు ఆభగవంతుడు..... "–.


చెప్పటం ఆపి చలపతివైపు చూశారు గోపాలం గారు.

"ఇంతకీ మీభార్య ..... " మనసు కీడును శంకిస్తూండగా అడిగాడు చలపతి.

"ఆస్పత్రినుంచి తిరిగి రాలేదు బాబూ!.... కాన్పు కష్టమైంది.... అతి కష్టం మీద బిడ్డను బయటకు లాగిన డాక్టరు– ఎంత ప్రయత్నించినా నా రజియాను బ్రతికించ లేక 'పోయారు!"– ఆయన కళ్ళల్లోంచి రెండు కన్నీటి చుక్కలు చెంపల మీదగా జారి ఆ గుబురు గడ్డంలో ఇంకి పోయాయి.

సరిగ్గా అదే సమయంలో – మరో చాపచుట్టా, తలగడా పట్టుకుని అక్కడకు వచ్చాడు ఓ వ్యక్తి.

"ఏమిటి నాయనా? మా గోపాలం నీకు తన



కాశీపట్నం చూడకు బాబూ!

కథంతా చెప్తున్నాడా?" చాప వాల్చుకుంటూ అడిగాడు ఆయన.

నేను జవాబు చెప్పే లోగానే – ఆయన మళ్లీ అందుకున్నాడు–

"చెప్తాడు.... నాకు తెలుసు.... ఈ సత్రంలో దిగే యాత్రీకులందరికీ చెప్తూనే వుంటాడు. ఆఖరికి ఎవరూ దొరక్క పోతే నేనున్నానుగా– నాకు చెప్పేస్తాడు!"

"మీరూ ఇదే సత్రంలో వుంటున్నారా?" అడిగాడు చలపతి ఇంకేం అడగాలో తోచక.

"అవును బాబూ! నా పేరు రాఘవరావు... ఇక్కడ కొచ్చి ఆరేళ్ళయింది.... అప్పట్నించీ ఈ గోపాలం తోనే వుంటున్నాను.... మా యిద్దరికీ బంధుత్వం లేకపోయినా నేను అతన్ని 'అబ్బాయ్' అని పిలుస్తాను... అతను కూడా నన్ను 'అబ్బాయ్' అని పిలుస్తాడు"– చెప్పాడాయన.

ఆయనకు మహావుంటే యాభై ఏళ్ళుంటాయి. ఎత్తుగా దృఢంగా వున్నాడు. మెడలో సన్నటి బంగారు గొలుసు.... చేతివేళ్ళకు రెండు బంగారు వుంగరాలు కనిపిస్తున్నాయి.

"మేం ఇద్దరం ఓ ఒప్పందం చేసుకున్నాం బాబూ!"– అన్నారు గోపాలం గారు అంతలోనే.

అదేమిటో నేను అడగలేదు. ఆయనే చెప్పారు

"మా ఇద్దరిలో ఎవరు ముందు చనిపోతే – వారిని రెండో వారు దహనం చెయ్యాలి!"

ఆ ఒప్పందం చాలా విచిత్రంగా తోచింది చలపతికి ....

"అంటే .... మీకూ కావలసిన వాళ్ళెవరూ లేరా?"– రాఘవరావుని అడిగాడు.

"కావలసిన వాళ్ళెం ఖర్మ?.... కన్న కొడుకే వున్నాడు!"

ఆశ్చర్య పోయాడు చలపతి. ఎవరైనా తమ చివరి రోజుల్ని కన్న కొడుకునీడలో గడపాలనీ– ఆ కొడుకు చేతుల మీదుగానే తలకొరివి పెట్టించు కోవాలనీ కోరుకుంటారు. మరి రాఘవరావు ఆ బంధాన్ని ఎందుకు తెంచుకున్నాడో?....

ఎక్కడ వున్నాడు మీ అబ్బాయి?"

"హైదరాబాదులో వుంటున్నాడు. నేనూ అక్కడే బట్టల వ్యాపారం చేసేవాణ్ణి! సుల్తాన్ బజార్లో పెద్దమేడ కూడా వుంది మాకు!... నాకు వాడు ఒక్కడే కొడుకు.. వాడికి అయిదేళ్ల వయసులోనే వాళ్లమ్మ చనిపోయింది... 'తల్లిలేని పిల్లాడుకదా' అని ఎంతో గారంచేసి పెంచాను... చదువు సంధ్యలు అబ్బే అంటలేదు... పెళ్లిచేసేసి, వ్యాపారం చూసుకో మన్నాను.. అక్కడితో నా కథ మారిపోయింది. కోడలుపిల్ల మా అబ్బాయిని తన కొంగుకి ముడివేసుకుంది... క్రమేపీ పనిమనిషిని చూసి నట్టుగా చూడటం ప్రారంభించింది... తట్టుకోలేక పోయాను... వాళ్లమధ్య ఇమడలేక – శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలనే కోరికతో ఇక్కడకు వచ్చేశాను!... ఆస్థి యావత్తు మా వాడికి రాసేసి – ఓ లక్ష రూపాయలు మాత్రం నా పేర బ్యాంకులో వేసుకున్నాను... దానిమీద నెలనెలా వచ్చే వడ్డీతో – హాయిగా కాలక్షేపం చేస్తున్నాను. అదృష్టం కొద్దీ ఇక్కడకు రాగానే ఈ గోపాలంగారి పరిచయం లభించింది!" – తనకథంతా వివరించి చెప్పాడు రాఘవరావు

ఆ తర్వాత చలపతి గురించిన వివరాలు కూడా అడిగి తెలుసుకున్నాడు ..

వారం రోజులు ఇట్టేగడిచి పోయాయి... ప్రతిరోజూ చలపతిని తనవెంట తీసుకువెళ్లి – చూడవలసిన వాటన్నింటినీ చూపించాడు రాఘవరావు. గోపాలంగారు మాత్రం వాళ్లతో వెళ్లేవారుకాదు ..

గంగాస్నానం .. దైవదర్శనం... పురాణపఠనం.. వాటితోటే ఆయన ఎక్కువ సమయాన్ని గడిపే వారు... రెండు పూటలా ఆయనే వంట చేసేవారు .. అప్పుడప్పుడు చలపతి కూడా వంటలో ఆయనకు సాయం చేసేవాడు.

"అన్నట్టు మీ భార్య చనిపోతూ ఓ బిడ్డని ప్రసవించిందన్నారు?" ఓ రోజు వంటగదిలో కూర తరుగుతున్న గోపాలంగార్ని ప్రశ్నించాడు చలపతి ..

ఆ ప్రశ్న విన్న గోపాలంగారు త్రుళ్లిపడ్డారు. ఆ హఠాత్పరిణామానికి ఆయన వేలు తెగి రక్తం వచ్చింది .

"అయ్యో.... రక్తం!" – అంటూ జేబులోంచి రుమాలుతీసి పక్కనేవున్న నీళ్లల్లో తడిపి, క్షణంలో ఆయన వేలికి కట్టుకట్టాడు చలపతి"

"అవును!... ఈ రక్తం పంచుకుపుట్టాడే తప్ప – ఆదిక్కుమాలిన దరిద్రుడు మా ప్రేమను పంచుకు పుట్టలేదు..." అన్నారు గోపాలంగారు ఆవేశంగా... అలా అంటూంటే ఆయన ముఖ కవళికలే మారిపోయాయి. కళ్ళల్లోకి రక్తం పొంగివచ్చింది.

ఆ పక్కనే భగవద్గీత చదువుకుంటున్న రాఘవరావు పరిస్థితిని గమనించి, చలపతిని నెమ్మదిగా బయటకు తీసుకెళ్లాడు...

"మా గోపాలం దగ్గర అతని కొడుకు సంగతి మాట్లాడకూడదు తెలుసా?" – అన్నాడు...

"ఎందుకని?

"కొడుకంటే అతనికి అసహ్యం! ప్రాణంలో ప్రాణంగా ప్రేమించిన, తన భార్యను చంపి మరీ పుట్టాడని కోపం... ద్వేషం!... ఆమె కోసమే అయినవారి నందర్నీ వదులుకున్నాడు... చివరకు ఆమె కూడా దూరమయ్యేసరికి అతనికి జీవితం మీదే విరక్తి కలిగింది... అందుకే – ఆ పసిబిడ్డను ఎక్కడో అనాథాశ్రమంలో ఇచ్చేసి తాను ఇలా కాశీవచ్చి స్థిరపడ్డాడు... నాతో పరిచయమైన తొలిరోజుల్లో ఓసారి ఈ విషయాలన్నీ చెప్పాడు..." వివరించాడు రాఘవరావు.

ఆ తర్వాత మరి, గోపాలంగారిదగ్గర ఆయన కొడుకు ప్రస్తావన తీసుకురాలేదు చలపతి...

అతను తిరిగి తన ఊరు ప్రయాణమైన రోజున – తమతో భోజనం చేయమని చలపతిని ఆహ్వానించారు గోపాలంగారు... ప్రత్యేకించి పాయసం

కూడా తయారు చేశారు...

"ఈ పదిరోజులూ నువ్వుమాతో వుండి మాకు సన్నిహితుడివైపోయావ్... ఇవాళ నువ్వు వెళ్ళిపోతూంటే నాకు బెంగగా వుందయ్యా!" అన్నారు భోజనం దగ్గర.

అప్రయత్నంగా – చలపతి కళ్ళల్లో కన్నీరు నిలిచింది...

"మిమ్మల్ని వదలివెళ్ళాలంటే నాకూ బాధగానే వుంది బాబుగారూ! తరచుగా వుత్తరాలు రాస్తాను... వీలైతేమీ యోగక్షేమాలు తెలియ చేయండి!" – అన్నాడు బరువుగా.

అలా గోపాలంగారి దగ్గర అప్పుడు వీడ్కోలు తీసుకుని తిరిగి వచ్చేసిన చలపతి మళ్ళీ నాలుగేళ్ళ తర్వాత ఇప్పుడు అక్కడకు బయల్దేరాడు...

గంగలో మునిగి పుణ్యం మూట కట్టుకోవాలనో – కాశీ విశ్వేశ్వరుణ్ణి సందర్శించుకుని సంతృప్తి పడాలనో కాదు!

కేవలం గోపాలంగార్ని చూద్దామనే బయల్దేరాడు!!

అందుకే వారణాశి స్టేషన్లో రైలుదిగిన చలపతి క్షణం ఆలస్యం చేయకుండా టాంగా ఎక్కి హరిశ్చంద్ర ఘాట్ చేరుకున్నాడు...

అక్కడి సత్రంలో గోపాలంగారు వుండే గదివైపు నడిచాడు...

హఠాత్తుగా వచ్చిన తననుచూసి ఆయన బోలెడంత ఆశ్చర్యపోతారనుకున్నాడు చలపతి... కానీ ఆ గదిలో గోడవారగా – చింకిచాపమీద పడుకుని వున్న గోపాలంగార్ని చూసి అతనే విభ్రాంతు డయ్యాడు.

ఆ గదినిండా దుమ్ము పేరుకునివుంది. గోడల మూలల్లో అక్కడక్కడ బూజులు వేలాడుతున్నాయి. చాలారోజులుగా ఆయన వంటకూడా చేసుకోవటం లేదు కాబోలు – వంట పాత్రలన్నీ బోర్లించి వున్నాయి.

చాపమీద పడుకుని వున్న గోపాలంగారు సన్నగా – బాధగా మూల్గుతున్నారు.

"బాబుగారూ!" – ఆయన పక్కనే కూర్చుంటూ పిలిచాడు చలపతి" అలా రెండుసార్లు పిలిచిం



రాజమండ్రి ఆంధ్ర మహిళా గానకళాసభ 54వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి శ్రీమతి కొత్లపల్లి రత్నావతి (లయన్ లేడీస్క్లబ్ ప్రెసిడెంట్) రచయిత్రి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగార్ని సన్మానం చేస్తున్న దృశ్యం

తర్వాత – ఆయన నెమ్మదిగా కళ్ళు విప్పిచూశారు... ఆ కళ్ళు నిర్జీవంగా వున్నాయి. ఆ చూపులు నిర్లిప్తంగా వున్నాయి...

"నేనండీ! చలపతిని!... గుర్తుపట్టలేదా?"

ఆ పేరు వినగానే ఆయనలో చలనం కలిగింది.

"నువ్వా బాబూ!" – అన్నారు.

"ఏమిటి" ఇలా వున్నారు... ఏమైంది బాబు గారూ?" – ఆత్రంగా అడిగాడు.

"జ్వరం నాయనా! విషజ్వరం!... పదిరోజుల్నించీ నా ప్రాణాలు తినేస్తోంది!... మంచినీళ్ళు ఇచ్చే దిక్కుకూడా లేకుండా పోయింది... సమయానికి వచ్చావ్.... నీ చేత్తో కాసిని నీళ్ళు ఇయ్యి బాబూ!" – అగాధంలోంచి వస్తున్నట్లు అస్పష్టంగా వినవస్తున్నాయి ఆయన మాటలు...

మూలనున్న మట్టి కూజాలోంచి గబగబా మంచినీళ్ళు తెచ్చి ఆయనకు అందించాడు చలపతి.

"రాఘవరావ్‌గారు లేరా?" – ఆయన నీళ్ళు తాగిం తర్వాత ఖాళీగ్లాసు అందుకుంటూ అడిగాడు.

"వ్యామోహాన్ని చంపుకోలేక భ్రష్టుపట్టిపోయాడు!

–


"అంటే... మళ్ళీ వాళ్ళ అబ్బాయి దగ్గరకు వెళ్ళిపోయాడా"?


"లేదు బాబూ!... ఇక్కడే ఎక్కడో అఘోరిస్తున్నాడు... అయినా అరవైఏళ్ళు మీదపడుతున్నాయి... ఈ వయసులో ఎవరైనా పెళ్ళిచేసుకుంటారా?"... కలికాలం నాయనా!" – నిట్టూర్చారు గోపాలంగారు.

అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలన్న తపన ఎక్కువయింది చలపతికి.

"మీ దగ్గర్నించి వెళ్ళిపోయి ఎంతకాలమైందీ!" అడిగాడు.

"రెండేళ్ళు దాటిపోయిందిలే! అదెవత్తో 'నిషాటు!... పనికిమాలింది... ఎలాపడ్డాడో దాని వలలో పడ్డాడు. పట్టుమని పాతికేళ్ళు వుండవట దానికి! అయినా వీణ్ణి పెళ్ళిచేసుకుందంటే దానికి నిజంగా మొగుడు అవసరమైకాదు... వీడిదగ్గర లక్ష రూపాయలున్నాయిగా! దానికి ఆశపడి చేసుకుని వుంటుంది... అప్పట్నించీ దాంతోటే వుంటున్నాడు... ఒకటి రెండుసార్లు నాదగ్గరకు వచ్చి డబ్బుసాయం చేయబోయాడు... భ్రష్టుపట్టిపోయిన వాడి సొమ్ముకి ఆశపడతానా? మళ్ళీ





ఇ·వేమన·పద్యాలు



కన్నెల నవలోకించిన
జన్నులపైదృష్టిబారు సహజంబిలలో
గన్నుల కింపగు దృష్టిని
దన్నెఱుగుట ముక్తికిరవు తపమగు వేమా

కాశీపట్నం చూడకు బాబూ!

నాకంటికి కనిపించద్దన్నాను రావట్లం మానేశాడు – చెప్పటం ఆపి రెండు క్షణాలు కళ్ళు మూసుకున్నారు గోపాలంగారు

ఆ కాసేపూ మాట్లాడ్డంవల్ల ఆయనకు ఆయాసం ఎక్కువైంది

'నేను వెళ్ళి డాక్టర్ని తీసుకురానా?' – అడిగాడు చలపతి ఆయన పరిస్థితిని గమనించి

వద్దని వారిస్తున్నట్టుగా తల అడ్డంగా తిప్పారాయన

'లాభంలేదు బాబూ! ఇక మందుల్తో ఈ ప్రాణాలు నిలబడవ్! నాకు తెలుసు!.. చావంటే నాకు భయంలేదు కానీ నా బాధల్లా ఒక్కటే!. మాలో ఎవరు ముందుపోతే వాళ్ళకి రెండోవాళ్ళు తలకొరివి పెట్టాలని ఆ రాఘవుడూ నేనూ అనుకున్నామా? ఆ ఒప్పందాన్ని గాలికి ఒదిలేసి వాడిదారిన వెళ్ళిపోయాడు అయినా పరవాలేదులే! వీధినపోయే సాధువులు ఆ మాత్రం పుణ్యం కట్టుకోకపోరు ఈ అనాధ శవాన్ని ఎలాగో అలా ఆ గంగలోకి ఈడ్చి పారేస్తారు!"

ఆయన మాటలు వింటున్న చలపతికి ఆవేదన కలిగింది ..

'బాబుగారూ! మీకంటే చిన్నవాణ్ని! అయినా ఒక్క విషయం చెప్పాలని ఉంది!" చెప్పమన్నట్టు కళ్ళతోనే సంజ్ఞచేశారు గోపాలంగారు...

"మీ అబ్బాయిని ఎక్కడో అనాధాశ్రమంలో ఇచ్చేశారని, ఆ మధ్య రాఘవరావ్‌గారు చెప్పారు. . మీకు అభ్యంతరం లేకపోతే అతన్ని పిలిపిద్దామనీ "నెమ్మదిగా అన్నాడు చెలపతి.

ఆయన మాట్లాడలేదు దీనంగా అతని వైపు చూశారు ఎక్కడో గుండె పొరల మధ్య నిలిచిపోయిన ఒకటి రెండు కన్నీటి చుక్కలు ఆయన కళ్ళల్లోకి చేరుకున్నాయి

"ఈ ఆఖరి ఘడియల్లో ఆ నష్ట జాతకుడి ప్రస్తావన తీసుకొచ్చావా బాబూ?" నేను ప్రశాంతంగా కన్నుమూయాలని నీకు లేదా?"

చలపతి నిరుత్తరుడయ్యాడు!

* * *

ఆటో దిగిన ఇంట్లో అడుగుపెట్టిన చలపతిని చూసి ఆత్రంగా ఎదురై ప్రశ్నించింది పార్వతి –

'ఏమిటి ఒక్కరే వచ్చారు?. ఈసారికూడా మావగారు రానన్నారా?

"ఆయన ఇంక రారు పార్వతీ! నిట్టూర్చాడు చలపతి

"అంటే ఇపుడు కూడా మీరెవరో ఆయనకు చెప్పలేదన్నమాట!"

'చెప్తే – ఆఖరిక్షణాల్లో ఆయనకు సేవచేసే అదృష్టం – ఈ చేతుల్తో ఆయనకు తలకొరివిపెట్టే అవకాశం నాకు దక్కకుండా పోయేవి!" – అతని కళ్ళల్లో కన్నీరు నిలిచింది.

పార్వతి దిగ్భ్రాంతిగా చూసింది భర్తవైపు

"మావగారు. పోయారా? అయ్యో మనబాబు తాతా తాతా" అని ముద్దు ముద్దుగా అంటోంటే "నీతాతగారు కాశీలో వున్నారు బాబూ" అని చెప్పేవాళ్ళం ఇపుడు వాడికేం చెప్పాలి? – అనుకుంది అస్పష్టంగా

ఆ రాత్రే – అనాధాశ్రమాన్ని నిర్వహించే సాంబమూర్తిగారికి ఉత్తరం రాశాడు చలపతి –

" .. మీ అనాధాశ్రమంలోంచి బయట ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు – మా నాన్నగారు బ్రతికే వున్నారనీ, ఆయన్ని మీరు ఓసారి కాశీలో చూశాననీ కూడా చెప్పారు! మీ సలహా-మేరకు అప్పుడే నేను కాశీ వెళ్లాను ఆయన్ని కలుసుకున్నాను కానీ ఆయనకు 'కొడుకు' పట్ల ఎంతటి ద్వేషభావం వున్నదీ తెలుసుకున్నాక – నేనే ఆయన కొడుకునన్న నిజం చెప్పలేక తిరిగి వచ్చేశాను

". మళ్ళీ నాలుగేళ్ళ తర్వాత, నాకు పెళ్ళయి, ఓ బాబుకూడా పుట్టింతర్వాత, 'మనమడికోసమైనా మమతను పెంచుకుని రాకపోతారా?' అనే నమ్మకంతో ఈ మధ్య మరోసారి కాశీవెళ్లాను మరణశయ్య మీద చివరి క్షణాల్లో వున్నా – ఆయనలో కన్నకొడుకుపై ద్వేషం కరిగిపోలేదు!" ఆయన్ని ఇంటికి తెచ్చుకునే అవకాశం నాకు లేదు! అదృష్టమో, దురదృష్టమో ఆయన నాచేతుల్లో పోయారు అంతే!!" □


సినిమా రంజని
మీయింటిల్లపాదికీ
నవరసాల విందు!
ఆంధ్రుల అభిమాన సంస్థ
ఆంధ్రపత్రిక నుంచి
వారం! వారం!! సుమచిత్రహారం సినిమా రంజని!!

మా ఇంటి మహాలక్ష్మి

మండారపు ఉమాలక్ష్మి

ఆ ఇంటి వాతావరణం తుఫాన్ ముందు ప్రశాంతతలాగ అతి ప్రశాంతంగా వుంది.

రాజారావు రాకతో, అంతవరకు హోరాహోరీగా వాదించుకున్న అన్నపూర్ణ, లలితల నోర్లు టక్కున మూత బడ్డాయి

అంతవరకు ఏడ్చిన గుర్తుగా అన్నపూర్ణ కళ్ళు ఎఱ్ఱగా ఉబ్బిపోయి ఉన్నాయి లలిత కళ్ళలో సన్నటి ఎఱుపు జీరలు, అదిరే ముక్కుపుటాలు, ఆమె మనసులో రగిలే కోపాగ్నిని సూచిస్తున్నట్లున్నాయి

కొడుకును చూడగానే పైట కొంగుతో కన్నీటిని తుడుచుకొని లోపలకి నడిచింది అన్నపూర్ణ!

భర్త రాకతో శాంతాన్ని కొనితెచ్చుకొని, కాఫీ కలపడానికి వంటగదిలోకి నడిచింది లలిత

"లలితా! మళ్ళీ ఏమైంది? ఆ గంభీర వాతావరణాన్ని భరించలేక అడిగాడు రాజారావు

"ఏమీ లేదు లెండి మీ అమ్మగారికి ఈ సంబంధం ఇష్టంలేదట! ఎలాగైనా ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదని ఏడుస్తూ కూర్చుంది ఆవిడ పాతకాలం మనిషి. ఆవిడ భావాలని, మూఢ నమ్మకాలని

"అదికాదురా! ఆ పిల్ల నష్ట జాతకురాలేమో ననిపిస్తుంది"

"ఏమిటమ్మా నీ మాటలు?" కోపంగా అన్నాడు

"అలా కోపగించుకొంటే నేనేం చేస్తాను ఆ పిల్లని చూడ్డానికి వెళ్ళి, టైఫాయిడ్ జ్వరంతో, నెల్లాళ్ళు మూసిన కన్ను తెరవలేదు కిషోర్! ఇప్పుడు ప్రధానం చేసుకొంటానని బయలుదేరుతున్నారు రేప్రొద్దున ఏది ఎలా జరిగినా, కిషోర్‌కే నష్టం- ఒక్కగానొక్క బిడ్డ వాడికేమైనా జరిగితే నేను భరించలేను' ఆవేదనగా అన్నది అన్నపూర్ణ

"అమ్మా నీదంతా ఒట్టి అనుమానం. వాడికి ఆ సమయంలో అలా రావాలని వుంది వచ్చింది దానికి ఆ పిల్లని ఆడిపోసుకోవడం అన్యాయం ఇదే మన ఆడపిల్లకి జరిగితే నువ్వు ఇలా మాట్లాడేదానివా!" అన్నాడు తేలిగ్గాకొట్టిపారేస్తూ!

'అలా చెప్పండి. నేను ఇంతసేపూ చెవిని ఇల్లు కట్టుకొని చెప్పాను నాది అంతా తొందరతనమట! నాకు పెద్దల మాట లెక్కలేదట!, అక్కడికి కిషోర్ ఆమెకే మనవడు. నాకు కన్నబిడ్డ కాదు అన్నట్లు మాట్లాడుతున్నారు' అంటూ వచ్చింది లలిత!

ఎదుటవాళ్ళ మీద రుద్దాలని చూస్తుంది అంది కోపాన్ని అణుచుకొంటూ!

"అన్ని మాటలు జరిగిపోయాక ఇప్పుడలా అంటే ఏం బాగుంటుంది?" చికాగ్గాఅన్నాడు రాజారావు

"అదేదో మీ అమ్మగారికి చెప్పండి విసుగ్గా కాఫీ అందించి అక్కడనుండి వెళ్ళిపోయింది లలిత!

కాఫీ అందుకొని మెల్లమెల్లగా సిప్ చేస్తున్నాడు రాజారావు

ఇంతలో అన్నపూర్ణ వచ్చి అక్కడ నిలబడింది

"ఏమిటమ్మా! ఏం జరిగింది? అలా ఉన్నావేంటి? అడిగాడు రాజారావు తల్లి ముఖంలోకి చూస్తూ!

'ఒరే రాజా! నాది చాదస్తమని, మూఢ నమ్మకమని అనుకోకపోతే, నేను చెప్పినట్లు చెయ్యరా!" అంది అన్నపూర్ణ ఉపోద్ఘాతంగా!

"ఏమిటమ్మా! కిషోర్ పెళ్ళి గురించేనా?"

'ఔనురా! ఆ సంబంధం నాకేం ఇష్టపడలేదు

"ఎందుకిష్టపడలేదు? పిల్ల బంగారపు బొమ్మలాగ వుంది అందానికి అందం ఉంది చదువుకు చదువు వుంది కట్న, కానుకలలో మనకేం లోటు జరగనివ్వరు ఇంకా ఏమిటమ్మా నీకు నచ్చనిది?" విసుగ్గాఅన్నాడు

'ఏమో బాబూ! బొత్తిగా ఈ ఇంట్లో పెద్దవాళ్ళంటే గౌరవం లేకుండాపోతుంది పెద్దదాన్ని ఎందుకు చెప్తున్నానో అన్న ఆలోచన కూడా లేకుండా ప్రొద్దుటి నుండి నాతో వాదించుకొని కూర్చుంది' అని అక్కడ నుండి కదిలింది అన్నపూర్ణ.

'లలితా ఎందుకు నోరు పారేసుకుంటావు? అమ్మ ఎంత బాధపడుతుందో తెలుసా?" చిరాగ్గాఅన్నాడు!

"ఔనండి! ఈవేళ ఆవిడ బాధపడుతుందని, మనం ఆ సంబంధం కాదంటే, ఆ తర్వాత జీవితాంతం కిషోర్ బాధపడతాడు వాడికి, మనకి అందరికి నచ్చిన ఆ అమ్మాయిని, ఇంత చిన్న కారణంతో కాదనడం మర్యాద అనిపించుకోదు. ఇలా సంబంధం తప్పిపోయిందంటే ఆ పిల్ల కెంత అప్రదిష్ట" ఆ పిల్ల ఉసురు పోసుకొని, మనం సుఖంగా సంసారం చెయ్యగలమా! చెప్పండి" అంది లలిత

"సరేలే నేనిప్పుడు కాదన్నానా! అమ్మకి నేను నెమ్మదిగా నచ్చచెప్తాలే! మనం రేపే బయలుదేరి వెళ్దాం ప్రధానం చేసుకుని, ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకోవాలో నిర్ణయించుకొని వచ్చేదాం అని అక్కడ నుండి కదిలాడు రాజారావు

* * * * * * * *

ఆ మర్నాడు ట్రైన్‌కి బయలుదేరారు రాజారావు, లలిత, కిషోర్!

అన్నపూర్ణ ఎంత రమ్మన్నా రాలేదు.

"ఈ సంబంధం నాకు ఇష్టంలేదు ఎందుకో నా మనసు కీడు శంకిస్తోంది నేనిక్కడే ఉంటాను మీరు వెళ్ళిరండి' అంది అన్నపూర్ణ!

ఆటోలో రైల్వేస్టేషన్‌కి బయలుదేరినవాళ్ళు గంట తిరిగేసరికల్లా, తిరిగొచ్చేసరికి ఆశ్చర్యపోయింది అన్నపూర్ణ!

"మళ్ళీ తిరిగొచ్చేశారేం? ట్రైన్ దొరకలేదా!" ఆశ్చర్యంగా అడిగింది అన్నపూర్ణ!

లలిత కళ్ళలో ఎంత దాచుకుందామన్నా కన్నీరు దాగలేదు

అత్తగారి మాటకు ఏమి జవాబు చెప్పలేక, నోటికి అడ్డంగా పైట కొంగు కుక్కుకొని ఏడవ సాగింది లలిత

రాజారావుగారు ముఖం వ్రేలాడేసుకొని, పది లంఖణాలు చేసినట్లు నీరసంగా ఉన్నాడు

"ఏమయ్యిందంటే లలిత అలా ఏడుస్తుందేమిటి? అసలు జరిగిందేమిటో చెప్పండి. నాకు గుండె బదురుతున్నాయి" అంది అన్నపూర్ణ ఆందోళనగా!

"అమ్మా! నీ మాట వినలేనందుకు మంచి శాస్తి జరిగింది. మేం వెళ్ళే ఆటోకి ఏక్సిడెంట్ అయ్యింది మేమిద్దరం చిన్నగాయాలతో ఎలాగో బయట పడ్డాం మమ్మల్ని రక్షించబోయి, కిషోర్ ప్రాణాలమీదికి తెచ్చుకున్నాడు వాడికి బాగా దెబ్బలు తగిలాయి ఇప్పుడే ఆస్పత్రిలో చేర్చి వస్తున్నాము" అన్నాడు రాజారావు పూడుకుపోయిన గొంతుతో!

'ఏమిటిరా ఏమిటి? నువ్వంటున్నది? నా బాబుకేం జరిగింది? మొదటి నుంచి మొత్తుకుంటూనే ఉన్నాను నా మాట మీరిద్దరూ వినిపించుకోలేదు అయ్యో భగవంతుడా! ఇప్పుడు నాకేం దారి? అన్యాయంగా నా మనవడిని నాకు దూరం చేస్తావా!" అంటూ ఏడవసాగింది అన్నపూర్ణ!

"అమ్మా ఎందుకలా బాధపడతావు? వాడి ప్రాణానికేం భయంలేదని డాక్టర్లు చెప్పారు ఏదో కొద్దిగా గాయాలు తగిలాయంతే!" అని ఆమెకు ధైర్యం చెప్పాడు రాజారావు

'ఏమోరా! ఆ ముదనష్టపు సంబంధం అనుకొన్న దగ్గరనుండి అన్నీ అపశకునాలే! రేప్రొద్దున్న ఆ పిల్లను పెళ్ళిచేసుకుంటే, నా మనవడు నాకు దక్కడేమో! నా మాట విని ఇప్పటికైనా ఆ సంబంధం వదులుకొమని చెప్పరా కిషోర్‌కి" అంది అన్నపూర్ణ

"ఆ సంగతి తర్వాత ఆలోచిద్దాం ముందు ఆస్పత్రికి వెళ్దాం పద!" అన్నాడు రాజారావు.

"ఏడుకొండలవాడా! నా మనవడిని నాకు దక్కిస్తే, తల నీలాలు ఇచ్చుకుంటాను" అని దేముడికి దణ్ణం పెట్టుకొని అక్కడనుండి కదిలింది అన్నపూర్ణ!

* * * * * * * *

ఆ తర్వాత మూడు నెలలకుగాని, కిషోర్ లేచి తిరగలేకపోయాడు.

అన్నపూర్ణ మాటల ప్రభావం వల్లో, జరిగిన అపశకునాలవల్లో, రాజారావు, లలితల మనసులో కూడా భయం చోటు చేసుకుంది. కిషోర్ మనసుకూడా ఈ సంఘటనతో మారిపోయింది

ఫలితంగా రాజారావు ఈ సంబంధం నచ్చలేదని వదులుకున్నాడు.

ఆ తర్వాత మరొక సయింధం చూసి, కిషోర్ పెళ్ళి దివ్యంగా జరిపించేసారు

అన!పూర్ణ తృప్తిగా నిట్టూర్చింది.

కిషోర్ క్షేమంగా ఉంటే, తిరుపతి వస్తానని మ్రొక్కుకున్న అన్నపూర్ణ, కొడుకు, కోడలు, మనవడు, కొత్త కోడలితో తిరుపతి బయలుదేరింది.

మ్రొక్కు బడి తీర్చుకొని అందరూ క్షేమంగా ఇంటికి తిరిగివచ్చారు.

ఆ రోజు ఎదరింటి మేడలో సందడిగా వుంది

ఆ తర్వాత ఆ ఎదురింటి మేడలో ఉండే సుజాత వచ్చి "మా అబ్బాయి పెళ్ళికి మీరు ఊర్లో లేరు అనుకోకుండా ఈ పెళ్ళి జరిగిపోయింది. మా కోడలిని చూడ్డానికి రండి" అని పిలిచేసరికి, బయలుదేరక తప్పలేదు.

అన్నపూర్ణ కూడా ఆ ఇంటి కొత్త కోడలిని చూడాలని ఉత్సాహంగా బయలుదేరింది.

ఆ ఇల్లంతా సందడి సందడిగా వుంది. విద్యుద్దీపాల అలంకరణలతో, ఆ మేడ దేవేంద్ర భవనంలాగ వెలిగిపోతోంది

కొత్త కోడలు వస్తే, ఇంత ఆర్భాటమెందుకో లలితకు అర్థంకాలేదు.

లలితను చూడగానే, సాదరంగా ఆహ్వానించింది సుజాత!

పెళ్ళికూతురు ఎక్కడా కనపడకపోయేసరికి, "అమ్మాయేది?" అని అడిగింది ఉండబట్టలేక!

"ఇంకా ముస్తాబు కాలేదు. అమ్మాయికి జడ కుడుతున్నారు. మీరలా కాస్సేపు కూర్చోండి" అని సోఫా చూపించి, ఆమె ప్రక్కనే తనూ కూర్చుంది

లలిత, అన్నపూర్ణ ఏం మాట్లాడాలో తోచక దిక్కులు చూస్తున్నారు.

ఇంతలో ఎవరో రావడంతో "వచ్చావా సుమిత్రా!" అంటూ ఆమెను ఆహ్వానించడానికి లేచింది సుజాత!

"ఏమిటి సుజా! నాకు చెప్పకుండానే కొడుక్కి పెళ్ళి చేసేసావు. ఇంకా నయం కోడలిని చూడ్డానికైనా రమ్మన్నావు". అందామె నిష్ఠూరంగా!

"ఏమిటో నే! అంతా అర్జంటుగా జరిగిపోయింది. ఆ అమ్మాయి నిజంగా అదృష్టవంతురాలు. లేకపోతే, ఎవరినీ ఇష్టపడని, మా రాజేంద్ర ఆ అమ్మాయిని చూడ్డంతోనే ఇష్టపడ్డాడు. అయినా ఈ సంబంధం అనుకొన్న దగ్గర నుండి, మాకంతా మంచే జరుగుతోంది మేం నిశ్చయ తాంబూలాలు పుచ్చుకొన్నాం. రాజేంద్రకి ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చింది ఆ అమ్మాయి మెడలో మూడు ముళ్ళు వేసాడు. మా వారికి వ్యాపారంలో లక్ష రూపాయలు లాభం వచ్చింది. ఈవేళ మా కోడలు నట్టింట్లో అడుగు పెట్టింది, భాగ్యలక్ష్మి మా ఇంటి తలుపు తట్టింది. రాజేంద్రకి రెండు లక్షలు లాటరితో వచ్చాయి అందుకనే మా కోడలికి ఇంత ఘనంగా స్వాగతం చెప్తున్నాం", అందామె ఆనందంగా!

"చాలా సంతోషం. ఇంతకీ మీ భాగ్యలక్ష్మిని చూపిస్తావా! లేదా?" నిలేసినట్లు అడిగిందామె.

"మా కోడలి పేరు భాగ్యలక్ష్మి కాదు. మహలక్ష్మి. మా ఇంటి మహలక్ష్మి అంది సుజాత!

"నీ కవిత్వానికి మెచ్చానుగాని, అసలు పేరేదో చెప్పు. లేకపోతే మనిషినన్నా చూపించు' అంది సుమిత్ర నవ్వుతూ!

"తినబోతూ రుచులడగడం దేనికి? మరో ఐదు నిమిషాల్లో వస్తుందిగా! నువ్వే అన్ని ప్రశ్నలు వెయ్యి" అని కోడలిని తీసుకురావటానికి లోపల గదిలోకి వెళ్ళింది సుజాత!

వాళ్ళ మాటలు విన్న లలిత చిన్నగా నవ్వింది.

ఐదు నిమిషాల్లో కోడలిని తీసుకొచ్చి కుర్చీలో కూర్చోబెట్టింది

ఆ అమ్మాయిని చూడగానే, షాక్ తిన్నట్లయిపోయింది లలిత!

"ఒసేయ్ లలితా! ఈ అమ్మాయిని మన కిషోర్‌కి చేసుకుందామనుకోలేదు" అంది అన్నపూర్ణ నెమ్మదిగా!

"ఔనండీ! ఆ అమ్మాయే!" అంది లలిత ఆశ్చర్యంగా!

"నీ పేరేమిటమ్మా!" అడిగింది సుమిత్ర!

"సౌమ్య!" అని తలదించుకుందా అమ్మాయి

ఆ మాట వినడంతోనే చెవులు దిమ్మెరెక్కినట్లయిపోయాయి అన్నపూర్ణకు

ఒకప్పుడు నష్ట జాతకురాలు! దురదృష్టవంతురాలు, అనుకున్న ఆ పిల్లే, ఈవేళ మా ఇంటి మహలక్ష్మి అని హారతులందుకుంటోంది ఈ విషయాన్ని జీర్ణించుకోలేక, బయటకు నడిచింది అన్నపూర్ణ..

ఇక అక్కడ ఒక్క క్షణం ఉండలేక, తనుకూడా అత్తగారి వెంట బయటకు నడిచింది లలిత!

ఆమె మనసులో ఆలోచనాతరంగాలు.

మారుతున్న ఈ సమాజంలో, మారలేని మూఢనమ్మకాలు ఎంతగా పాతుకుపోయాయో, ఇప్పుడే ప్రత్యక్షంగా తెలుసుకుంది ఒకప్పుడు తను అత్తగారితో వాదించింది కాని పరిస్థితుల ప్రభావంవల్ల, తనలోనూ ఆ మూఢనమ్మకం వ్రేళ్ళు తన్నుకొని పాతుకుపోయింది.

ఈ రోజు ఏదో మంచి జరిగిందని, అందల మెక్కించిన ఈ మనుష్యులే, రేపు ఏదైనా కీడు జరిగితే, ఆ కొత్త కోడలినే ఆడిపోసుకుంటారు ఇప్పుడు మా ఇంటి మహలక్ష్మి అన్న ఆ నోరే, రేప్రొద్దున్న శనిగొట్టు మొహం అంటుంది వీటన్నిటికి అతీతంగా, ధైర్యంగా నిలబడే శక్తిని ఈ ఆడవాళ్ళకు ప్రసాదించి, వాళ్ళలో ఉన్న మూఢ 'నమ్మకాలని తొలగించు భగవంతుడా' అని మనసులో వేడుకుంది లలిత! □



బైద్యనాథ్ ఆరోగ్యదీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ వైద్యప్రముఖుని సమాధానాలు

శ్రీను, రాజంపేట

ప్ర: నాలుగయిదు సం. లుగా చెవిలో చీము వస్తోంది నివారణ!

జ: బైద్యనాథ్ కానుపి చుక్కల మందు. రోజు రెండు పర్యాయంలు చెవిని శుభ్రపర్చవలెను. కాంచనార గుగ్గులు 2 గోలీలు, రోజుకు రెండు పర్యాయాలు నీళ్లతో వాడండి.

ఆర్. కుమార్, నెల్లూరు

ప్ర. నేను యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌తో 2 సం. ల నుంచి బాధ పడుతున్నాను. యూరిన్ కల్చర్ టెస్ట్ చేయగా ఇ. కొలి అను మైక్రో ఆర్గానిజమ్స్ ఉన్నట్లు తెలిసింది. ఎన్నో యాంటీ బయాటిక్స్ వాడగా తగ్గలేదు. సరియైన చికిత్స చెప్పవలసింది.

జ మీరు బైద్యనాథ్ చంద్రప్రభాబటి ఉదయం, సాయంత్రం 2 మాత్రలు చొప్పున మంచి నీటితో సేవించవలెను. భోజనము తరువాత బైద్యనాథ్ చందనా సవ రెండు చెంచాలు మందు, రెండు చెంచాలు నీరు కలిపి వాడవలెను

బి. జి. రావు, ఖమ్మం

ప్ర. మా బాబాయి దంపతులకి పిల్లలు కలిగే అవకాశం ఉందా!

జ మీరు రాసిన దానిని బట్టి గట్టి నమ్మకం చెప్పలేము అయినా మగవారి చేత బైద్యనాథ్ విటా- ఎక్స్ టాబిలెట్లు, బైద్యనాథ్ అశ్వగంధారిష్టతో విడవకుండా వాడినచో ఫలితము కలుగవచ్చు. రాత్రి నిద్రపోయే ముందు బైద్యనాథ్ స్వర్ణ మకర ధ్వజ 1 మాత్ర చ్యవన ప్రాశ స్పెషల్‌తో పాలతో సేవించాలి

షేక్ కరీముల్లా, షేదవాడిపాడు, ఎమ్. సుబ్రమణ్యం, చిత్తూరు

ప్ర: అరికాలు మడిమ విపరీతమైన నెప్పి మందులు తెలుపండి.

జ. ఈ క్రింది బైద్యనాథ్ మందులు వాడండి.

(1) వాతరావా 1 గోలీ రోజు రెండు పూటలు (2) వాత గజాంకుష రసం 1 గోలీ, దశమూరిష్ఠ 4 చెంచాలు + నీళ్లు భోజనం తర్వాత రెండు పూటలు.

మహా నారాయణ తైలం అరికాలికి రాయండి. ఈ విధంగా 3 నెలలు చేయండి.

డి. సులోచన, కావలి, ఎ. వి. కృష్ణమూర్తి, నర్సరావుపేట.

ప్ర: సన్నగా ఉన్నాము. లావు కావడానికి ఏం మందులు వాడాలి

జ: ఈ క్రింది బైద్యనాథ్ మందులు వాడండి. (1) బైద్యనాథ్ ఆరోగ్యవర్ధినివటి 1 గోలీ భోజనమునకు ముందు రెండు పూటలు. (2) బైద్యనాథ్ చవనప్రాశ స్పెషల్ 2 చెంచాలు + పాలు 1 గ్లాసు రెండు పూటలు మరియు యోగాభ్యాసం చేయాలి. ఎక్కువ కారం, పులుపు తినకూడదు. స్వీట్సు తినవలెను.

ఈవిధంగా 6 మాసములు చేయవలెను. ప్రతి రోజు ఆహారం సరిగా సమయమునకు తీసుకోవలెను.

రాధ లత, హనుమకొండ; సి. తులసి కర్నూలు; సి. హెచ్. వి. శ్రీనివాసు, కైకలూరు; సి. హెచ్. శశికళ, కరీంనగర్; జానమ్మ, తుని; వి. రాంబాబు, కృష్ణా జిల్లా; సూర్యనారాయణ మూర్తి, జమ్ము.

ప్ర ముఖముపై మొటిమలకు, శరీరంపై దద్దురులకు నివారణ?

జ : బైద్యనాథ్ రక్త శోధక వటి 1 గోలీ బైద్యనాథ్ శురక్త స్ప్రాంగ్ 4 చెంచాలు రోజుకు రెండు పర్యాయంలు వాడండి. క్రొవ్వు పదార్థాలను మానండి.

సుందరన్ రావు, కరగ్‌పూర్; ఎల్. వరలక్ష్మి, హైదరాబాద్.

ప్ర : లావు అగుట గురించి అడిగినారు.

జ : శ్రీ బైద్యనాథ్ ఆరోగ్యవర్ధని వటి 1గోలీ నీళ్లతో ఉదయం సాయంత్రం, మరియు రెండు చెంచాలు బైద్యనాథ్ చవన ప్రాస స్పెషల్ పాలతో రెండు పర్యాయాలు తీసుకోవలెను మరియు భోజనంతో పోషశాఖాహములు తీసుకోవలెను.

పి. వెంకటేశ్వరులు, శ్రీశైలం; ఇ. వెంకటేష్, ఆదోని; సి. ఎస్. వాస్, హైదరాబాద్; డి. హేమాద్రి, పాటిగడ్డ; ఆర్. శ్రీనివాస్, ఖమ్మం; ఎస్. సుధాకర్, కల్వకుర్తి.

ప్ర : వీరు తల వెంట్రుకలు రాలుట, మరియు తలపై చుండు గురించి రాసినారు.

జ · వీరు శ్రీ బైద్యనాథ్ మహ భృంగరాజ తైలం రెండు పర్యాయములు, వారంలో అభ్యంగనం, మరియు రోజు తల నూనెగా వాడవలెను. ఆరోగ్య వర్ధిని వటి 1 గోలీ, భృంగరాజా గుణ నాల్గు చెంచాలు రోజు రెండు పర్యాయాలు తీసుకోవాలి.

ఆర్. నాగేంద్ర రెడ్డి, పెనుకొండ

ప్ర పక్షవాతానికి మందు తెలపండి.

జ బైద్యనాథ్ వాతచింత మణిరమ యోగేంద్రరసం కలిపి తేనెతో రోజు రెండు పర్యాయములు మరియు బైద్యనాథ్ మహయాక్షే తైలం మాలిష్ 6 నెలలు చేయించవలెను. □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న :..

....

....

పంపినవారి పేరు :

పూర్తి చిరునామా :



సుతిమెత్తని నీ చిరునవ్వుల వెల్గులు
సుగమం చేస్తాయి నా భవితవ్యాన్ని
జీవిత సోపానాల అధిరోహణలో
నేను ఒంటిగాదు జంటగా నీ బాహుబంధం
అనురాగం చిందే నీ హృదయం నాకు వేయి విధాల విదితం

KOHINOOR®

గులాబీరంగు
సుఖదాయకమైన ల్యూబ్రికేటెడ్
కాండొమ్. ఎలెక్ట్రానిక్
ఉపకరణాలతో పరీక్ష
చేయబడినది.



ఇప్పుడు
ఖర్చు ఆదా చేసే
విధంగా ఒకే
ప్యాక్‌లో పది.

TTK తయారీ

MAA (S) LRC2A TEL 86

అభిమాన తారలపై అభిప్రాయం

నేటి సినీ పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకొన్న అందాల నటుడు 'నటభూషణ' శ్రీ శోభన్‌బాబుగారు నా అభిమాన నటుడు. అయన నటనలో జీవిస్తారు అనుటలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా కుటుంబ కథా చిత్రాలలో ఆయనకు ఆయనే సాటి. శ్రీ శోభన్ నటించిన చిత్రాలకు భారి పబ్లిసిటిగాని, స్టంట్స్‌గాని లేకుండానే విజయ వంతంగా ఆడతాయి. ఇక నటనపరంగా చూస్తే తన




పాత్రకు న్యాయం చేకూర్చటంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటారు శ్రీ శోభన్. వ్యక్తిగతంగా పత్రికల్లో తనిచ్చే స్టేట్‌మెంట్స్‌కు కట్టుబడిన మహా మనిషి శ్రీ శోభన్‌బాబు. 'ధర్మ పీఠం దద్దరిల్లింది'లో ఆయన పాత్ర నాకు ఎంతగానో నచ్చినది. అలాంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల ఆదరణ ఇంకా ఎక్కువగా పొందాలనే కోరుచున్నాను.

-కె. ఎస్. వి. డి. ప్రసాద్, సారపాక.

★ ★ ★


యువతరం నటుడు 'నందమూరి బాలకృష్ణ' నా అభిమాన నటుడు అని చెప్పుకోవడానికి గర్వపడు తున్నాను. నాటి 'తాతమ్మకల' నుంచి నేటి 'కలియుగ కృష్ణుడు' వరకూ ఎన్నో వైవిధ్యమున్న పాత్రలు ధరించి ప్రేక్షక జనాన్ని ఉర్రూతలూగిస్తున్న నటుడు మా బాలయ్య. 'వేముల వాడ భీమకవి, అక్బర్ సలీమ్ అనార్కలీ, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర' మొదలగు చిత్రాలలో అతని నటనకు గుర్తింపు లభించింది. ఇటీవల విడుదలయిన 'జననీ




జన్మభూమి, సీతారామ కల్యాణం, దేశోద్ధారకుడు' మొదలయిన చిత్రాలు విశేష జనాదరణ పొందాయి. చిత్ర పరిశ్రమలో దిగజారుతున్న నైతిక విలువలు కాపాడి ఉత్తమ కథా చిత్రాలు, పౌరాణిక, జానపద చిత్రాలలో నటిస్తే బాగుంటుందని నా అభిప్రాయము. బాలకృష్ణగారిని 'దానకర్ణుని' పాత్రలో చూడాలని వుంది.

-డి. ఇ. వి. శ్రీనివాసరావు, విజయనగరము.

నా అభిమాన నటుడు డేరింగ్, డేషింగ్, డైనమిక్ హీరో చిరంజీవి. 'ప్రాణం ఖరీదు' చిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమై, మన చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టించిన 'పులి'. మొన్న గూండా' గా నిన్న 'ఛాలెంజ్'ర్‌గా నేడు 'చంటబ్బాయ్'గా అభిమానుల హృదయాలలో 'ఖైదీ' అయిన మన 'మగమహారాజు చిరంజీవి 'రాక్షసుడు'గా 'దొంగ'గా 'అడవి దొంగ'గా ప్రేక్షకులు హృదయాలను దోచుకొని తన చిత్రాలను వారు మరల చూడాలనే 'అభిలాష'ను వారిలో కల్పించి 'విజేత' అయినాడు మన హీరో "చిరంజీవి". అతడు యాక్షన్ చిత్రాలకు మాత్రమే ప్రాధాన్యతను ఇచ్చి

ఉన్నత స్థాయికెదగాలని అభిమానులుగా మా కోరిక.

-యమ్. సూర్యనారాయణ, అనకాపల్లి.

★ ★ ★

నా అభిమాన నటుడు హాస్య సామ్రాట్ సుత్తివేలు గారు. అభిమాన తారలంటే కేవలం హీరోలు, హీరోయిన్లే కానవసరంలేదు అని నా అభిప్రాయం.




ఏ ఇతర పాత్రలనైనా పోషించవచ్చేమో గానీ హాస్యం పండించాలంటే అందరికి సాధ్యం కాదు.

నాలుగు స్థంభాలాట ద్వారా గుర్తింపు పొంది కేవలం హాస్య పాత్రలే కాదు కారెక్టర్ పాత్రలు కూడా అవలీలగా పోషించగలనని ప్రతిఘటన, వందేమాతరం చిత్రాల ద్వారా నిరూపించారు. ఈమధ్యనే విజయవంతమైన "అరుణ కిరణం" చిత్రంలో కేశవరావు పాత్ర సూపర్బ్. దాదాపుగా ఆయన నటించిన అన్ని చిత్రాలు చూశాను. మనం సినిమాలకి వెళ్ళేది రెండున్నర గంటల ఆనందానికే కానీ అందులో వాడ్ని వీడు చంపడం, వీడ్ని వాడు చంపడం చూసేకంటే కడుపు నిండుగా నవ్వుకుని రావడం నాకెంతో యిష్టం. తమకు నచ్చిన నటులు తెరపై కనబడగానే ప్రతీ వారూ చప్పట్లు కొడతారు. సుత్తివేలుగారు తెరపై కనబడితే చాలు ప్రతీవాళ్ళూ నవ్వక మానరు. రేలంగి అంతటివారు కావాలని మా మదిలో నిలిచిపోవాలని నా కోరిక.

ద్వందార్థ సంభాషణలున్న పాత్రలను చేసి నాకు బాధ కల్గించవద్దని మా హాస్య-చక్రవర్తికి సలహా....

-ఐ. రాము. ఆసిఫ్‌నగర్, హైదరాబాద్

★ ★ ★

నా అభిమాన నటుడు డిస్కో స్టార్ వెంకటేష్. అయన నటించిన మొట్ట మొదటి చిత్రం




"కలియుగ పాండవులు"తోనే నటుడిగా తన జీవితానికి పూల బాట నిర్మించుకున్నాడు. చాలా సన్ని వేశాలలో అనుభవం ఉన్న నటుని వలె నటించారు. ఆయనకు అభిమానిగా నేనిచ్చే సలహా ఏమిటంటే కథకు, పాత్రకు ప్రాధాన్యత యిచ్చే చిత్రాలలో నటించమని నేను కోరుకుంటున్నాను.

-కొప్పరపు రాధాకృష్ణమూర్తి,
నరసరావుపేట.

★ ★ ★

అఖిల భారత అందాల తార 'జయప్రద' నా అభిమాన నటి. ఆమె నటించిన ప్రతి చిత్రం చూస్తాను. నటనలోను, నృత్యంలోను నిష్ణాతు రాలయిన ఆమె నటించిన చిత్రానికే అందాన్ని చేకూర్చుతుంది. ఆమె నటనా వైదుష్యానికి సిరిసిరిమువ్వ, అంతులేని కథ, సంజోగ్ (హిందీ) మొదలైన ఎన్నో చిత్రాలు ప్రతీకలుగా కలవు. చిత్రంలో ఆమె పాత్ర మేరకు పూర్తిగ న్యాయం




చేకూర్చుతుంది. బహు భాషా నటియైన 'జయప్రద' జాతీయ ఉత్తమ నటిగా అవార్డు పొందాలని నా ఆకాంక్ష. ఆమె ఒక్క హిందీ చిత్రాలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ, వాటిలోనే ఎక్కువగా నటిస్తూ ఉంది. భాషా చిత్రాలలో కూడ వీలయినంతవరకు నటించాలని నా అభిప్రాయం.

-కె. సురేంద్రనాథ్, గోరంట్ల

అశేష ప్రేక్షకుల ఆదరాభిమానాలతో సాహసమే ఊపిరిగా, కర్తవ్య నిర్వహణే ప్రాణంగా, చలన చిత్రసీమలో సంచలనం సృష్టిస్తోన్న సాహస నట చక్రవర్తి "కృష్ణ" నా యొక్క అభిమాన నటుడు. ఆయన నటించిన "అల్లూరి సీతా రామరాజు", "పండంటి కాపురం", "ఈనాడు" మొదలగు చిత్రాలు అశేష ప్రజాదరణ పొంది అతనికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు లభించుటకు దోహద మిచ్చాయి. ఏ పాత్ర నయినా అవలీలగా పోషించే చాకచక్యం, నటనా "కౌశలం" గల నవ రస నాయకుడు "కృష్ణ". కృష్ణ





గారు పేద ప్రజల సంక్షేమానికి ఒక సరిక్రొత్త పథకాన్ని రూపొందించాలని నా కోరిక. సరైన కథా బలం గల చిత్రాలలో మాత్రమే నటిస్తూ నటునిగా, నిర్మాతగా, దర్శకునిగా మరెన్నో ఘన విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను.

-కె. కాంతారావు, విజయనగరం

★ ★ ★

ఆబాల గోపాలాన్ని మొదలుకొని రస హృదయులను, విజ్ఞులను సైతం ఆకర్షించిన ఉత్తమ నటి సూపర్ హీరోయిన్ విజయశాంతి నా అభిమాన నటి. నాటి "పెళ్ళి కూతురు"లో ఉంగా..... ఉంగా అంటూ మైమరిపించి నేటి డాక్టర్ అరుణ పాత్రలో అరుణ కిరణంలా భాసిల్లిన ఆమెను ఏమని పొగుడుదును. చరిత్రలో (సినిమా) ఏ నటి మరచిపోలేని ప్రతిఘటన ఝాన్సీ పాత్రను పోషించి అందరి మన్ననలకు పాత్రురాలయింది. రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ నటి అవార్డు అందుకున్న సాటిలేని మేటి నటి విజయశాంతి. అటు గ్లామరస్‌గా





అగ్ని పర్వతం, ఛాలెంజ్, కొండవీటి రాజా, ఇటు ఉదాత్తమమైన నటిగా అరుణ కిరణం, ప్రతిఘటన, వందేమాతరం, రేపటి పౌరులులో పోషించి, నవ రసాలు కల్గిన ఉత్తమ నటి ఆమె అన్పించింది. పేరులోనే విజయం కల్గిన శాంతికి ఒక మనవి. అటు గ్లామర్‌గాని, ఇటు ఉదాత్తమైన నటన ఒక్కటేగాని గాక, రెండింటినందు ఉజ్వలంగా భాసిల్లాలి.


-ఇ. బి. యం. కృష్ణప్రసాద్, పెనుకొండ

చలన చిత్ర ఆకాశంలో నూతనంగా మెరిసిన తార నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు కుమారుడు నాగార్జున నా అభిమాన నటుడు.

యువతరాన్ని ఉర్రూతలూగించే నూతనత్వం, యువ రక్తం రంగరించి మలచిన చైతన్య సామ్రాట్ శ్రీ నాగార్జున విక్రంతో ప్రేక్షక హృదయాలను దోచి, తనకంటూ ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు.

'భగ్న ప్రేమికుడుగా "విక్రమ్"లో తండ్రిని మరపించిన తీరు అత్యద్భుతం! త్వరలో మజ్నూగా అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేయబోతున్న "కెప్టెన్ నాగార్జున్" నటించిన సంకీర్తన, అరణ్యకాండ, సూపర్‌హిట్ కావాలని ఆశిస్తున్నాను.

చంద్రుడిలో మచ్చలా మా నాగార్జునకు కొన్ని లోపాలున్నాయి. డైలాగ్స్ చెప్పేటప్పుడు వణుకు తగ్గించుకుని చక్కగా డైలాగ్స్ చెప్పి, స్టెప్పుల్లో తగు శ్రద్ధ తీసుకుని నటిస్తూ..... భవిష్యత్తులో సూపర్





స్టార్ కావాలని నా ఆకాంక్ష.

-గుడిమెట్ల ప్రసాద్, కొత్తపేట, గుంటూరు

★ ★ ★

నా అభిమాన నటుడు మోహన్‌బాబు. చిన్న పాత్రలకు జీవం పోసి, విలన్ అయి, హీరోగా ఎదిగి,





నిర్మాతగా మారిన మోహన్‌బాబు అంటె నాకు చాలా ఇష్టం. విలన్ వేషాలు వేస్తున్నప్పుడు ఏర్పడిన ఇష్టం "కేటుగాడు", "పాలు - నీళ్ళు", "దేవత", "ప్రతిజ్ఞ" లాంటి చిత్రాలు చూసిన తరువాత అభిమానంగా మారినది. ఈమధ్యన అభిమానులను కాస్త నిరాశ పరిచిన చిత్రాలు వచ్చినా "తాండ్ర పాపారాయుడు" చిత్రంలోని "విజయ రామరాజు" పాత్ర ద్వారా సంచలనం సృష్టించి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ప్రేక్షకుల హృదయాలలో "విజయ రామరాజు" పాత్ర చెరగని ముద్ర వేసేలా చేసిన మోహన్‌బాబు మంచి కథలున్న చిత్రాలను తీస్తూ, మంచి చారిత్రాత్మకమైన చిత్రాలలో నటించి "ఉత్తమ నటుడు" అవార్డు పొందాలని కోరుతూ-

-కె. రాజా, రాజమండ్రి

ఆమె నవ్వితే చాలు ముత్యాలు రాలినట్లు ఉంటుంది. ఆమె అందానికి వన్నె తెచ్చే ఆ నవ్వు ఆమెపై నాకు అభిమానం ఏర్పడడానికి కారణమైంది. ఆమె నా అభిమాన నటి సుహాసిని, సుమధురహాసిని. సుహాసిని నటించిన మొదటి చిత్రం 'మౌనగీతం' చూసిన తర్వాత నేను ఆమె అభిమానిని అయ్యాను. స్వాతి, సిరివెన్నెల, స్రవంతి, మాంగల్యబంధం, శిక్ష, సింధుభైరవి చిత్రాలు నాకు బాగా నచ్చాయి. ముఖ్యంగా 'సిరివెన్నెల' చిత్రంలో సుహాసిని





నటించలేదు. జీవించింది అనవచ్చు. తెర ముందు ఎక్స్‌పోజులు చేసే గ్లామర్ పాత్రలలో కంటే సిరివెన్నెల, సింధుభైరవి, స్రవంతి వంటి కథాబలంగల చిత్రాలలో నటించి అనేకసార్లు సుహాసిని అఖిల భారత స్థాయిలో ఉత్తమ నటి అవార్డును పొందాలని నేను ఆశిస్తున్నాను.

-ఎం. ఎస్. వి. రమణ, చిత్తూరు.

★ ★ ★

అందాల బాల, మందార మాల, అపురూప సుందరి, కన్నులమిన్న, సుకుమారి, 1985 సంవత్సరములో 'అందాల రాణి'గా ఎన్నికయి, ఆంధ్ర ప్రజానీకం అభిమానం, పలువురి ప్రశంసలు పొందిన నటి కీర్తి సహజ నటి.

చిత్రసీమలో 'నా పిలుపే ప్రభంజనం'లో నటించి అందరి అభిమానాన్ని సంపాదించి, 'కృష్ణ పరమాత్మ'లో సంచలనం సృష్టించగల నమ్మకము, ఉత్తేజము, ఉత్సాహము గల అందాల నటి కీర్తి అని గంటాపథంగా చెప్పగలను.

అభిమానిగా కీర్తి గారి నుండి నేను ఆశించేది, ఇక





ముందు కథా బలం గల చిత్రంలోనే హీరోయిన్‌గానే నటించాలని, తద్వారా స్వల్ప వ్యవధిలో ఉత్తమ నటిగా, ప్రజలనుండి, ప్రభుత్వ పరంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోగలరని-

అవకాశం కల్గినచో హిందీ చిత్ర పరిశ్రమలో కూడ నటించి జాతీయ స్థాయిలో "కీర్తి" కలగాలని ఆశిస్తూ-

-కీర్తి కిష్టయ్య, లక్ష్మీదేవిపల్లి □



"భార్గవరాముడు"లో మందాకిని, బాలకృష్ణ

ఎన్. బి. చక్రవర్తి దర్శకత్వంలో "తిరగబడ్డ తెలుగు బిడ్డ"

"క్వారీ కూలీలకు సంబంధించిన రసవత్తరమైన కథను భీశెట్టి ఇచ్చారు. రెండవ షెడ్యూల్ నాగలాపురంలో జరుగుతుంది. జనవరిలో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు ఎన్. బి. చక్రవర్తి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో గోగినేని ప్రసాద్ సమర్పించే సాయికిరణ్ మూవీస్ వారి పై చిత్రంలో




విశేషాలు

_జి.వి.జి.

అర్జున్, రమ్య, కాంచన, నిర్మల, సుధాకర్, కోట శ్రీనివాసరావు, వీరభద్రరావు, ఈశ్వరరావు, జీవా ప్రభృత నటవర్గం. మధు సంభాషణలు, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, సాయికుమార్ శిల్పం, శివశంకర్ బాబు నృత్యాలు, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు, సత్తిబాబు సంయుక్త దర్శకత్వం, కోటగిరి గోపాలరావు కూర్పుతో సూరవనేని భావనారాయణ నిర్మాత.







"స్వామి అయ్యప్ప దర్శనము"లో సుధ



"ఓ ఇంటి కాపురం"లో భానుప్రియ

భక్తజనకోటికి 'స్వామి అయ్యప్ప' దర్శనము

'దేవీపూజ' చిత్రాన్ని సమర్పించిన లక్ష్మికాంత్ మరో భక్తిరస చిత్రాన్ని భక్తిజనకోటికి అందించబోతున్నారు. ఈ రోజు కలియుగదైవంగా కొలవబడే స్వామి అయ్యప్ప లీలలు ఈ చిత్ర కథావస్తువు.

శబరిమలలో వెలసిన ఆ స్వామి సన్నిధిని చూసేభాగ్యం, ఆ మకరజ్యోతిని చూసి తరించే అదృష్టం కొందరికే దక్కుతుంది. ఈ చిత్రం ఇప్పటివరకూ కొండకు వెళ్ళని భక్తులకు ఆ లోటు తీర్చుతుంది. దైవ దర్శనానికి చిన్నా – పెద్ద, బీద – ధనిక బేధంలేదు. ఈ చిత్రంలో అశేషభక్తులతో పాటు ప్రముఖులైన ఎన్. టి. ఆర్, అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, రాజ్‌కుమార్ కనిపిస్తారు.

ఏ యుగంలోనైనా దోషుల్ని దండించి, వాళ్ళని మహర్షులుగా మార్చే శక్తి ఉన్న అయ్యప్పస్వామి లీలలతో పాటు సాగిపోయే కుటుంబ కథా సాంఘిక చిత్రమైన ఇందులో మయూరి సుధ, జయశ్రీ, అనుపమ, రాజీవ్, రాజశేఖరరెడ్డి, విజయకాంత్, ప్రభులతో పాటు పాము, ఏనుగు, నెమలి, పులి కూడా నటించాయని సమర్పకులు లక్ష్మికాంత్ తెలియచేశారు. సర్వజననీయమైన అయ్యప్పస్వామి సంకీర్తనలు, సుమధురమైన ఎన్నో పాటలు వాణీ జయరాం, బాలసుబ్రహ్మణ్యం, జేసుదాసు, రాజ్ శీతారాం, రామకృష్ణ, ఆనంద్, మాధవపెద్ది రమేష్ పాడారు. మాటలు, పాటలు: గోపి. ఎడిటింగ్: నరసింహరావు సంగీతం: ఎమ్. ఎస్. విశ్వనాధం కెమెరా: శేఖర్, దర్శకత్వం: కె. శంకర్, నిర్మాత: వి. వెంకటరావు.

అయ్యప్ప సన్నిధికి వెళ్ళే భక్తులకు నీలిమా ఫిలింస్ సవినయంగా సమర్పించే పూజా పుష్పం ఈ స్వామి అయ్యప్ప దర్శనము నవంబరు రెండవ వారంలో విడుదలవుతుంది.

సినిమా

కృష్ణంరాజు, కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో విజయమహేష్ కంబైన్స్ చిత్రం

"మన రాష్ట్రంలోనే పల్లెసీమల్లో డిసెంబర్ నుండి మార్చి వరకు నాలుగు షెడ్యూల్స్‌తో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు ఎ. కోదండరామిరెడ్డి. ఈయన దర్శకత్వంలో బత్తిని సత్యనారాయణరావు నిర్మిస్తున్న చిత్రంలో కృష్ణంరాజు, రాధిక, కల్యాణ చక్రవర్తి, కుష్బూ, రావు గోపాలరావు, కోట శ్రీనివాస రావు, సత్యనారాయణ, వేలు ప్రభృత తారాగణం. పంజు అరుణాచలం కథకు పరుచూరి సోదరులు సంభాషణలు రాశారు. చక్రవర్తి సంగీతం, శ్రీనివాస రాజు శిల్పం, కృష్ణమోహన్‌రెడ్డి సంయుక్త దర్శకత్వం, ఎం. రామారావు ప్రొడక్షన్‌తో వజ్జే సుబ్బారావు సమర్పణ.

నాలుగేళ్ళ క్రితం మొదలు పెట్టిన సినిమా ఇంకా పూర్తి చేయలేకపోతున్నాం- కారణం ఏమిటో అర్థం కావటం లేదు!



కె. వాసు దర్శకత్వంలో "కథ అడ్డం తిరిగింది"

"హాస్య శృంగార రసాలు తగు పాళ్ళలో ఉంటాయి. ఇది పరుచూరి బ్రదర్స్ రచన సాగిస్తున్న 101 వ చిత్రం. నవంబర్‌లో విశాఖపట్నం పరిసరాలలో ఒకే షెడ్యూల్లో షూటింగ్," అన్నారు కె. వాసు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కనకమాలక్ష్మి ఇంటర్నేషనల్ అధినేత ఎం. వెంకటేశ్వరరావు నిర్మిస్తున్న పై చిత్రంలో చంద్రమోహన్, నరేష్, రాజేంద్రప్రసాద్, వేలు, వీరభద్రరావు, నాయికగా ఓ ప్రముఖ నటి పాల్గొంటున్నారు. కొసరాజు, వేటూరి గీతాలకు శివాజీ రాజా స్వరకర్త. సుధాకర్ ఛాయ, కె. రామలింగేశ్వరరావు శిల్పం. బాబు కూర్పు. అన్నమరెడ్డి కృష్ణకుమార్ నిర్మాణ సారధ్యంతో నటుడు రాజేంద్రప్రసాద్ సమర్పణ.

విజయ బాపినీడు దర్శకత్వంలో "ప్రేమ కిరీటం"

"కుమారి పాటిబండ్ల విజయలక్ష్మి ఇదే పేరుతో రాసిన నవల. విజయబాపినీడు దర్శకత్వంలో పరుచూరి బ్రదర్స్ సంభాషణలు రాస్తున్న తొలి చిత్రమిది. కల్యాణ చక్రవర్తి హీరో. వచ్చే ఏప్రిల్ నుంచి షూటింగ్," అని తెలియజేశారు యార్లగడ్డ ప్రభావతి. ఈమె యార్లగడ్డ వెంకన్న చౌదరి మూవీస్ బానర్‌లో నిర్మించే పై చిత్రానికి కొసరాజు గీతాలు, కె. వి. మహదేవన్ సంగీతం, నవకాంత్ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పంతో యార్లగడ్డ రాజ్యలక్ష్మి సమర్పిస్తారు. విశ్వనాధ్ దర్శకత్వంలో విజయశాంతి తొలిసారిగా నటించే చిత్రం వచ్చే అక్టోబర్‌లో ప్రారంభమవుతుందని యార్లగడ్డ శంభుప్రసాద్ తెలిపారు.

"లాయర్ భారతీదేవి"

"డిసెంబర్‌లో షూటింగ్, జనవరిలో పాచ్ వర్క్ పూర్తవుతాయి," అన్నారు జి. రామమోహనరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జి. కె. రెడ్డి, జి. శివన్నారాయణ నిర్మిస్తున్న శ్రీదేవి కళాచిత్ర వారి పై చిత్రంలో న్యాయం కోసం పాటుపడే వదినగా శారద, ధర్మాన్నే ఊపిరి తీసుకున్న మరిదిగా కళ్యాణ చక్రవర్తి, నవనాయిక మోనీషా, పూర్ణిమ, నూతన నటి ఉష, తాతినేని రాజేశ్వరి, గిరిబాబు, నూతన్‌ప్రసాద్, సుధాకర్, బాలాజీ, హరిబాబు, రమణారెడ్డి, రాజీవర్మ, కిరణ్‌బాబు నటిస్తున్నారు. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలను కె. వి. మహాదేవన్ స్వరపరిచారు. పి. లక్ష్మణ్ ఛాయ, తోటయాదు శిల్పం, జూడో రత్నం సాహసాలు. ఎన్. వి. రాజకుమార్ – చంటి ప్రొడక్షన్, డి. వెంకటరత్నం కూర్పు నిర్వహిస్తున్నారు.



"మరణ శాసనం"లో జయమాలిని

నవంబర్, డిసెంబర్‌లలో ప్రతి నెలా 13 నుంచి 30 వరకు జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది.

వి. ఎస్. ఆర్. స్వామి దర్శకత్వంలో "జ్వాలాముఖి"

"అయిదుగురు నిరుద్యోగ యువకులు, వారి సమస్యల చుట్టూ అల్లబడిన నవరసభరితమైన కథ. చివరి షెడ్యూల్ డిసెంబర్ 11 నుంచి 20 వరకు రాయఘడ్‌లో జరుగుతుంది," అన్నారు వి. ఎస్. ఆర్. స్వామి. ఈయన ఛాయ, దర్శకత్వంలో అల్లూరి సూర్యనారాయణరాజు నిర్మిస్తున్న ఎ. ఎస్. ఆర్. ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో శుభలేఖ సుధాకర్, రాజేష్, వేలుతో పాటు నవ తారలు ప్రశాంతి, రమ, అన్నపూర్ణ, ఉమ, ఆయేషా, మధు, వేణు, ప్రసాద్ నటిస్తున్నారు. శివ – కిరీటి మాటలు, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, గోపాలరావు సహకార దర్శకత్వం, భాస్కరరాజు శిల్పం, శీను నృత్యాలు, వెంకటరత్నం కూర్పు, జానకిరామ్ – రత్న ప్రొడక్షన్‌తో బి. సి. వి. రెడ్డి సమర్పణ.

ఆంధ్రసచిత్రవారపత్రిక



పాఠకులకు అభినేత్రి భానుప్రియ సమాధానాలు!

త్వరలో ప్రారంభం!

తెలుగు సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలని విశేషంగా చూరగొన్న ప్రముఖ నటీమణి భానుప్రియ ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారని తెలియచేయటానికి సంతోషిస్తున్నాము. త్వరలో ప్రారంభం కాబోయే ఈ శీర్షికకి పాఠకులు అర్థవంతమైన ప్రశ్నలని మాత్రమే పంప గోరుతున్నాము. వారం వారం ప్రచురింపబడే ఈ శీర్షికలో ప్రతివారం భానుప్రియ ఎన్నిక చేసిన ఉత్తమ ప్రశ్నని పంపిన వారికి ఆటోగ్రాఫ్‌తో ఉన్న ఆమె అందమైన ఫోటో బహుమతిగా లభిస్తుంది. ప్రశ్నలు పంపేవారు తమ ప్రశ్నని ఈ కింది కూపన్‌లో స్పష్టంగా సిరాతో లేదా బాల్ పాయింట్ పెన్‌తో రాసి తమపేరు, పూర్తి చిరునామాతో - సహా "భానుప్రియ సమాధానాలు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ –520003 అన్న చిరునామాకి పంపాలి. ఒక కూపన్‌లో ఒక ప్రశ్నని మాత్రమే రాయాలి. విడిగా రాసి పంపినవి పరిశీలింప బడవు.

పాఠకులు ఈ అవకాశాన్ని ఉత్సాహంతో వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము.

కూపన్.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

భానుప్రియ సమాధానాలు

ప్రశ్న : ____________________


____

____

పంపిన వారి పేరు ____________________

పూర్తి చిరునామా ____________________

____


మంగళ సౌభాగ్య చిహ్నం
ఐటెక్స్
DELUXE KUMKUM
SHAKE WELL
ఐటెక్స్
48 సంవత్సరములుగ మీ
నమ్మకానికి పాత్రమైన
ఉన్నతమైన చిహ్నం
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600 033
mageads 2371 TEL

8వ వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్స్

ప్రముఖ సాహితీ సాంస్కృతిక సంస్థ వంశీ ఆర్ట్స్ థియేటర్స్ హైదరాబాదు వారు ప్రతి సంవత్సరం బహూకరిస్తున్న విధంగా, ఈ సంవత్సరం కూడా వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్స్ బహూకరించాలని మాజీ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు, ప్రాంతీయ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు శ్రీ ఎం. వి. నారాయణరావు అధ్యక్షతన ఏర్పడిన కమిటి నిర్ణయించినట్లు, వంశీ ప్రధాన కార్యదర్శి వంశీ రామరాజు తెలియ చేశారు. గత సంవత్సరం జరుగవలసిన 7వ వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్స్, ఈ సంవత్సరం జరుగనున్న 8వ వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్స్ మహోత్సవం డిశంబరు 14న హైదరాబాదులో జరుగనున్నట్లు తెలియచేశారు.

1985 దసరా నుంచి 1986 దసరా వరకు విడుదలైన చిత్రాలనుంచి ప్రేక్షకుల అభిప్రాయాలను అనుసరించి 8వ వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్స్ నిర్ణయం జరిగింది.

ఉత్తమ కళాత్మక చిత్రం : స్వాతిముత్యం, **ఉత్తమ సంచలనాత్మక చిత్రం** : తాండ్రపాపారాయుడు, **ఉత్తమ కథాత్మక చిత్రం** : మన్నెంలో మొనగాడు, **ఉత్తమ దర్శకుడు** : కె. విశ్వనాథ్–స్వాతిముత్యం, **ఉత్తమ సంచలనాత్మక దర్శకుడు** : దాసరి నారాయణరావు – తాండ్రపాపారాయుడు, **దర్శకుడు (ప్రత్యేక ప్రశంస)** : ముత్యాల సుబ్బయ్య – అరుణ కిరణం, **ఉత్తమ సంచలనాత్మక నిర్మాత** : ఎస్. గోపాలరెడ్డి – మన్నెంలో మొనగాడు, **ఉత్తమ నూతన నిర్మాత** : టి. సుబ్బరామి రెడ్డి – జీవన పోరాటం, **ఉత్తమ నటుడు** : శోభన్‌బాబు – ధర్మపీఠం దద్దరిల్లింది, **ఉత్తమ నటి** : విజయశాంతి – రేపటి పౌరులు, **ఉత్తమ నటుడు (ప్రత్యేక ప్రశంస)** : రాజేంద్ర ప్రసాద్ – కాష్మోరా, **ఉత్తమ నటి (ప్రత్యేక ప్రశంస)** : రమాప్రభ – కారు దిద్దిన కాపురం, **ఉత్తమ నూతన కథానాయకుడు** : అక్కినేని నాగార్జున –విక్రమ్, **ఉత్తమ నూతన కథానాయిక** : శోభన ÷ విక్రమ్, **ఉత్తమ సంచలన నటుడు** : మోహన్ బాబు –తాండ్రపాపారాయుడు, **ఉత్తమ సంచలన నటి** : అర్చన – నిరీక్షణ, **ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్** : గొల్లపూడి – మన్నెంలో మొనగాడు, **ఉత్తమ క్యారెక్టర్ యాక్ట్రెస్** : వై. విజయ – అత్తగారూ స్వాగతం, **ఉత్తమ హాస్యనటుడు** : వీరభద్రరావు – రెండు రెళ్ళు ఆరు, **ఉత్తమ హాస్యనటి** : శ్రీ లక్ష్మి – రెండు రెళ్ళు ఆరు, **ఉత్తమ సంగీత దర్శకుడు** : ఇళయరాజా – స్వాతిముత్యం, **ఉత్తమ గాయకుడు** : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం – స్వాతిముత్యం (సువ్వి సువ్వి), **ఉత్తమ గాయని** : ఎస్. జానకి – స్వాతిముత్యం (సువ్వి సువ్వి), **ఉత్తమ గేయ రచయిత** : డా. సి. నారాయణ రెడ్డి –స్వాతిముత్యం, **ఉత్తమ మాటల రచయిత** : గణేష్ పాత్రో – మన్నెంలో మొనగాడు.

మొత్తం 13 చిత్రాల నుంచి వివిధ కళాకారులను 8వ వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్స్ ప్రకటించడం జరిగింది. స్వాతిముత్యానికి 6, మన్నెంలో మొనగాడుకి 4, తాండ్ర పాపా రాయుడుకి 3, విక్రమ్ చిత్రానికి 2, రెండు రెళ్ళు ఆరు చిత్రానికి 2, మిగతా చిత్రాలు- అరుణకిరణం, జీవన పోరాటం, ధర్మపీఠం దద్దరిల్లింది, రేపటి పౌరులు, కాష్మోరా, కారుదిద్దిన కాపురం, నిరీక్షణ, అత్తగారూ స్వాగతం నుంచి ఒక్కొక్క అవార్డు లభించింది.



1985 సంవత్సరం 7వ వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్స్‌లో మొత్తం 10 చిత్రాలు గుర్తించడం జరిగింది. వాటిలో ప్రతిఘటనకు 7 అవార్డ్స్, మయూరికి 3, దేవాలయానికి 3, స్వాతి, పెళ్ళి మీకు అక్షింతలు నాకు, శ్రీ కట్నలీలలు, అన్వేషణ, ముచ్చటగా ముగ్గురు, మా పల్లెలో గోపాలుడు, వందేమాతరం చిత్రాల నుంచి ఒక్కొక్కటి ఎన్నుకోవడం జరిగింది.


భరణీ పిక్చర్స్ వారి కొత్త చిత్రం

డాక్టర్ భానుమతి రామకృష్ణ అతి క్లిష్టమైన పాత్రను నిర్వహించే ఒక విశిష్టమైన చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభమవుతుంది. అమెరికాలో స్థిరపడ్డ మన ఆంధ్రుల గురించి తయారయ్యే ఈ రసవత్తరమైన చిత్రం కొంత భాగం అమెరికాలో చిత్రీకరింపబడడం మరో విశేషం.

"వెన్నెల్లో ఆడపిల్ల"

"రామ్‌గుబల్ సమకూర్చిన సూపర్బ్ స్టోరీ. సర్వదమన్ బెనర్జీ సరసన రేఖ నాయిక. మూన్‌మూన్‌సేన్‌కు కూడా ఓ చక్కని పాత్ర ఉంది. అక్టోబర్ 23 నుంచి నెలాఖరు వరకు మద్రాసులో. నవంబర్ 7 నుంచి డిసెంబర్ 10 వరకు మారేడుమిల్లి, రంపచోడవరం ప్రాంతాలలో షూటింగ్. సంక్రాంతి కానుక," అన్నారు కొత్త డైరెక్టర్ రేలంగి మల్లిక్. ఈయన గతంలో తాతినేని రామారావు, ఎ. కోదండరామిరెడ్డి, ఎస్. ఎ. చంద్రశేఖర్, ఎన్. బి. చక్రవర్తి వద్ద సహకార దర్శకుడుగా అనుభవం గడించారు. ఈయన దర్శకత్వంలో ఆర్. అచ్యుతరామారావు, పంతం నానాజీ నిర్మించే వెన్నెల క్రియేషన్స్ వారి తొలి చిత్రంలో శుభలేఖ సుధాకర్, సాగర్, రాళ్ళపల్లి, మల్లికార్జునరావు, థమ్, హేమసుందర్, సంయుక్త, నిర్మల, వై. విజయ, అనిత నటిస్తున్నారు. తనికెళ్ళ భరణి సంభాషణలు, సీతారామశాస్త్రి గీతాలు, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సంగీతం, తోట యాదు శిల్పం, అనిల్ మల్నాడ్ కూర్పు తెరవెనుక హంగులు. □

రాజమండ్రిలో సురేష్ మూవీస్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ పంపిణీ సంస్థ ప్రారంభం సందర్భంగా పూజ చేస్తున్న నిర్మాత డి. రామానాయుడు



సూపర్ హీరోయిన్ విజయశాంతి సమాధానాలు



కె. విజయకుమార్, ఖమ్మం

'రేపటి పౌరులు' సినిమా బాలలను ఆకర్షించుకోవటానికి గల కారణం?

నేటి బాలల సమస్యలకు ఓ చక్కని రూపం కావడమే!

రుద్ర కృష్ణకుమార్, కొత్తపల్లి

సందేశాత్మక చిత్రాల్ని జనరంజకంగా మీరొక చిత్రం తీసి విజయాన్ని పొంది దర్శక నిర్మాతలకు మీరు మార్గదర్శకురాలుగా కావాలని మా అభిలాష. ఏమంటారు?

"నేటి భారతం, వందేమాతరం, ప్రతిఘటన, రేపటి పౌరులు" యివన్ని సందేశాత్మకంతో కూడిన ప్రజాచిత్రాలే! వాటిల్లో నటించి నటిగా మీ మనస్సులో సుస్థిర స్థానాన్ని పొందాను కదా! ఇంతకన్నా మించిన సందేశాత్మక చిత్రాలు నేటి యీ రోజుల్లో నేను తియ్యడం ఎందుకు?

పై చిత్రాల విజయాలే ఎంతో మంది నిర్మాత.... దర్శకులకు మార్గదర్శకం అయ్యాయి.

జె. సుబ్రహ్మణ్య శాస్త్రి, జక్కరసకుప్పం

స్త్రీలపై సంఘంలో జరిగే అన్యాయాలను ఎదుర్కొనే పాత్రల్లో జీవించారు. నిజ జీవితంలో అలాంటి అన్యాయాలను ఎదుర్కొన్నారా?

చిత్రాల్లోని పాత్రల్లో నటించడం వేరు నిజ జీవితం వేరు.

యస్. బి. సోము, అనంతపూర్

రేపటి పౌరులు చిత్రంలో వ్యభిచారి కొడుకును సాంప్రదాయాల పౌరులులో కలిపారు. అది నిజంగా జరుగుతుందా?

జరగాలని....., అందరం ఒక్కటి కావాలని...., చిన్నారుల మనసుల్లో కుల, మత, జాతి విభేదాలు తేకూడదనేగా ఆ చిత్ర సారాంశం.

వక్కలంక రామారావు, మానేపల్లి

ఎప్పుడూ బిజీగా వుండే మీకు కొన్నాళ్ల పాటు యీ ఫీల్డుకు దూరంగా పారి పోవాలని ఎప్పుడయినా అన్పించిందా?

అన్పించినా – కుదరదుగా! మీరు ఒప్పుకోరుగా!!

సాయినిరాజు, నేలకొండపల్లి

నేడు "కళ"కి విలువ పడిపోయిందా? పెరిగిందా?

తరిగిందో .... పెరిగిందో కళలని ఆరాధిస్తున్న మీరే ఖచ్చితంగా చెప్పాలి.

ఆకుల వెంకటేశ్వరరావు, విస్సన్నపేట

మీరు ఆగస్టు నెల అంతా అమెరికాలో ఉంటే ఆంధ్ర సచిత్ర వారపత్రికలో జవాబులు ఎలా ఇచ్చారండి?

ఆకాశం మీద నుంచి మాత్రం కాదు. ఆంధ్రపత్రిక మద్రాసు ప్రతినిధి నా కార్యక్రమం తెల్సుకుని ముందుగానే మీ అందరికీ కావాల్సిన సమాధానాలను సేకరించి మీకు అందించారు.

కె. ఎఫ్. రాణి, శ్రీకాకుళం

టి. కృష్ణగారి దర్శకత్వంలో మీరు నటించిన సినిమాలంటే నాకు చాలా యిష్టం. "కన్యాశుల్కం" లా, వరకట్నం కూడా సమూలంగా నాశన మవుతుందంటారా?

తప్పకుండా! ఆ రోజులు అతి దగ్గరలో నే వున్నాయి.

నల్లారి జగన్మోహన రెడ్డి, నగిరిపల్లి

నటీమణులు సినిమాల్లో లాగా నిజ జీవితంలో కూడా ఆదర్శప్రాయులుగా ఎందుకు వుండకూడదు?

ఎందుకు వుండరని అనుకుంటున్నారు?

సౌమ్య, పాకాల

దేశాన్ని చైతన్య వంతంగా చేయడానికి సినిమాల ప్రభావం ఎంత ?

సినిమా ఎంతటి శక్తివంతమైన సాధనమో అందరికీ తెల్సు. రాజకీయ నాయకులు సయితం చైతన్యం కోసం చైతన్య రధాల్ని నిర్మిస్తున్నారంటే సినిమాకున్న శక్తి ఎంతటి ప్రభావమైనదో మీరే చెప్పండి?

కె. జనార్దన్, రామవరం

సమాజానికి ఉపయోగపడే టటువంటి చిత్రాలలో మీరు నటించారు కదా! ఇక ముందు అలాంటి చిత్రాలలో నటించాలని అనుకుంటున్నారా?

తప్పకుండా!

యస్. వి. రావ్, చిత్తూరు

మీరు బయట షూటింగ్‌లకు వెళ్ళినప్పుడు అక్కడ మిమ్మల్ని చూడవచ్చిన ప్రేక్షకుల్ని చూసి మీరు ఎలా ఫీల్ అవుతారు.


ఇంత అని చెప్పలేనంత ఆనందంగా వారితో కల్సి మాట్లాడుతాను. ఏ సినిమాలు బాగున్నాయో తెల్సుకుంటాను.

వి. యస్. వి. యల్. యన్. మూర్తి, అత్తిలి


మీ ఉద్దేశ్యంలో సైన్సు గొప్పదా? శాస్త్రం గొప్పదా?

ఆనాటి చాణక్యుని అర్ధశాస్త్రం ఆధారంగానే నేటి సైన్స్ యింతటి ఉన్నత స్థానానికి వచ్చిందని మాత్రం చెప్ప గలను.

ఈ వారం ఉత్తమ ప్రశ్నగా ఏది ఎన్నిక కాలేదు. సం. □



"కల్యాణ తాంబూలం"లో శోభన్‌బాబు, విజయశాంతి



సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
Prem
THE REFRESHING SOAP
ప్రేమ్ – తాజాతనము నందించు సబ్బు.
"గులాబి మఱియు ఆకుపచ్చ రంగులలో లభించును"
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imageads-2107 Tel

అందమైన ముసుగు

"విపంచి"

ఆ రోజు వుదయమే శ్రీమన్నారాయణ వూళ్ళోకి దిగాడు– భార్య త్రినేశ్వరిని పుట్టింట్లో విడిచిపెట్టి

బస్సు దిగగానే ముందుగా జేబులు తడుము కున్నాడు. అయిదు రూపాయిల చిల్లర – జేబులో వున్నదంతా కలిపి

'బహుశా రేపు మధ్యాహ్నం వరకూ తను ఖర్చు పెట్టాల్సింది అదే' రేపు జీతం వస్తుంది ఇవ్వాళొక్క రోజుకి ఈ డబ్బులు సరిపెట్టుకోలేనా?" అలా అనుకొనే సరికి శ్రీమన్నారాయణ మనసు ఎంతో తేలికైనట్లయ్యింది

హుషారుగా ఈల వచ్చింది శ్రీమన్నారాయణ నోటి వెంబడీ అప్రయత్నంగానే

అయితే –

★ ★ ★ ★ ★

లంచ్‌టైమ్–

ఆఫీసుకి దగ్గర్లో వున్న హోటల్లో సుష్టుగా ఫలహారం చేసి అలవాటు ప్రకారం జర్దాకిళ్ళీ బిగించి ఎంతో విశ్రాంతిగా సిగరెట్ వెలిగించు కొన్నాడు శ్రీమన్నారాయణ

కూనిరాగం తీస్తున్నాడు 'బరఖారాణీ '

–ముఖేష్ పాటలంటే ప్రాణమిచ్చేస్తాడు శ్రీమన్నారాయణ

రఫీ గొంతులో ఎంతో మాధుర్యముంటుంది కాని ఆతియ్యదనం వేసవి కాలపు సాయంత్రం వీచే చలిగాలిలా ఆహ్లాదంగా వుంటుంది

ముఖేష్ పాటలు కొన్ని (కొన్నేమిటి, చాలా మటుకు) బాగా మబ్బు పట్టేసి గుబులు గుబులుగా వున్న ఓ మధ్యాహ్నం మోడు బారిపోయిన చెట్టుపై కూర్చుని ఒంటరి కోయిల చేసే ఆర్తనాదంలా వుంటుంది

ముఖ్యంగా ముఖేష్ కంఠంలోని విషాదపు జీర హృదయాన్ని అలా నులిమేస్తుంది

ఇప్పటికి నవ్వొస్తుంటుంది శ్రీమన్నారాయణకి ఓ విషయం.

ముఖేష్ పాటలంటే అతనికెంత పిచ్చంటే– పెళ్ళిలో అలకపాన్పు మీద ముఖేష్ పాటల కౌసెట్స్‌తో వున్న టేప్‌రికార్డర్ అడిగాడు త్రినేశ్వరికి వొళ్ళు మండి పోయింది ఇంట్లో ఏ చిన్న గొడవ జరిగినా అది గుర్తుచేసి దెప్పుతుంది–

'ఏంటోయ్ తీరిగ్గా కూనిరాగాలు తీస్తూ కూర్చున్నావు?" అదే హోటల్‌కి టిఫిన్ కొచ్చిన శ్రీమన్నారాయణ సహోద్యోగి సుబ్బారావు పలక రించాడు

బదులుగా మందహాసం చేసాడు శ్రీమన్నారాయణ

పిచ్చాపాటిలో పడ్డారిద్దరూ

గోదావరి వరదల దగ్గర్నుంచి గూర్ఖాలాండ్ వుద్యమం వరకూ చాలా సీరియస్‌గా మాట్లాడేసు కున్నారు

అప్పుడు అన్నాడు సుబ్బారావు రాత్రి ఓ చెత్త సిన్మాకెళ్ళాను' తల వాచి పోయిందనుకో– మా ఆవిడ రాజ్‌కపూర్, రాజ్‌కపూర్ అంటే తీసుకెళ్ళాను చెత్త!"

"ఏం సిన్మా ఏమిటి?'

చాలా మామూలుగా అడిగిన శ్రీమన్నారాయణ సుబ్బారావు చెప్పిన సిన్మా పేరు విని వులిక్కి పడ్డాడు

"ఏమిటి?" నమ్మలేక రెట్టించాడు

'అవును – మేరానామ్ జోకర్ కెళ్ళాను'

'మేరానామ్ జోకర్' గొణుక్కున్నాడు శ్రీమన్నారాయణ

"ఎందులో?'

చిత్ర మందిర్‌లో' చెప్పేసి, ఆఫీసు కెళ్ళి పోయాడు సుబ్బారావు

శ్రీమన్నారాయణ కళ్ళముందు రంగులరాట్నంలా 'మేరానామ్ జోకర్' సిన్మారీళ్ళు గిర్రున తిరిగాయి

అద్భుత మైన ప్రేమకథ –'

హృదయాలని కదిలించి, నయనాల్లో జలధారలు ప్రవహింప జేసే క్లాసిక్ ట్రాజెడీ'

కామెడి, ట్రాజడి రెండు సమపాళ్ళల్లో వున్న చక్కటి చిత్రం'

నవ్వు ఎంత తెప్పించాడో, రాజ్‌కపూర్ అంతకంటె ఎక్కువగా ఏడుపు రప్పించాడు.

కె ఎ అబ్బాస్ వ్రాసిన మాస్టర్ పీస్'

ముఖ్యంగా తనకి ప్రాణమైన ముఖేష్ పాటలు

కహతాహై జోకర్, సారాజమానా

జీనా యహా, మరనా యహా

అరే భాయ్, జరా దేఖ్ ఛలో

"జానే కహా?' గయే వొదిన్ ."

'జానేకహా " పాటని చాలా అద్భుతంగా చిత్రీకరించాడు రాజ్‌కపూర్

"నీనగరంలో ఇప్పటి వరకూ ఉదయం కూడా చీకటి రాత్రే' (అపనీ నగర్‌మే ఆజ్‌కల్ దిన్‌భీ అంధేరి రాత్‌హై) అని ఆజోకర్ బొమ్మతో అనటం, ఆ బొమ్మ చుట్టూ సాలెగూడు అల్లుకు పోయి వుండటం ఒక్కొక్క జ్ఞాపకాన్ని త్రవ్వుకుని హీరో బాధపడు తుంటే

ఉద్వేగాన్ని, ఆ దుఃఖాన్ని ఆపుకోలేక తను బిగ్గరగా ఏడ్చేసాడు హాల్లో – మొదటి సారిగా ఆసిన్మా చూసినప్పుడు

'ఏడుస్తూ వస్తాం, ఏడ్పిస్తూ వెళ్ళిపోతాం"

"జ్ఞాపకాలు నిన్ను మర్చిపోయాయి.... " పాటల్లో ఎంత అర్థం?

హిందీ పాటల్లో లాలిత్యమైన ఉదాత్తతకి ప్రతీకలు మేరానామ్ జోకర్ సిన్మా పాటలు'

ఆ సిన్మా చూసి, చాలా కాలమైంది

'ఏమైనాసరే, ఇప్పుడు తను చూడాలా చిత్రాన్ని!" దృఢనిర్ణయంతో శ్రీమన్నారాయణ మనసు బలపడింది.

"తల్లి చనిపోయి ప్రక్కన సర్కస్ గుడారంలో వుంటే, తప్పనిసరిగా ప్రేక్షకుల్ని నవ్వించాల్సి వచ్చినపుడు. .. ఓ ప్లాస్టిక్ స్ట్రా లాంటి దాంట్లో నుంచి నీళ్ళు తెప్పిస్తూ, బిగ్గరగా ఏడుస్తాడు హీరో – జనం నవ్వుతారు

ఆ సన్నివేశానికి స్పందించకుండా ఏ హృదయం వుండగలదు?'

మధ్యాహ్నం ఆఫీసుకి సెలవు పెట్టి, మ్యాట్నీకెళ్ళి పోవాలన్నంత ఉధృతమైన కోరిక కలిగింది శ్రీమన్నారాయణకి జేబులు చూసాడు.

అప్పుడు తెలిసిందతనికి – తన దగ్గర రెండు రూపాయిలు చిల్లర తప్ప మరేమి లేదు ప్రొద్దున్న ఓ సిగరెట్ ప్యాకెట్ కొనేసాడు.

కుర్చీకి వెళ్ళడానికి కూడా సరిపోవు!

బొటా బొటిగా బెంచి టిక్కెట్టుకి మాత్రమే సరిపోయే డబ్బులు'

మనసు పీకేసింది శ్రీమన్నారాయణకి "బెంచీకి వెళ్ళడమంటే. ఛీ!" అదో రకంగా అన్పించింది

బెంచి క్లాసుకి వెళ్ళి, పదమూడేళ్ళ పైగానే అవుతుంది

సుబ్బారావుని అడిగాడు 'ఓ అయిదుంటే సర్దు గురూ!"

'సారీ నారాయణ – నిల్ బాలెన్స్!" చెప్పాడు సుబ్బారావు

శ్రీమన్నారాయణ మరో ఇద్దరు ముగ్గుర్ని అడిగాడు

నెల ఆఖరిరోజు కావటంతో ఎవరూ అప్పిచ్చే స్థితిలో లేరు

అయితే శ్రీమన్నారాయణ చేసిన ఒకే ఒక్క పొరబాటు ఏమిటంటే – రూపాయి అడిగితే బావుండదని అయిదు, పది అడిగాడు

రూపాయి అడిగుంటె బహుశా అతనికి వచ్చివుండేది'

జీవితంలో అంత బాధ మరెన్నడూ అనుభవించి వుండడు శ్రీమన్నారాయణ

తను అభిమానించే చిత్రాన్ని చూడక పోవటం –పైగా ఆఖరు రోజు'

పదేళ్ళ తర్వాత వచ్చింది

ఇప్పుడు వెళ్ళిపోతే మరో పది పదిహేనేళ్ళకి గాని రాదు'

ఒక్క రూపాయి–

తనకి కావల్సింది ఒకే ఒక్క రూపాయి–

ఎలా??

ఆపిసు నుంచి పచ్చిన తర్వాత ఇల్లంతా తెగ



వెతికేసాడు – పాత దినపత్రికలు గాని, పుస్తకాలు గాని వుంటాయేమో నని.

ఊరెళ్ళే ముందే అవన్నీ అమ్మేసింది త్రినేశ్వరి.

సోపు డబ్బాలు – అన్నీ ఖాళీ!

తనకి సిన్మా యింత పిచ్చిగా ఎందుకు మారి పోయిందో అర్థం కావటం లేదు శ్రీమన్నారాయణకి.

అదో ఆనందం – జీవితాన్ని చూస్తున్న అనుభూతి కలుగుతుంది కొన్ని చిత్రాలు చూస్తుంటే.

అల్లూరి సీతారామరాజు, దేవదాసు, మల్లీశ్వరి, మిస్సమ్మ .... కొన్ని కొన్ని చిత్రాలను వదులు కోలేడు శ్రీమన్నారాయణ. ఎప్పుడొచ్చినా, ఎన్నిసార్లయినా చూస్తూనే వుంటాడు.

విషాదం.... ఆర్ద్రత.... హాస్యం.... వేటిని యిష్టపడ్తాడో, అవన్నీ వున్న చిత్రం మేరానామ్ జోకర్!

చూస్తుంటే తన చిన్న తనానే చనిపోయిన తల్లి గుర్తుకొచ్చి ఏడుపొస్తుంది.

ఏనాడో దూరమై పోయిన ప్రియురాలు .... అలా కళ్ళముందు మెదిలి, కళ్ళని నీటితడిచేత మెరిపిస్తుంది.

అలా అందులో లీనమై పోవటం శ్రీమన్నారాయణ కిష్టం!

చాలా సేపు ఆలోచించిన తర్వాత చివరికి తెగించాడు శ్రీమన్నారాయణ.

'బెంచిక్లాసులో కూర్చుని అయినా చూసెయ్యాలి!"

ఆరూపది నిమిషాలకల్లా చిత్ర మందిర్ దగ్గ రున్నాడు.

★ ★ ★ ★ ★

అప్పటికే టిక్కెట్లు యిచ్చేస్తున్నారు. జనం నెమ్మదిగా లోపలికెళ్తున్నారు.

బెంచి క్లాసు బుకింగ్ కౌంటర్ వైపు నడవ బోతుండగా, సదాశివరావుని చూసాడు శ్రీమన్నారాయణ.

చూసిన వెంటనే అతని మొహం పాలిపోయింది – పౌడరెక్కువ రాసుకొన్నట్లు తెల్లగా.

సదాశివరావు శ్రీమన్నారాయణ వుండే వీధిలోనే వుంటున్నాడు. ఎందులోనో వుద్యోగి – పెద్దమనిషి!


తనిలా బెంచిటిక్కెట్టు తియటం అతను చూస్తే, ఇంకేమన్నా వుందా? ఎంత అప్రతిష్ట!?

'సిన్మాకి వచ్చాడేమో – చచ్చానుపో!' అని శ్రీమన్నారాయణ అనుకుంటుంటే సదాశివరావు పలకరించాడు.

"హలో గుడీవినింగ్! సిన్మాకా?" నవ్వాడు సదాశివరావు.

అతని నవ్వులో అస్పష్టంగా హేళన జీర.....

"సిన్మా.... అబ్బే .... లేదు.... ఊరికే ఏం తోచక యిలా వచ్చాను. జస్ట్.... స్టిల్స్ చూద్దామని" నసిగింది శ్రీమన్నారాయణ గొంతు.



జ్యోతిర్లింగ దేవాలయము

త్రయంబకేశ్వర్

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా నాసిక్ నుంచి 30 కి. మీ దూరంలో గల త్రయంబకేశ్వర్ భారతదేశ పుణ్యక్షేత్రములలో పవిత్రమైన ఇది యొక క్షేత్రము ఇచ్చటనే గోదావరి పుట్టినది. భారతదేశ ద్వాదశ జ్యోతిర్లింగములలోని శ్రీ త్రయంబకేశ్వర జ్యోతిర్లింగము ఇచ్చట కలదు ఈ పుణ్యక్షేత్రము చుట్టూ పర్వతముల సమూహము కలదు

గోదావరి పుట్టుక

ద్వీపకల్ప నదులలో ఒకటి అయిన గోదావరి పడమటి కనుమల యందు పుట్టి తూర్పుగా ప్రవహించి బంగాళాఖాతములో కలియుచున్నది గోదావరి దక్షిణ భారతదేశంలోని నదులలో కెల్ల మిక్కిలి పొడవైనది దీని పొడవు 14065 కి మీ గోదావరి ఉపనదులలో వార్ధా, ప్రాణహిత, శబరి, ఇంద్రావతి, వైన్‌గంగ, మంజీర ముఖ్యమైనవి



గుడిలోని జ్యోతిర్లింగము

ఇచ్చట గోదావరి బ్రహ్మగిరి కొండలు యందు పుట్టినది దాదాపు క్రింది నించి బ్రహ్మగిరికి 500 మెట్లు ఉన్నవి గౌతమ మహర్షి ఘోరతపస్సు ఇచ్చటనే చేసినాడు తపస్సుకు శివుడుప్రత్యక్షమైనాడు గౌతముడు తపస్సు వల్ల శివునిచే గోదావరి అయినది గుప్త గోదావరి ఇచ్చటగుప్తంగా వుండి సన్నటి ధారచే ప్రవహించుచున్నది దాదాపు కొండ ఎత్తు 1500 అడుగులు వుంటుంది. ప్రకృతి కొండ చుట్టూ ఆకర్షనీయంగా, ఆహ్లాదంగా చూడ ముచ్చటగా వుంటుంది ఇచ్చట నీరు తీయగా వుంటుంది

శ్రీ త్రయంబకేశ్వర జ్యోతిర్లింగము

ఈ జ్యోతిర్లింగ మందిరము పురాతనమైన శిల్పకళతో శోభాయమానంగా ఉంటుంది ప్రతి దినము భక్తజనసందోహము వారానికి ఒకసారి దేవుణ్ని ప్రత్యేకంగా అలంకరించుతారు ఇచ్చటనే సమీపంలో మరియొక శివుని మందిరము ఉన్నది. ఇది అంతయు శివక్షేత్రము. సమీపంలో 200 మెట్లు గల చిన్నకొండ కలదు దీనిని శ్రీధత్ మందిరము అందురు కొండ మీదనే ప్రసిద్ధి చెందిన శ్రీ నీలాంభిదేవి మందిరము కలదు ఇది ముఖ్యమైన టూరిష్ట్ కేంద్రాలలో ఒకటి భక్తులకు ప్రభుత్వ, ప్రవేట్ సంస్థల లాడ్జింగ్‌లు కలవు నాసిక్ నుంచి ప్రతిదినము గంట గంటకు ప్రత్యేక బస్సులు కలవు

ఫోటోలు, వ్యాసం :
ఆలమూరి త్రివిక్రమరావు

అందమైన ముసుగు

"ఐసి!" స్టైయిల్‌గా సిగరెట్ వెలిగించుకొంటూ అన్నాడు సదాశివరావు.

'పీడా త్వరగా వదిలితే, బావుణ్ణనిపించింది శ్రీమన్నారాయణకి

మరి మీరు . ..?" అన్నాడు శ్రీమన్నారాయణ నోరు పెగల్చుకొని

"ఓ మిత్రుడి గురించి ఎదురు చూస్తున్నాను" చెప్పాడు సదాశివరావు

ఇద్దరూ బాతాఖానీలో కాలాన్ని ఖూనీ చెయ్య సాగారు

"రండి, టీ తీసుకొందాం" అన్నాడు శ్రీమన్నారాయణ మనసులో మొహమాట పడుతూనే, మర్యాదకి బావుండదని

చిత్రమందిర్ క్యాంటీన్‌లో చెరొప్లేట్ అరటి కాయ బజ్జీలు తిని, టీ త్రాగారు.

బిల్లు చెల్లించడానికి ఇద్దరూ పోటీ పడ్డారు– మర్యాదకి నేనంటే నేనని

చివరికి సదాశివరావు నెగ్గి, బిల్లు చెల్లించాడు

శ్రీమన్నారాయణ దారుణమైన నిస్సహాయ స్థితిలో వున్నాడు– అవతల సినిమా ప్రారంభమై పోయింది

సదాశివరావు పక్కనుండగా, తను బెంచి కెళ్ళలేడు! "వీడి ఫ్రెండ్ గురించి వీడి వెయిటింగ్ తగలడ!" కసిదీరా తిట్టుకున్నా, మనసుకి తృప్తి కలగలేదు

నేను వెళ్తానిక మరింటికి ' పదినిమిషాల తర్వాత సదాశివరావుని వదల్చుకుని, యింటి మొహం పట్టాడు శ్రీమన్నారాయణ.

సదాశివరావు అలాగే వుండిపోయాడు

"వెధవ! ఆ సదాశివరావుగాడు కన్పడక పోతే, తను హాయిగా సినిమా చూసేవాడు

ఏనాడు బాల్కనీకి తప్ప, మరో క్లాసుకి వెళ్ళని తనని బెంచిక్లాసులో ఎవరైనా చూసారంటే ఎంత నామోషి?

ఈ అభిమానానికి ఎందుకింత మొహమాటం?! మధ్య తరగతి మర్యాద – మొహమాటం – అభిమానం వీటన్నింటి బురఖా వెనకా తన కోర్కెని సమాధి చేసుకొన్నాడు!" అనుకునే సరికి భరించలేని బాధ శ్రీమన్నారాయణలో

తన కిష్టమైన సినిమాని లోక్లాస్ టికెట్‌లో చూడటానికి అడ్డు పడే ఆత్మాభిమానాన్ని అతను తల్చుకుని బాధపడుతున్న వేళ–

సరిగ్గా అదే సమయానికి –

"వెధవ! సమయానికి సైంధవుడిలా తగిలాడు. ఎప్పట్నుంచో చూద్దామనుకొని చివరకీనాడు బొటాబొటీగా బెంచీకి డబ్బు లేసుకొని వస్తే, అవి కాస్తా మర్యాదకి బిల్లుకి అర్పణం అయి పోయాయి!" తిట్టుకుంటున్నాడు సదాశివరావు □

సీరియల్

ఒకటి ఒకటీ మూడు

తేజోవతి



(గత సంచిక తరువాయి)

"అన్నయ్యా! నాకి పెళ్ళొద్దు"

ఇంట్లో పెద్ద బాంబ్ షెల్ పడ్డట్టు అదిరి పడ్డాడు రంగారావు పక్కింట్లో అరువు తెచ్చుకుని చదువుతున్న తెలుగు పేపరు పక్కకుపెట్టి,

"ఏమిటీ?!" అన్నాడు ఆశ్చర్యంగా

రేపటినుండి పన్లోకి రావద్దని వాళ్ళ షాపు వోనరు అన్నా బహుశా అంత వులిక్కిపడివుండేవాడు కాదేమో అతడు

చేటలో బియ్యం పోసుకుని గుమ్మం దగ్గరగా కూర్చుని ఏరుతున్న సీత తలఎత్తకుండానే మళ్ళీ అన్నది నిదానంగా

"నాకి పెళ్ళి వద్దు నేను చేసుకోను" అని.

ఈసారి తన చెవుల్లో దోషం ఏం లేదని, తను విన్నది కరక్టే అని తోచాక, స్ప్రింగ్ యాక్షనులా ఛివాలున లేచి కూర్చున్నాడు రంగారావు తాతలనాటి పాత పడక్కుర్చీలో

తను చూస్తున్నది తన చెల్లెలు సీతనేనా అనే అనుమానం కలిగినట్లు వెర్రిగా చూస్తున్నాడు

సీత అంటే సాక్షాత్తూ సీతమ్మ వారంతటి సాధువని అతడి వుద్దేశం

ఆ రామాయణంలో సీతమ్మ అయినా రాముడు అడవికి తనతో తీసుకు వెళ్ళనన్నప్పుడు, లక్ష్మణుడు మాయ లేడి 'రామా' అని అరిచినప్పుడు తనను వదిలి వెళ్ళనన్నప్పుడు పరుషంగా మాట్లాడిందిట

కానీ తన చెల్లెలు సీత మాత్రం ఏనాడూ పరుషంగా మాట్లాడ్డంకానీ, తన కెదురు చెప్పటంగానీ యింతదాకా జరగలేదు

వంటింట్లో కుంపటి విసురుతున్న వాళ్ళ వదిన లేచి వచ్చి గుమ్మం దగ్గర నిలబడింది చోద్యం చూస్తున్నట్లు కళ్ళు వెడల్పు చేసుకుని

"ఏమిటి పెళ్ళొద్దా? . నీకు మతిపోయిందా? అన్నాడు అప్పటికి ఎలాగో మాట పెగుల్చుకుని

"మతి పోలేదు మతుండే మాట్లాడుతున్నాను నేనీ పెళ్ళి చేసుకోను గాక చేసుకోను"

సీత స్వరంలో స్థిరత్వం వుంది.

"అదే ఎందుకు చేసుకోవూ అని అడుగుతున్నాను"

రంగారావు కంఠంలో ఆశ్చర్యానికి బదులు కోపం తొంగిచూస్తోంది

"ఆ కుర్రాడు నీకు నచ్చలేదా సీతా?" వంటింటి గుమ్మంలోంచి వాళ్ళ వదిన ప్రశ్నించింది అనునయ స్వరంతో

"కుర్రాడికేం కుర్రాడు లక్షణంగా వుంటే" వాళ్ళ అన్న మాటలకు అడ్డం వచ్చి,

అబ్బ మీరూరుకోండి మీరూ మీ కోపం మీ చెల్లెల్ని చెప్పనివ్వండి" అని సీత వైపు తిరిగి, 'ఏమ్మా ఆ రోజడిగితే నచ్చాడని తలూపావుగా." అని అడిగింది

"లేక అతడి బ్యాంకి వుద్యోగం నచ్చలేదా?"

మళ్ళీ రంగారావు ప్రశ్న

అదేంకాదు అత డడిగిన పదివేల కట్నం నచ్చలేదు దానికోసం వున్న యీ జానెడిల్లూ మీరు అమ్మడం నచ్చలేదు అందుకే యీ పెళ్ళి చేసుకోనంటున్నాను

తొణుకూ బెణుకూ లేకుండా చెప్పింది సీత

పడక్కుర్చీలో నిటారుగా కూర్చున్నవాడు వెనక్కి వాలిపొయ్యాడు రంగారావు ఒక్కసారి తేలిగ్గా వూపిరి పీల్చుకుని,

అమ్మయ్యా యింతేనా యింకా 'ఎవడ్నో ప్రేమించాను', 'ఆ కొండమీద కోతినే పట్టుకురా' అంటావేమోనని హడలుకు చచ్చాను' అన్నాడు.

అతడు తన మాటల్ని యింకా సీరియస్‌గా తీసుకోటం లేదని గ్రహించిన సీతకు కోపం వచ్చింది మొఖం ఎర్రగా కూడా అయింది

నేను నిజంగానే చెబుతున్నాను అన్నయ్యా" అంది

ఎర్రబడ్డ చెల్లెలి మొఖాన్ని క్షణం పాటు పరికించి చూచి,

అయితే ఏం చేద్దామంటావు? అని అడిగాడు

అన్నయ్యా అలా అనడంతో ధైర్యం వచ్చింది కాబోలు తలెత్తి సూటిగా చూస్తూ చెప్పింది సీత

"ఇంత కట్నం మేమిచ్చుకోలేం మావల్ల కాదని చెప్పి వాళ్ళను ఒప్పించనైనా వొప్పించు లేదా మా తరం కాదు వేరే పిల్లను చూసుకోండని ఖచ్చితంగా చెప్పెరా

చూడమ్మ సీతా వాళ్ళకు వేరే పిల్ల దొరకడం కష్టమేమి కాదు మనం అంతమాట అంగనే తెగలా తన్నుకు పోవడానికి చాలామందే సిద్ధంగా

జరిగిన కథ-2 : డా సుధాపరిమళ దగ్గర నర్సుగా పనిచేస్తుంటుంది లక్ష్మి సుధా స్నేహితుడు డా శ్యామసుందర్ సరదాగా గడుపుదామని అక్కడికి వస్తాడు అతడు లక్ష్మిని చూసి 'సీతా' అని పిలుస్తాడు తన పేరు సీత కాదని చెబుతుంది లక్ష్మి తనకు ఎవరూ లేని లక్ష్మి డా సుధ ఇంట్లోనే వుంటుంది ఆ ఇంట్లో పనులన్నీ ఆమే చేస్తుంటుంది డా సుధకు ఇంకా పెళ్ళికాలేదు శ్యామసుందర్‌గారి మొదటి భార్య ఆత్మహత్య చేసుకుంటుంది రెండవ భార్య లేచిపోతుంది డా సుధను ఒప్పించి లక్ష్మిని తన నర్సింగ్‌హోమ్‌లో రెండు నెలలపాటు నర్సుగా పనిచేయడానికై తీసుకువెళ్తాడు డా శ్యామసుందర్

వుంటారు .

కానీ మన మాటే ఆలోచించు .. బ్యాంకి వుద్యోగస్థు డతడు. పర్మనెంటు వుద్యోగం నాలాంటి గుడ్డల కొట్టు గుమాస్తా వుద్యోగం కాదు ఎప్పుడు పడితే అప్పుడు తీసెయ్యడానికి. పైగా కుర్రాడు కష్టం సుఖం తెల్సిన వ్యక్తిలా వున్నాడు.

నువు పెద్దగా చదువుకోకపోయినా యీమాత్రం కట్నానికి వాళ్ళు వొప్పుకోడం నిజంగా అది నీ అదృష్టమమ్మా

పైగా కుదిరిన సంబంధం. యిది కాలదన్నుకున్నా నీ కింతకంటే తక్కువ కట్నంలో వచ్చేవాళ్ళు దొరకరు సీతా.

నామాట విను . యిప్పటికే నీకు చాలా అన్యాయం జరిగిపోయింది. అమ్మా నాన్న మంచంలో వుండడంతో నిన్ను చదువు మాన్పించి నీకు ద్రోహం చేశానమ్మా .

ఇప్పటికయినా డబ్బుకు వెనుకాడకుండా నిన్నో మంచి యింట్లో పడేస్తున్నానంటే నాకు చాలా తృప్తిగా వుంది సీతా "

రంగారావు గొంతు గద్గదం అయింది

కళ్ళు చెమర్చాయి కూడా .

సీత మాత్రం తారాజువ్వలా లేచింది ఆ మాటలకు



అన్యాయం ఏమిటి అన్యాయం! నాన్నకు పక్షవాతం వచ్చి మంచంలో పడగానే నువ్వు మాత్రం ఎస్సెల్సీతో చదువు ఆపేసి దొరికిన వుద్యోగంలో చేరి యిల్లు గడపలేదా

వాళ్ళు నీ కెంతో నాకూ అంతే . నువ్వు పెద్దవాడివి, మగపిల్లాడివి కాబట్టి సంపాదించి పోషించావు నేను ఆడపిల్లను కాబట్టి యింట్లో వుండి వాళ్ళకు పుపచర్యలు చేశాను

అంతేగానీ యిందులో అన్యాయ మేముంది

ఒకటి ఒకటి మూడు

ఆడపిల్లనయినంత మాత్రాన నాకు బాధ్యత వుండదేమిటి?'

రంగారావు చిత్రంగా చూస్తున్నాడు సీత వైపు

ఎప్పుడూ ఏ అంట్లు తోముతూనో, గుడ్డలుతుకుతూనో పని చెయ్యడం తప్ప పెదవి విప్పి పలుకడం ఎరగని తన చిన్ని చెల్లెలు బుర్రలో, యిన్ని ఆలోచనలు, యింత తర్కం వుందంటే నమ్మ బుద్ధి కావటం లేదతడికి.

"నీకు బాధ్యత వుండదని కాదమ్మా చూడు, నువ్వే చెల్లెలు కాకుండా తమ్ముడివైతే వాడికి యీ యిల్లు అమ్మేసయినా పెద్ద చదువులు చెప్పించేవాడ్ని కానీ వాడయినా బాగుపడాలని కోరుకునేవాడ్ని కాదా చెప్పు సీతా'

'అవును తమ్ముడికి నువ్వు యిల్లు అమ్మి చదువు చెప్పించినా అర్థం వుంది

వాడికి యీ యింట్లో భాగం వుండేది పైగా చదువుకుని మంచి వుద్యోగం చేసి సంపాదించి పెట్టేవాడు నీకు'

రోషంగా అన్నది సీత

ఫక్కున నవ్వాడు రంగారావు

ఉక్రోషంగాచూసింది సీత

'ఏం లేదు నువ్వు తమ్ముడైతే సంపాదించి పెట్టేవాడంటుంటే నవ్వొచ్చింది

ఈ రోజుల్లో వుద్యోగం వచ్చి సంపాదన సంసారం ఏర్పడ్డాక తో బుట్టువుల్ని గురించి పట్టించుకునేవాళ్ళెవరమ్మా

ఇంకా ఆడపిల్లవు కనుక అభిమానంగా అంత మాటయినా అన్నావు. చాలా సంతోషం

' పోనీ మగ పిల్లాడికి హక్కున్నదని అన్నదానవు నాతో బాటు వాళ్ళ కడుపున పుట్టిన దానివి నీకు మాత్రం హక్కు లేకుండా పోయిందా సీతా. ఆడపిల్లకు పెళ్ళి చేసి ఏ లోటూ రాకుండా అత్తవారింటికి పంపడం కన్నవారి బాధ్యత

నా బాధ్యత నేను తీర్చుకుంటున్నాను. యింక ఏ సందేహాలు పెట్టుకోకు సీతా"

'నా సంగతి సరే అన్నయ్యా యీ యిల్లు కూడా పోతే ఎక్కడుండాలనుకుంటున్నావ్ యిప్పటికే చాలీ చాలకుండా బతుకుతున్నాం. యిక నెల నెల అద్దె కట్టాలంటే ఎలా గడుపుతావో ఆలోచించావా?"

"ఈ దేశంలో అందరూ సొంత యిళ్ళున్నవాళ్ళే లేరు. అప్పుడు నేనూ వాళ్ళలో ఒకడి నవుతాను, సరేనా

పైగా యీమాత్రం వుద్యోగం కూడా లేకుండా వున్న వాళ్ళు ఎందరో. .. వాళ్ళతో పోల్చుకుంటే నేనుచాలా అదృష్టవంతుడ్ని"



అలా అంటుంటే అతడి స్వరం బొంగురు పోయింది.

సీత కళ్ళలో నీళ్ళు తిరిగినయి. ఈ అన్నయ్యకు ఎలా నచ్చచెప్పడం...

సీత కళ్ళలో తడి చూసి,

"ఛా! తప్పు సీతా. పెళ్ళి కూతురు కంట తడి పెట్టకూడదట. లే కళ్ళు తుడుచుకో...." అని-

వంటింటి గుమ్మం ముందు కూర్చుని కూర తరుగుతున్న భార్యతో,

"అన్నట్టు జానకి మర్చిపొయ్యాను ... మా పద్మావతత్తయ్య చెప్పింది నీతో చెప్పమని.....

ఈ పదిహేను రోజులూ దానికి బాగా నెయ్యి వేసిపెట్టమంది. బాగా పాలూ పండ్లూ కూడా పెట్టాలిట, పెళ్ళి కూతురు మిసమిసలాడుతూ వుండాలిట" అన్నాడు

'అవును సుమండీ మర్చేపొయ్యాను. రేపటినుండీ కాసిని పాలు ఎక్కువ పోయించుకుని " అని వదినగారు అంటుంటే సీత కల్పించుకుని,

వదినా నువ్వయినా చెప్పవే అన్నయ్యకు?" అన్నది.

జానకి సూటిగా చూసింది మరదలు వైపు..

ఏం చెప్పమంటావు మీ అన్నయ్యకు ..

పెళ్ళిడు కొచ్చిన ఆడపిల్లకు పెళ్ళి లేకపోతే పోయింది మనం మనిల్లు, మన పిల్లలు చల్లగా వుంటే చాల్లే .. అని చెప్పనా లేక ఆ పిల్లకు పెళ్ళిందుకండీ. ఆ పిల్లను పంపించేస్తే మనింట్లో మోపెడు గుడ్డలు ఎవరు వుతుకుతారండి అంట్లూ పాచి చేసే వాళ్ళెవరు .. అని చెప్పనా..

ఏం చెప్పమంటావు చెప్పు సీతా.."

జానకి నిలేసినట్టుగా చూసింది సీతను.

ఆ చూపులో . నువ్వు నన్నింతేనా అర్థం చేసుకున్నావ్ అన్న ధిక్కారం వుంది. మరదలి అమాయకత్వానికి మందలింపూ వుంది. ...పైగా,

'నా అన్నయ్య కూడా యిలాగే అనుకొనివుంటే నేను యీ యింటికి కోడలెయ్యేదాన్నా నేను యింటికి వచ్చింది మొదలు సొంత తో బుట్టువులా చూస్తున్నావు నువ్వు ఇళ్ళూ వాకిళ్ళూ పొలం పుట్రా యివి యివ్వాళుంటయి రేపు పోతయి.. కలకాలం వుండేది అభిమానం, ఆప్యాయత సీతా.... నువ్వు మా గురించి దిగులు పెట్టుకోకు ..

నువ్వు ఒకింటిదానివై సంతోషంగా వుంటే చాలు మాకు" అన్నది.

చిన్నగా నవ్వాడు రంగారావు

చూశావా-సీతా నా అంతటి అదృష్టవంతుడు లేడంటే నువ్వు నమ్మలేదు యిందాక

అర్థం చేసుకోగల భార్య, అభిమానం చూపించే చెల్లెలు యింతకు మించిన అదృష్టం ఏముంటుంది చెప్పు నువ్వు ఎలాంటి ఆలోచనలు పెట్టుకోకుండా యీ నాల్గు రోజులు హాయిగావుండు ." అంటూనే లేచి,

"జానీ . నా కాసిని కాఫీ యివ్వు... అలా షావుకారుగారి యింటి దాకా వెళ్ళొస్తాను. ఆఁ. అన్నట్టు దానిచేత పెద్ద పన్ను కూడా చేయించకు... కావాలంటే పెళ్ళి పన్నకు మా అత్తయ్య వస్తానన్నది' అన్నాడు చొక్కా తొడుక్కుంటూ

అన్నయ్య తన మాట పట్టించుకోక పోవడంతో ఏరుతున్న బియ్యం చేటను అక్కడే పడేసి విసురుగా లేచింది సీత.

"పక్కింటి కెళ్ళి పూలు కోసుకొస్తాను" అంటూ విసవిసా వెళ్ళిపోయింది....

"పిచ్చిపిల్ల..... మనం ఏమవుతామోనన్న దిగులు తప్ప ... యీ పెళ్ళి తప్పిపోతే తన గతి ఏమిటన్న తలంపు లేదు."


ఏరిన బియ్యం కొలుస్తూ అన్నది జానకి .

"దానిది సున్నితమైన మనసు. మన యిబ్బంది లేమి దానితో అనకు జానీ. మనసు కష్టపెట్టుకుంటుంది.... ఈ ఒక్క పిల్లకూ ఏ లోటూ రాకుండా చేసి పంపిస్తే తర్వాత మన తంటాలు మనం పడచ్చు"

చొక్కా తొడుక్కుని జానకి యిచ్చిన కాఫీ తాగి బయట కెళ్ళి పొయ్యాడు రంగారావు.

* * * * *

ఆ రాత్రి సీత పడుకున్నదన్న మాటేగాని నిద్ర పట్టలేదు. ఈరోజే ఏమిటి గత



ఇదిగో వచ్చింది
8 అవర్స్
ఇక మీద దోమలకు
ప్రతి నిత్యం జాగరణే
8 అవర్స్
వంటిపై రాసుకునే
దోమల నివారక
స్టిక్
8 HOURS
MOSQUITO REPELLENT STICK
WOCKHARDT
Excellence through commitment

ఒకటి ఒకటి మూడు

నాలుగయిదు రోజులుగా అలాగే వుంది ఆ అమ్మాయి పరిస్థితి

పెళ్ళి చూపులప్పుడు యింత కట్నం అడుగుతారని కానీ, దానికి యిల్లు అమ్మాల్సి వస్తుందని కానీ ఆ అమ్మాయి అనుకోలేదు

అయితే దీన్ని ఎలా పరిష్కరించాలన్నది మాత్రం ఆ అమ్మాయికి తెలియటం లేదు

ఆలోచనలతో మాగన్నుగా నిద్ర పట్టేవేళ పక్క గదిలో నుండి వదిన గొంతు విన్పించింది

'పొద్దున షావుకారుగారి దగ్గర కెళ్ళిన పని ఏమైంది?

ఏమవుతుంది' అవసరపడి అమ్ముతున్నాం కదా పది వేలకంటే పైసా ఎక్కువివ్వ నన్నాడు పాత యిల్లు అందులో ఏముంది ఏదో నీకు సాయం చేయడానికి కొంటున్నా గానీ అన్నాడు

అయిదారు రోజుల్లో రిజిస్టరు చేసుకుంటా నన్నాడు రిజిస్టరు కాగానే ఖాళీ చెయ్యొద్దులే .. పెళ్ళయ్యేదాకా ఆ యింట్లో వుండండి తర్వాత పది పదిహేను రోజుల్లో ఖాళీ చెయ్యొచ్చు.. అన్నాడు

అదే పదివేలు అనుకున్నాను.. వెంటనే ఖాళీ చెయ్యమంటే ఎక్కడ పెళ్ళి చేస్తాం?

"కనీసం యింకో రెండు వేలయినా అడక్క పొయ్యారా మూడు గదుల యిల్లు మరి పదివే లేమిటి?

'అడిగాను అడక్కుంటా వుంటానా యిల్లు కొనడమే మెహర్బానీలా వుంది ఆయనకు మరి యింకోళ్ళెవరూ బేరం రాకపోయె ఏం చేస్తాం

అది సరే పది వేలూ కట్నానికిపోతే పెళ్ళి ఖర్చు చేతిలో అదమపక్షం నాలుగైదు వేలయినా వుండద్దా '

కావాలి నాన్న ప్రావిడెంటు ఫండులోది ఆయన జబ్బుకు పోగా ఒక రెండు వేలుందిగా అది ఓమూడు వేలు మా షావుకార్నే అడుగుతాను నెల నెలా జీతంలో బిగపట్టుకోమని

ఉన్న అప్పులు చాలు యిక అప్పు చెయ్యొద్దు కావాలంటే నా మంగళసూత్రం తాడు అమ్మేసెయ్యండి అది అదిపెడ్తే అయిపోతుంది

"నీ ఒంటిన వున్న ఆ ఒక్క నగా అమ్మేస్తే బంగారం ధర పెరిగి పోతోంది మళ్ళీ కొనలేం జానీ అది వుండనీ లోను తీసుకుంటాను '

వద్దండి యింటి అద్దె కట్టుకుని జీతంలో కూడా అప్పు కింద బిగ 'పట్టుకుంటే ఏం పెట్టుకుని తింటాం?

అన్నట్టు మన పక్క వాళ్ళ పూరిల్లు అద్దె కిస్తామన్నారు మనకు మట్టి గోడ లయితేనేం రెండు గదులు అద్దె తక్కువ అడిగి పెట్టాను పెళ్ళి అయి సీత అత్త వారింటికి వెళ్ళగానే మనం అందులోకి మారిపోదాం వాళ్ళిస్తామనిగూడా అన్నారు

ఇక అలాంటి పూరిళ్ళలో వుంటూ యీ బంగారం మెళ్ళో వుండడం కూడా క్షేమం కాదు"

సీత యిక వినలేకపోయింది

చెవులు మూసుకుని పక్కకు తిరిగి పడుకుంది తను ఏదో ఒకటి చెయ్యాలి ఏదో ఒకటి అంతే రాత్రంతా ఆలోచిస్తూనే వుంది సీత

* * * * * * * * * * *

ప్రసాద్‌గారు మీరేనా?

ఎస్ బి కౌంటరులో కూర్చున్న అతడి దగ్గరకు వెళ్ళి స్నేహితురాలు విశాల అడుగుతుంటే యిలా వచ్చింది తనేనా అన్న ఆశ్చర్యం కలిగింది

తనకు యింత తెగింపు, సాహసం వుండడం తనకే వింతగా వుంది

నిజానికి రాత్రి అన్నా వదినల సంభాషణ విన్నాక సీతకు నిద్ర పట్టలేదు

రాత్రంతా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది పొద్దున్నే యిక పెళ్ళి ప్రస్తావన ఏమి తేకుండా మామూలుగా తన పన్లు చేసుకుంది

రంగారావు కొట్టుకు బయలు దేరుతుండగా వచ్చి, "అన్నయ్యా తెనాలి వెళ్ళొస్తాను విశాలను చూడాలని వుంది" అంది

విశాల, సీత యిద్దరూ ఎనిమిదో తరగతి దాకా కలిసి చదువుకున్నారు సీత తల్లి ఆరోగ్యం చెడిపోవడంతో చదువు మానేస్తే విశాల బి. ఏ చదివి వుద్యోగం చేస్తోంది

ఇప్పుడెందుకమ్మా విశాల దగ్గరకు అన్నాడు రంగారావు

'విశాలను చూడాలని వుంది పైగా బాడీలవీ కూడా కొనుక్కోవాలనుకుంటున్నాను ఒక యాభయి రూపాయలుంటే కూడా యివ్వు' అన్నది

'ఇప్పుడు ఒక్క దానివి ఎందుకు సీతా అంతగా కొనుక్కోవాలంటే మనం బట్టలు కొనడానికి వెళ్ళినప్పుడు అప్పుడు తీసుకోవచ్చులే ' అని అడ్డు చెప్పింది వదిన


'పోన్లే జానీ వెళ్ళనీ విశాల దగ్గర ఓ పూట వుండి రావాలని వుందేమో పాపం


ఎక్కడి కన్నా వెళ్ళాలన్నా వుండాలన్నా స్వతంత్రం యిప్పుడేగదా తర్వాత వాళ్ళాయన వెళ్ళనిస్తాడో వెళ్ళనివ్వడో ఒకపూట వుండిరానీ ' అంటూనే-

'వెళ్ళిందానివి ప్రసాద్‌ను గూడా చూసొస్తా వేమిటి? పెళ్ళి చూపుల్లో తలెత్తి సరిగ్గా అతడ్ని చూడనే లేదు నువ్వు ' నవ్వుతూ తమాషాగా అన్నాడు అన్నయ్య

'ఛో అన్నయ్యా నువ్వెప్పుడూ యింతే నాకాయన అడ్రసు కూడా తెలియదు'

'అడ్రసు తెలియదా' ఫలానా బ్యాంకి ప్రసాద్‌రావు అంటే బాంకిలో







కోటయ్య అనుభవం-
ఆతని నోటనే విందాం
కోటయ్యా సూరయ్యా ఇరుగు పొరుగు ఊళ్ళ రైతులు. ఎన్నాళ్లనుంచో మిత్రులు. ఒకసారి అనుకోకుండా కలిశారు...
అరె, కోటయ్యా నువ్వా!
ఏరోయ్ సూరి, ఎలాగున్నావ్!
బాగానే ఉన్నాలే. నీ ఎడ్ల గురించి రామన్న చెప్పాడు. చాలా బాధైందనుకో!
ఏంజేస్తాం... దేవుడలా పెట్టాడు.
కోటయ్య ఎడ్లు మేస్తుంటాయి. ఉన్నట్టుండి చెవులు దద్దరిల్లే శబ్దం... రాళ్లూ మట్టీ దొర్లివస్తాయి. గాభరా పడ్డ కోటయ్య ఎడ్లను కాపాడుకునే ప్రయత్నంలో...
భగవంతుడా .. నా ఎడ్లను కాపాడు తండ్రీ!
ఎంత ఘోరం! ఇపుడెట్టా గడుపుతున్నావ్ మరి?
అదృష్టం కొద్దీ న్యూ ఇండియా వాళ్లతో పశువుల భీమా చేయించుంచా. లేకుంటే మునిగిపోయుండేవాణ్ణి
... కిందటి సంతలో రెండు కొత్తెడ్లు కూడా కొన్నా!
అబ్బో! అంత డబ్బు కూడబెట్టావా!
డబ్బెక్కడ కూడబెట్టాను! పశువుల భీమా చేయించానని చెప్పాగా!
పశువుల భీమా, పశువుల భీమా అంటున్నావు. అదేమిటీ!
పశువుల భీమా అంటే... ప్రమాదంలోనో రోగంతోనో నీ పశువులు చచ్చిపోయాయంటే న్యూ ఇండియా వాళ్లు నీ నష్టానికి డబ్బు కట్టేస్తారు.
ఊటినే డబ్బిచ్చేస్తారా?
ఊహుఁ. ఏడాదికింత అని మనం కాస్త డబ్బు కట్టాలి. మన పశువు 100 రూపాయల్లనుకో, మహా అంటే 4 రూపాయలు చాలు!
అలాగా! ఈ సంగతి నాకు తెలీదే!
ఇప్పుడు తెల్సింది కదా! నష్టాలు వచ్చినప్పుడు భీమాయే మనకు ఆధారం!
SAA/NIA/2802/TL

ఒకటి ఒకటి మూడు

ఎవరైనా చెబ్తారు

ఇప్పుడు అడ్రసు చెప్పాను గదా వెళ్ళి చూసొస్తావేమిటి

అని చెల్లెలితో పరాచికాలాడుతూ భార్య వైపు తిరిగి,

'చూడు మా సీతకు కాబోయే ఆయన్ను చూడాలని 'ఎంత తహతహో నూవ్వూ వున్నావు ఎందుకూ? పెళ్ళి కాకముందు మి యింటి దగ్గర కెళ్ళి కొట్టు దగ్గర ఎంత కాపలా వేసుకుని కూర్చున్నా ఒక్క సారి తలుపు సందుల్లో నుంచైనా చూడలేదు' అన్నాడు

'చాల్లెండి మిరూ మి పరాచికాలు సీత పెళ్ళి చూపుల నాడే తల కూడా ఎత్తి చూడలేదు కానీ బాంకికి వెళ్తుందట!

అసలు రేపు పెళ్ళినాడు మరి తల భూమిలోకి వంచుకోకుండా నేనొక పిల్లను పెట్టాలి సీత తలను కాస్త ఎత్తిపట్టుకోడానికి ' అన్నది వదిన

అది తల్చుకున్న సీతకు చిన్నగా నవ్వొచ్చింది

వదిన అలా అన్న రెండు గంటల వ్యవధిలో తను విశాలను తీసుకుని అతడి బ్యాంకికి రావడమే కాదు అతడితో మాట్లాడాలని కబురు చేసిందంటే అసలు ఎవ్వరూ నమ్మరేమో అనుకుంది

ఏయ్ ఏమిటా నవ్వు నీలో నువ్వు అదుగో వాళ్ళ ఆపీసరును పర్మిషను అడిగి అతడు వస్తున్నాడు ఏం మాట్లాడతావో మాట్లాడు నాకు యిప్పటికే లేటయింది యింకా వుంటే మా బాస్ అగ్గి బుగ్గి అయిపోతాడు అన్నది విశాల

విశాల అలా అంటుండగానే వచ్చాడు ప్రసాద్

'ఇదుగోండి సీత మితో మాట్లాడాలిట సీతా కావాలంటే నారూమ్‌కి వెళ్ళండి ఇదుగో తాళం.చెవులు పనికాగానే వూరికి చెక్కొయ్యకు .నే వచ్చేస్తా త్వరగానే ఇద్దరం సినిమా కెళ్దాం అంటూనే ప్రసాద్ వైపు తిరిగి,


వస్తా ప్రసాద్ గారూ ఇప్పటికే మాబాసేశ్వరుడు నిప్పులు తొక్కిన కోతిలా ఎగురు తుంటాడు వెళ్ళాలి అంటూ వెళ్ళి పోయింది విశాల హడావుడిగా

ఆ అమ్మాయి వెళ్ళి పొయ్యాక తాపీగా చూశాడు ప్రసాద్ సీత వైపు

ఆ చూపులో ఆశ్చర్యం నేను కలగనటం లేదు కదా అన్న విభ్రాంతి చూసి సిగ్గుతో తల వంచుకుంది సీత

"మితో మాట్లాడాలని నసిగినట్లుగా అన్నది

'అదే చెప్పింది మి ఫ్రెండ్ రా అలా వెళ్ళి కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం



హోటలుకా వద్దులెండి

. ఏం భయమెందుకు నేనున్నానుగా అయినా రోడ్డు మిద మాట్లాడుకోలేముగా అంటూనే హోటలు వైపు నడక సాగించాడు ప్రసాద్

హోటల్లో ఫామిలీ రూమ్‌కు వెళ్ళినా క్రిక్కిరిసి వుంది ఆ పామిలీ రూమ్ చాలా చిన్నది దాంట్లో పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులు వెయిటర్ల చప్పుళ్ళు

సీత అసలు ఏమి మాట్లాడలేక పోవడమే కాదు భయంతో ముడుక్కుపోయి కూచుంది

అలా కూర్చున్న ఆ అమ్మాయి వైపు వింతగా చూస్తున్న జనాన్ని చూస్తుంటే మాటే పెగల్లేదు సీతకు

"ఏమి తీసుకుంటావ్ ఇడ్లీ, దోసె, వడ, మసాల దోసె ఏం ఆర్డరిమ్మంటావ్?

ఏ ఏమి వద్దు

నువ్విలా అన్నిటికీ నత్తి నత్తిగా సమాధానం చెబుతుంటే నువ్వొచ్చిన ఆనందమె మిగలదు నాకు నవ్వుతూనే మందలింపుగా అన్నాడు

సీత జవాబు చెప్పలేదు

'సరే పెళ్ళయ్యాక నీ యిష్టం పెళ్ళికి ముందు నా యిష్టం మసాలా దోసె చెబుతాను సరేనా అంటూ ఆర్డరిచ్చాడు

సీత ఎక్కువగా బస్తీకి వచ్చిన పిల్లకాదు వచ్చినా యిలా హోటళ్ళలో పైగా పరాయి మగవాడితో

సీతకు తను తప్పు చేశానేమో నని భయంగా వుంది

ఏదో మాట్లాడాలన్నావుగా చెప్పు

ప్రసాద్ చాలా చనువుగా అడిగాడు

సీతకు ఆ వాతావరణమే యిబ్బందిగా వుంటే ఇలాంటి చోట తను చెప్పదల్చుకున్నది ఎలా మొదలు పెట్టాలో తోచటం లేదు

ఈ లోపల

హాయ్ ప్రసాద్ బాగున్నావా బాంకి కెళ్ళలేదా యిలా వచ్చావ్?"

సీత వులిక్కి పడి తలెత్తి చూసింది

ముప్పయి అయిదేళ్ళ వయస్సుంటుంది. ప్రక్కనే యించు మించు అదే వయసు యువతి

ప్రసాద్ సంతోషంగా ఆయన్ని పలకరించి, సీత వైపు చూపిస్తూ,

కాబోయే శ్రీమతి సీత సీతా మాపక్కింట్లో వుంటారు ఆనందరావుగారు' పరిచయం చేశాడు ప్రసాద్

సీతకు ప్రాణం బిక్క చచ్చిపోయినట్లుగా వుంది

పక్కింట్లో ఆయన అంటే వాళ్ళమ్మా వాళ్ళకు చెబుతాడేమో వాళ్ళేమనుకుంటారు?

పైగా యీ విషయం అన్నయ్యా వాళ్ళకు తెలుస్తే!

అందుకే ఆ అమ్మాయి పెదవి విప్పలేదు. ఆ వచ్చిన వాళ్ళు పక్కసీట్లోనే కూర్చోడంతో ప్రసాద్ కూడా మళ్ళీ ఏమి ప్రశ్నించలేదు.

కాఫీ తాగి బిల్లు యిచ్చేసి బయటకు వస్తూ,

"మి ఫ్రెండ్ విశాల వాళ్ళ గది ఎక్కడన్నావ్?' అని అడిగాడు


అడ్రసు చెప్పింది సీత

"అబ్బో చాలా దూరంగా ఓ పని చేదాం. నా ఫ్రెండ్ ఫోటో స్టూడియో వుంది ధగ్గర్లో యీ వేళప్పుడు ఎవ్వరూ వుండరు అక్కడ పనికుర్రాడు మాత్రమే తలుపులు తీసి పెట్టి వుంటాడు వెళ్దామా "

సీతకు ఏం చెయ్యాడానికీ తోచటం లేదు

ఇంత దూరమూ తెగించి వచ్చి యిప్పుడతనితో మాట్లాడకుండా వెళ్ళాలంటే అసలు మనసొప్పటం లేదు అందుకే మాట్లాడకుండా తలూపింది

(ఇంకావుంది)



హలో!
మీరొక్క పని చేయగలరా?
మరేంలేదు....

బాలరంజని పిల్లల పత్రికని చదవండి!

బాలరంజని పిల్లల పత్రికని చదవండి!

బాలరంజని పిల్లల పత్రికని చదవండి!

బాలరంజని పిల్లల పత్రికని చదవండి!

బాలరంజని పిల్లల పత్రికని చదవండి!

ఆ తరువాత....

మీకు మీరే చదువుతారు!

అంతేకాదు అందరినీ చదవమని చెబుతారు కూడా!!


దీని వెల కేవలం రెండు రూపాయలే!

ఇది ఆంధ్రపత్రిక ప్రచురణ!!


kasi

గోల్కొండ కోట

వాస్తుకళా వైవిధ్యానికి, వైజ్ఞానిక ప్రశస్తికి ప్రతీక



కోటలోనికి ప్రవేశద్వారం



మొండి గోడలుగా మిగిలిన వివిధ భవనములు

హైదరాబాద్ వెళ్ళిన ప్రతి యాత్రీకుడు తప్పకుండ దర్శించే వాటిలో సాటిలేని గోల్కొండ దుర్గం ఒకటి బహువిధ బురుజులు, పటిష్టమయిన సైనిక గూడులు, ఎత్తైన స్థావరాలతో 400 అ ఎత్తుగల లిగ్నైటు కొండపై నిర్మించబడిన ఈ కోట శతాబ్దాల తరబడి దక్షిణాపథంలోని మధ్యకాలీన దుర్గములకు తలమానికంగ విరాజిల్లింది మూడు ప్రాకారములతోను, 15 మీటర్ల నుండి 18 మీటర్ల ఎత్తుగల ఎనిమిది ద్వారములతోను, 87 బురుజులతోను శత్రుదుర్భేద్యంగ వాస్తు – శిల్ప కళా వైవిధ్యంతో నిర్మించబడిన ఈ దుర్గం, అలనాటి చక్రవర్తుల శాసన కాలంలో సకల సిరిసంపదలకు, శాంతి భద్రతలకు నిలయంగా ఉండి, సతతము సంగీత సాహిత్యములతో విలసిల్లుతూ, అప్రతిమాన నర్తకీమణుల కాలి అందియల ఝణం ఝణా రవములతో నలుదిశల మారు మ్రోగుచు, వజ్ర వైడూర్య గోమేధిక పుష్యరాగాది నవరత్నములను కుప్ప తెప్పలుగా ప్రపంచపు విపణి వీధులకు తరలిస్తూ, సర్వశోభాయమాన ప్రతీకగా వివిధ విదేశీ యాత్రీకులచే 'శహబాష్!' అని ప్రస్తుతింపబడి, నేడు శిథిలావస్థలో రూపుమాసి బోసిపోయి, రాకాసి గుడ్లగూబలు పైశాచిక గబ్బిలాల కరాళ ధ్వనులకు నిలయమై, గత వైభవాన్ని కడుపులో దాచుకొని మూగవేదన ననుభవిస్తూ అశ్రుజ్వలిత శోకమూర్తి వలె కనిపిస్తుంది

ఐతిహాసిక వివరాలు

దేవగిరిని పాలించిన యాదవ ప్రభువులు మొదట ఇక్కడ దుర్గాన్ని స్థాపించినట్లు తెలుస్తుంది తర్వాత ఇది కాకతీయుల అధికారంలోకి రాగా ప్రతాపరుద్రుడు ఒక గొల్లవాని సూచన ప్రకారం మట్టితో ఒక కోటను నిర్మింపచేసి 'గొల్లకొండ' అని నామకరణం చేశాడు కాలగతిలో అది 'గోల్కొండ' అయింది క్రీ శ 1363 లో కాకతీయ కృష్ణదేవుని శాసనాధికారం నుండి బహుమని వంశీయుడయిన మహమ్మద్ షా దీనిని కైవసం చేసుకున్నాడు ఆ సమయంలో గోల్కొండను 'మహమ్మద్ నగర్' అనేవారు 1512 లో తెలంగాణాకు బహుమని గవర్నరయిన కులీకుతుబ్‌షా స్వతంత్రించి గోల్కొండను తన రాజధానిగ చేసుకున్నాడు 1687 వరకు పరిపాలించిన కుతుబ్ షాహీల కాలంలో గోల్కొండ దుర్గం రాతి కట్టడాలు, బలిష్ఠమైన ద్వారాలు, బురుజులతో క్రమంగ నిర్మించబడింది చివరి రాజగు అబుల్ హసన్ తానీషా కాలంలో గోల్కొండ దుర్గాన్ని ఔరంగజేబు ఢిల్లీ సామ్రాజ్యంలో విలీనం చేశాడు 1707 లో ఔరంగజేబు మరణం తర్వాత మొగలుల సుబేదారుగా నున్న అసఫ్ ఝా (నిజామ్ – ఉల్ – ముల్క్) 1713 లో దక్కన్ స్వతంత్ర పరిపాలన ప్రకటించుకొని 1715 లో రాజదానిని హైద్రాబాద్‌కు మార్చాడు

వివిధ భవనాలు


కోట ద్వారంలో అడుగిడిన ప్రతి యాత్రీకుడు అత్యంతానుభూతితో చప్పట్లు కొడుతుంటాడు ద్వారం పైభాగం ఆర్చి నుండి విచిత్రంగా తదనుగతమయిన శబ్దజాలం వెంటనే వినిపిస్తుంది ఒకప్పుడు కొండ శిఖరాన గల రాజప్రాసాదానికి శబ్ద సంకేతాల ద్వారా వ్యక్తుల రాకను తెలియపర్చేవారు

దీనికి కుడివైపున పర్షియన్ టర్కీ విధానంలో రాజపరివార శవాల స్నానవాటిక ఉంది. కాల్చిన మట్టి గొట్టాల ద్వారా వేడి, చల్లని నీరు ఇక్కడికి ప్రవహించేది. స్నానవాటికకు పశ్చిమంగ నాగినా బాగ్ అనే ఉద్యానవనం ఉంది అబ్దుల్లా ఖాన్ అనే సేనాని స్వామి ద్రోహి అయి, ఔరంగజేబు నుంచి 'లంచం' తిని 1687 అక్టోబరు 3 తెల్లవారు ఝామున ఫతేహ్ దర్వాజా తెరిచి శత్రు సైన్యానికి దారి చూపాడు అబుల్ హసన్ కుతుబ్ షాకు విశ్వాస పాత్రుడయిన సేనాని, అబ్దుల్ రజాక్ లారి ఈ తోటలోనే ఔరంగజేబుతో పోరాడి రక్తసిక్తుడై పడిపోయాడు


అంగరక్షకుల నివాసం, అక్కన్న మాదన్నల కార్యాలయం, బావి, మూడంతస్తుల అస్లాఖానా (ఆయుధశాల), రామదాసును బంధించిన కారాగారం, అంబరుఖానా (ధాన్యపు కొట్టు), బారూద్ ఖానా (మందుగుండు సామగ్రి భద్రపరచు గది), ఇబ్రహీం కుతుబ్ షాహి మసీదు, మహంకాళి ఆలయం దర్శిస్తూ 360 మెట్లు ఎక్కితే బారాదరి (దర్బారు హాలు) వస్తుంది రామదాసు బందిఖానాలో రామదాసు మల్చిన సీతారామ లక్ష్మణ హనుమ శిల్పాలు ఇప్పటికీ చూడవచ్చును

దర్బారు హాలు

పన్నెండు ఆర్చిలతో, మూడంతస్తులతో, రాయి, ఇటుక, కర్రను ఉపయోగించి సున్నంతో నిర్మించిన



రాణివాస భవనాలు



నాటి వైభవానికి ప్రతీకగా నిల్చి ఉన్న దర్బారు హాలు

బవ్య సౌధరాజమిది దీనినే బారాదరి (బాలాహిసారు కోట) అంటారు ఇక్కడ నుండి గోషామహల్‌కు రహస్య మార్గం ఉండేది ప్రస్తుతం దానిని మూసి వేశారు మూడవ అంతస్తు పైభాగంలో ఎత్తైన పీఠం ఉంది దీనిని 'షాహ్ నాశిన్' అంటారు ఇక్కడ నుండి చుట్టూ చూస్తే భాగ్యనగర శోభ నిత్య సుందరంగా గోచరిస్తుంది ఇక్కడకు నైరుతి దిశలో రెండు కిలో మీటర్ల దూరంలో చిన్నకొండపై తారామతి, ప్రేమమతి రెండంతస్తుల భవనాలు కానవస్తాయి తారామతి తన బవనంలో పాడే గాన లహరి, బారాదరి పైనుండి తన ప్రియుడయిన అబ్దుల్లా కుతుబ్‌షా విని పరవశించే వాడట! ఇబ్రహీంబాగ్‌లో తారామతి సమాధి ఇప్పటికీ ఉంది.

కళాత్మక–వైజ్ఞానిక ప్రశస్తి

ఔరంగజేబులాంటి వీరుడ్ని ఏడు నెలలు ఎదిరించి నిల్చిన కుతుబ్‌షాహీల పరాక్రమము ఎంతటి గొప్పదో, వారి కళాత్మక – వైజ్ఞానిక దృష్టి కూడా అంత దొడ్డది పర్షియన్ చక్రాల విధానంలో అంచెలంచెలుగా నీరు ఉన్నత ప్రదేశానికి పంపి, అక్కడ నుండి వివిధ గొట్టముల ద్వారా దుర్గంలో నీరు సరఫరా చేసెడివారు

మూడు – నాలుగంతస్తుల రాణివాస బవన కుడ్యములు మణిఖచిత దర్పణములతో అలరారుతూ, పైకప్పు వివిధ లతా పల్లవ కుసుమప్రభలతో విలసిల్లేవి పన్నీటిజలం స్నానవాటికలలోనికి (టర్కిష్ బాత్ రూమ్స్‌లోకి) గొట్టాల ద్వారా ప్రవహించగా రాణులు స్నానకేళి యొనర్చెడివారు ఆ రోజుల్లో రాణివాసంలో ఫ్లష్ ఆఫ్ లెట్రిన్ సౌకర్యం ఉందంటే కుతుబ్‌షాహీల వైజ్ఞానిక ప్రతిభ సాటిలేనిది! తారామతి, ప్రేమమతి, భాగ్యవతి బవనాలు చాల ప్రశస్తమైనవి తారామతి మసీదు, న్యాయాధికారి భవనం చాల సుందరంగ నిర్మించబడ్డాయి

ఫతేహ్ దర్వాజా, మోతి దర్వాజా, జమాలి దర్వాజా, బంజారా దర్వాజా, పటాన్‌చేరు దర్వాజా, మక్కదర్వాజా, బోదిలి దర్వాజా, బహమనీ దర్వాజాల్లో ఫతేహ్ దర్వాజా, మక్కా దర్వాజా, బంజారా దర్వాజా మాత్రం మిగిలి ఉన్నాయి

దుర్గం ఆవరణ అంతా 35 అ ఎత్తు, 6 అ వెడల్పు గల 7 కి మీ రాతి ప్రాకారం లోపల ఉంది ప్రాకారానికి వెలుపల వైపు 25 అ వెడల్పు, పది అడుగుల లోతున కందకం ఉంది చక్రవర్తుల కాలంలో దీని నిండా నీరు ప్రవహిస్తుండేది


చాలమంది యాత్రికులు హడావిడిగా కోటను చూసి వెళుతుంటారు కాని నయాకిలా, హథియాన్ చెట్టు, అప్రతిమాన ద్వారాలు, పెట్ల బురుజు, నౌమహల్లా, కటోరా గృహం, జమా మసీదు, నూనె భద్రపరచు గది మొదలయిన ప్రదేశాలు కూడా దర్శింపతగినవి బాలాహిసార్‌కు ఉత్తరంగా గల కటోరా గృహం పశ్చిమ ద్వారం దగ్గర చప్పట్లు కొడితే మూడు సార్లు ప్రతిధ్వని వినిపిస్తుంది

గోల్కొండ దుర్గానికి ఉత్తరంగా 1 కి మీ దూరంలో గల కుతుబ్‌షాహీ టూంబ్స్ ఒక ప్రత్యేక ఆకర్షణ.


దుర్గంలో రామదాసు బందిఖానా, దర్బారు హాలు తప్ప మిగిలిన భవనాలన్నీ మొండిగోడలుగా బావురుమంటున్నాయి ప్రభుత్వం పూనుకొని తగిన మరమ్మతులు చేయిస్తే తప్ప సాటలేని గోల్కొండకోట శీఘ్రగతిలో మరికొంత బీటలుబారి నామరూపాలు లేకుండ పోతుంది.

ఫోటోలు, వ్యాసం కెప్టెన్ షేక్‌మౌలాలీ

ఎడమ నుండి అంబరుఖానా, బారూద్‌ఖానా పైన ఇబ్రహీం కుతుబ్‌షాహీ మసీదు



కోట గోడలలో వేడి నీరు, చల్లని నీరు ప్రవహించే గొట్టాలు



నీకోసం

శైవల జగన్నాథరావు

నువ్విటు రా, కుముదా! వస్తావా? రావా?

గట్టిగా, అరచినట్టే అన్నది మృణాళిని ఆవిడ కళ్ళు ఎర్రగా అయినాయి ముఖం అంతా జేవురించింది ఒక నిమిషం అలాగే కూతురిని తదేకంగా చూచి, గబగబా వచ్చి, కుముదా! నా మాట వినమ్మా! మంచి దానవు కదూ? చూడు! నువ్వలా మొండి కేయడం మంచిది కాదు! అని చెప్పింది, గొంతుని సాధ్యమైనంత సౌమ్యంగా పలికించుతూ

కుముద తల్లి కేసి చూసింది

'అమ్మా! అట్లా ఎందుకే అరుస్తావు? అన్నది కోపంతో

నేను అరిచేనా? వుత్తనే పనీపాటూ లేకుండా అరుస్తున్నానటే? ఎంత పొగరే నీకు? నా మాటంటే అస్సలు లక్ష్యం లేకుండా పోయిందేమిటే నీకు?'

నుదుట చేత్తో కొట్టుకుంది మృణాళిని.

నువ్విటు వస్తావా? రావా?

రానూ! రానూ! రాను!

మృణాళిని ఆగ్రహంతో ఒక తిట్టు వుపయోగించింది దానితో కుముదకి పౌరుషం, దుఃఖం వచ్చి, చేతుల్లో ముఖం దాచుకున్నది

ఏడవనేనా ఏడుస్తావు గాని, నీ మొండితనం మానవేం?

జవాబు రాలేదు

మృణాళిని విసవిస లాడుతూ, ఇంట్లోకి వెళ్ళింది సోఫాలో కూర్చుని ఆలోచించసాగింది ఎదురుగా గోడ గడియారంలో పెద్ద "ముల్లు వేగంగా కదులుతున్నది కూతురినేం చేయాలో, దాని బుద్ధి నెట్లా మార్చాలో ఏమి బోధపడటం లేదు మృణాళినికి, కుముద తనకి "పెద్ద తలనెప్పిగా తయారయిందీమధ్య

వీధి తలుపు ఎవరో తడుతున్నారు

'కుముదా! వెళ్ళి తలుపు తియ్యి!'

కుముద లేచి వెళ్ళగానే, మృణాళిని గబాల్న లేచింది గబగబా వెళ్ళి, ఇందాక కుముద కూర్చున్న కిటికీ తలుపులు నాలుగూ వేసేసి, గడియలు బిగించి వేసింది

అమ్మా! మావయొచ్చాడే చెప్పింది కుముద,

అంతలో శ్రీహరిరావు సంచీతో వచ్చి, అక్కయ్యని పలకరించాడు

బావున్నావా, తమ్ముడూ? మరదలు, పిల్లలు కులాసేనా?

కాస్సేపు తమ కుటుంబ విశేషాలు, కబుర్లు చెప్పకున్నారు

"బావేడి? ఆఫీసు కెళ్ళాడా?"

వూ "

నువ్వేమిటిలా అయిపోయేవు," అక్కయ్యా? మొహంలో మునుపటి వుత్సాహం లేదేమిటి? ఒంట్లో బాగోలేదా? అలా అయితే నాకెందుకు వుత్తరం రాయలేదు?' ఆరాటంతో అన్నాడు శ్రీహరిరావు

మృణాళిని నిట్టూర్చింది

ఒంట్లో ఎందుకు బాగోలేదురా? బాగానే వుంది' ' అంది నెమ్మదిగ

'వూ మరయితే? అలా కన్పిస్తున్నావేమిటి?

"ఎలా కన్పిస్తున్నారా?

'చాలా డల్‌గా ఏదో నిరుత్సాహంగా

మృణాళిని తమ్ముడిని దగ్గరగా పిలిచింది.

శ్రీహరి! ఇదిగో! కుముదే నాకు ఒక తలనెప్పి, రోగం అయిందిరా!' అన్నది దిగులుతో

అదేమిటక్కయ్యా? కుముదేం చేసింది?' అంటూ శ్రీహరిరావు ఆలోచించాడు '' అది నీ కిష్టంలేని పనేదయినా చేస్తోందా? "

అవున్రా శ్రీహరి! కుముద కేదో వెర్రి పట్టిందిరా!

ఏం వెర్రే? కొంపదీసీ ప్రేమ వెర్రి కాదు గద?

సరిగ్గా పోల్చావురా! అదే అదే

శ్రీహరిరావు కుముద దగ్గరి కెళ్ళి నవ్వుతూ అడిగాడు : "ఏఁవే? నీకు ప్రేమ పిచ్చెత్తిందిట? ఏ అమ్మ గోల పెడుతోం ది ?'

కుముద నవ్వేసింది ఆ మాటకి

ఆ సాయంత్రం మృణాళిని భర్త చక్రధరం ఆఫీసు నించి రాగానే, అంతా కల్సి సినిమాకి వెళ్ళారు అది పాత తెలుగు సినిమా కథ బావుంది పాటలు బావున్నాయి దర్శకత్వం బాగా చేశాడాయన మృణాళిని ఒక దృశ్యంలో, ఒక పాత్రని తమ్ముడికి చూపించింది ప్రేక్షకులా పాత్ర నటనకి నవ్వుతున్నారు శ్రీహరిరావు నవ్వి,

ఏంటక్కయ్యా ఏదో చెబుతున్నావు? అడిగాడు

ఎలా వుందా పాత్ర?'

నవ్వొస్తోంది!'

మృణాళిని తమ్ముడికి దగ్గరగా జరిగింది అతడి చెవిలో మెల్లిగా చెప్పింది అయిదు నిముషాల సేపూ వింటూ శ్రీహరిరావు విస్తుపోయాడు నిజంగా? అన్నాడు ఆ మాట చాలా సార్లు అన్నాడు

అదేవిటే? మన కుముదకి మతిపోయిందా?' అన్నాడు ఆశ్చర్యపోతూ

'ఆఁ దాని బుర్ర పూర్తిగ పాడైపోయిందిరా! అదే నాకిప్పుడు చాలా బాధగ వుంది!' ఎక్కడేనా ఇలాంటివి మనం ఎరుగుదువా? ఈ వెర్రి కుట్టి కెంత మతిలేకపోతే, అలాంటి మనిషిని యిష్టపడుతుంది?"

శ్రీహరిరావు ఏమీ మాట్లాడలేక పోయాడు చాలా సేపు

'బావకి తెలుసా? అడిగాడు తర్వాత

"ఇదలా ఆ కిటికీ దగ్గర చస్తోంటే తెలియదా? ఇది బొత్తిగా తెగించి పోయిందిరా! ఆ మనిషినే కట్టుకొంటుందిట!'

'అసలు అసలు వాళ్ళిద్దరికీ పరిచయం ఎలా?'

"పరిచయం అవటం ఏమిటి? ఇదీ మధ్య ఇక్కడదే పనిగా వదలకుండా వుంటే, మొదట ఏమిటో అనుకొన్నాన్నేను వూసుపోక అక్కడ కూర్చుందనుకున్నా! తరవాత్తర్వాత బోధ పడింది దీని కళ్ళు ఎటున్నాయో? దీని బుర్రా, మనసూ ఎటు వున్నవో?! చెబితే వినడం లేదు నేనే అబద్ధం చెప్పేనంటుంది!! అట్లా కూర్చుని, ఆ మనిషి ఎప్పుడేం చేస్తున్నాడో చూస్తోంటుంది దీనికి నచ్చేట్ట! చూడు! ఆ మనిషి మాటలిష్టం! పాటలిష్టంట!! బావున్నదా? ఆ మనిషినే పెళ్ళి చేసుకొంటుందిట!!"

కుముదనంతా అడిగాడు శ్రీహరిరావు

'వూఁ .' అంది కుముద

"అతణ్ణే పెళ్ళి చేసుకొంటావా?"

"వూఁ.. '

'ఏం సుఖపడతావు?'



అది నా స్వవిషయం!

'ఎవరయినా చూసినా, విన్నా హర్షించరు! చాలా యిదిగా విమర్శిస్తారు! వేళాకోళం చేస్తారు! పిచ్చిదంటారు నిన్ను!'.

"అమ్మ అభిప్రాయంతో నేను ఏకీభవించలేను, మావయ్యా!

అంటే?

నా హృదయం చెబుతోంది

ఏమని?

అతను మీరనుకొన్నలాంటి మనిషి కాడని

శ్రీహరిరావు ఈ మాటని అక్కతో చెప్పాడు

దాని మొహం! నాకు బాగా తెల్సు! అన్నది మృణాళిని

ఎట్లా తెల్సు?

వాళ్ళ తాతగారే నాతో చెప్పారు

తాతగారా? ఏం చెప్పారక్కయ్యా? నేనేదో నిన్నిలా తర్కిస్తున్నానని అనుకోకు!

" ఇది చాలా విపరీతమైన, ఎంతో సున్నితమైన విషయం!! చూడు! అది ఒకలా చెబుతోంది! నువ్వు మరొకలా చెబుతున్నావు! నేనేది నమ్మేది? అతగాడి తాతగారు నీకు చెప్పారంటున్నావు? నేనాయనతో మాట్లాడతా నొక్కసారి

మృణాళిని నవ్వి, ఆయనెక్కడున్నారిప్పుడు? అంది.

"ఎక్కడికెళ్ళారు? వూరికా?

స్వర్గానికి! పోయి ఆరు మాసాలవుతున్నది

అయితే ఎట్లా? వాళ్ళ మదర్‌నో, ఫాదర్నో?


ఎంత వెర్రాడివిరా! ఆయనయితే పూర్వ కాలం వాడు గనక చెప్పేడు గాని, ఫాదరూ, మదరూ చెబుతార్రా? ఇలాంటివి" అందులో ఆ మనిషి అట్లా షోగ్గా తయారయితే పైన ఎవరు పోల్చుతారు? మీసం, గెడ్డం లేని వాళ్ళు చాలా మందున్నారు! బొంగురు కంఠంతో, టిప్‌టాప్‌గా తిరుగాడే వాళ్ళెందర్లేరు" కాకపోతే, ఇతగాడు ఆ తరహా లాగా, ఆడవేషం వేయడంతే! ఏమయినా ఆ తిప్పుకోడం ఆ నడకా ముఖ్యంగా నాకు వాళ్ళ తాత చెప్పేడు" అది విన్నదాన్ని! చూస్తూ, ఎట్లా కుముదనిచ్చేది"

శ్రీహరిరావు దీర్ఘంగా నిట్టూర్చేడు అయితే ఇప్పుడేం చేయాలి'

వాళ్ళు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చే రారోజు శ్రీహరిరావు రెండు వారాలు ఆఫీసుకి శెలవు పెట్టాడు



గురువు గొప్పతనం



ధర్మపథం

జ్ఞానహీనుడు పశుప్రాయుడనే సంగతి అందరికి తెలుసు. ఆ జ్ఞానాన్ని ప్రసాదించే మహనీయుడు గురువు. ఆ గురువును దైవసమానునిగా భావించ వలెను. అంతేకాదు. ఆ గురువు పరబ్రహ్మ స్వరూపుడే అని మన పెద్దలు ఎన్నడో చెప్పియున్నారు. ఆ విషయం తెలిపే శ్లోకం ఇక్కడ ఇవ్వబడుతున్నది.

"గురు ర్బ్రహ్మ గురు ర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః,
గురుః సాక్షాత్ పరం బ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః"

గురువు సృష్టికర్త అగు బ్రహ్మ స్వరూపుడు. అతడు స్థితికారకుడగు విష్ణు స్వరూపుడు. అతడు లయ కారకుడగు శివస్వరూపుడు అతడు సాక్షాత్తుగా పరబ్రహ్మ స్వరూపుడు– అని దీని అర్థం.

విశ్వవ్యాప్తి చెందిన పరమాత్మ నిర్గుణుడు. అతడు సృష్టి మున్నగు కార్యములు నిర్వర్తించునపుడు సత్వ రజస్తమో గుణముల నాశ్రయించి బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపములతో అవత రించును. గురువు ఆ త్రిమూర్తులతోను, పరమాత్మతోను సమానుడని దీనిభావం.

అందువల్ల భగవంతునియందు భక్తి ఉన్నట్లే గురువునందును భక్తి కలిగి, వినయ విధేయతలతో ప్రవర్తించ వలెను.

దైవమునుకంటె గురువునే ఎక్కువగా తలచి, తదనుగుణంగా ప్రవర్తించ వలెనని కూడా పెద్దలు చెప్పుదురు. దీనికి కారణం లేకపోలేదు. భగవంతుడు మన కంటికి కనబడడు. మాటలతో మనకు ఉపదేశించడు. సద్భావంతో భగవంతుని ధ్యానించి, మనమే ఊహించి, మంచిని గ్రహించాలి. గురువు మన ఎదుటనే ఉండి, చక్కని మాటలతో జ్ఞానోపదేశం చేసి, మంచి చెడ్డలను సులభంగా గ్రహింపజేస్తాడు.

కాలక్రమేణా గురుభక్తి తగ్గిపోయింది. "గురువు కూడా మనవంటి వాడే! కాకపోతే– మనకంటె కొంత జ్ఞానం అధికంగా ఉండవచ్చు" అనే అభిప్రాయం విద్యార్థులలో పెరుగుతున్నది. గురువును ఎదిరించే సంఘటనలు, ఆక్షేపణలు - చోటు చేసుకుంటున్నవి. అలక్ష్యభావంవల్ల గురువు చెప్పిన విద్య తలకెక్కడం అరుదుగా ఉన్నది. విద్య నభిలషించే వారికి గురువులయందు గౌరవం, భక్తి ఉన్నప్పుడే అయన చెప్పినది సులభంగా బోధపడుతుంది.

–బులుసు వేంకట రమణయ్య

నీ కోసం

ఎక్కడెక్కడో వెదికీ, మంచి సంబంధం తీసుకువచ్చాడు కుముద అభిప్రాయంతో ప్రమేయం లేకుండా ముహూర్తం పెట్టారు కుముదని వత్తిడి చేసి, బలవంతంగా వివాహం జరిపించేరు పెద్దవాళ్ళనుకున్నదొకటీ, కుముదకి వయసు వచ్చింది. దాని - ప్రభావంతో ఇట్లా ప్రవర్తించింది. దానికి పెళ్ళే మందు!"

కుముద అత్తవారింటి కెళ్ళిపోయింది

★ ★ ★ ★

రెండు మూడు మాసాలు గడిచాయి

ఆ రోజు కుముదనించీ ఒక వుత్తరం వచ్చింది మృణాళినికి

అమ్మా! ఘంద్బరు క్షేమంగా యున్నారని తలుస్తాను ఇక్కడంత క్షేమం! మా ఇంటిలో అందరు చాలా సరదాగా వుంటారు మా అత్తగారికి సినీమాలంటే చాలా ఇష్టం! మూడొంతులు ఆవిడా, నేను అన్ని సినీమాలికీ వెళుతుంటాం! ఆయన బొమ్మలు ఎంత బాగా వేస్తారనుకున్నావు? నా బొమ్మ రకరకాల ఫోజుల్లో వేశారు! ఈ సారి వచ్చేప్పుడు కొన్ని తీసుకు వచ్చి మీకు చూపిస్తాలే! ఇంకేమిటి సంగతులు? నాకు బాగా కాలక్షేపం అవుతోంది! మనింటిలో అయితే తోచేది కాదు!

ఇప్పటికుంటాను - కుముద

మృణాళిని నవ్వుకుంది

ఆ వుత్తరం భర్తకి చూపించింది మృణాళిని

అంతా చదివి, పోన్లే! అది సుఖంగా వుండడమే మనక్కావల్సింది అన్నాడు ఆయన

'అవును! దాని సుఖం కోసమే నేనూ ఆ మాట చెప్పాను' అంది మృణాళిని.

'ఏ మాట?"

అదే కుముద అప్పుడు వెర్రెత్తిపోయిన ఆ కుర్రాడు

ఆ ? ఆ కుర్రాడి కేమైందంటావు?'

వాళ్ళ తాతగారు, అతడి గురించీ నాకేదో చెప్పారన్నానుగదండీ?"

మగాడు కాదనా?"

'ఆఁ అయితే? "

'అదంతా అబద్ధం!'


"ఆఁ?!'

అవునండీ! వాళ్ళ తాత నాకేం చెప్పలేదు!"

"అయితే, ఎందుకు అలా చేశావ్?"

మరేం చెయ్యనండీ? మన స్టేటస్ ఏవిటి? ఆ కుర్రాడి స్టేటస్ ఏంటి? బొత్తిగా దినదిన గండం నూరేళ్ళాయుష్షుగా వున్నారు వాళ్ళు! గట్టిగా ఓ ఆస్తియేనా లేదాయె వాళ్ళకి! అతడేదో ఏదో చిన్న పని చేసుకుంటే, ఆ దరిద్రంతో కుముదేం సుఖపడుతుందండీ? చెప్పండి?"

మృణాళిని కుముద రాసిన వుత్తరం తన గుండెల మీద వుంచుకొని, తృప్తిగా నిద్రపోయిందా రాత్రి "నీ కోసమే అలా పలికానే! నీ కోసమే!', అనుకొంది ఆవిడ, తనలో. □



సీటు మహిమ!
గీతాసుబ్బారావ్
కడుపునొప్పి తగ్గలేదు!
ఎక్స్‌రే చూశా! ఏం లేదు! బహుశా పదవి లేనందున వస్తున్న నొప్పి కాబోలు!
పదవి లేదని ఊరుకుంటే జనం మర్చిపోతారు! ఏదో ఆందోళన చెయ్యాలి!
అల్లుడు.. అమ్మాయి అని ఊరుకుంటే.. మీ పదవికే ప్రమాదం! మీ యిష్టం...
నా పదవి ఉండగానే అమ్మాయి పెళ్ళి అయిపోవాలి! నీ ముహూర్తాలతో నాకు పనిలేదు! తెలిసిందా?
తల్లికన్న మిన్న...పదవి! ఆలికన్న గొప్ప...పదవి! పదవి లేని నాయకుడు పారేసిన ఎంగిలాకు కదరా!!

సీరియల్

పావని



సి. విమలా గణేశ్

(గత సంచిక తరువాయి)

సాయంత్రం అయింది స్నానం ముగించి తనకున్న చీరల్లో మంచిది చూచి కట్టుకున్నది అందంగా తలదువ్వి పూలు పెట్టుకొంది ఛాలా రోజుల తర్వాత చక్కగా అలంకరించుకొని అద్దంలో చూచుకుంది ప్రక్కనే వున్న భర్త ఫోటో ను హృదయాని కద్దుకొని 'క్షమించండి నన్ను మన్నించండి' అంటూ అతని ఫోటో భద్రంగా దాచింది యెదురుగా కన్పిస్తున్న కలియుగ శ్రీనివాస చక్రవర్తి పటం చేతిలోకి తీసికొంది

యిన్నాళ్లూ నీవున్నావని నమ్ముకున్నాను. ఓర్పుతో సహిస్తూ వుంటే నీ మహిమ చూపిస్తావనుకున్నాను. నేటితో నా నమ్మకం నశించింది. నిన్ను నమ్మడం యెండమావిని నమ్మినట్లయింది. రోజూ వుదయం నీకు దీపం వెలిగించి హారతులిచ్చానే దానికి ప్రతిఫలంగా నువు నాకిచ్చిందేమిటి? నా ఆశలు అడియాశలు చేసి కన్నీళ్లూ కలిగించావు, నా జీవితాన్ని దుర్గతిపాలు చేశావు. యిదేనా నీ దైవత్వాన్ని నిరూపించుకొనే విధం? యెంతకాలం ఓర్చుకున్నాను? యెంతగా నమ్మాను? డబ్బే కల వారి కానుకలకు లొంగి వాళ్ళు పెట్టే ప్రసాదాలకు కానుకలకు దాసుడవై వారి అడుగులకు మడుగులొత్తుతూ వారి ధనాగారాలకు కాపలావాడవైనావు కదూ? నాబోటి పేదవారంటే నీక్కూడా పరిహాసంగానే వుంది కదూ ఛీ నువ్వా దేవుడివి? కాదు కానే కాదు మామూలు మట్టిబొమ్మవు- అంటూ పటాన్ని విసరికొట్టింది

బిడ్డలకు అన్నంపెట్టి నిదురపుచ్చింది. తలుపులు ముందుకువేసి వడివడిగా నడుస్తూ యెదురుగావున్న సుశీలాదేవి పడుపుగృహం గేటుతోసుకొని లోనికడుగుపెట్టింది మెట్లెక్కి తలుపుతట్టింది. యింతలో తన వాకిట్లో కారు ఆగిన ధ్వని హారను శబ్దమూ విని ఎవరా అని తిరిగి చూసింది. అదే సమయానికి వాకిట్లో లైటు వెలగడమూ సుశీలాదేవి తలుపు తెరచి బయటికివచ్చి "హలో పావనీ నీవా ఎన్నాళ్లకు మా గృహం పవిత్రమయింది. లోపలకురా" అంటూ ముఖం చేటంత చేసుకోవడమూ జరిగింది తన వాకిలిపైనే దృష్టి నిలిపియున్న పావని కారులో నుంచి ఒక వ్యక్తి దిగి తన యింటి తలుపు నెట్టడం గమనించి ఒకే పరుగున తన యిల్లు చేరింది.

"ఎవరండి ఎవరుకావాలి?" పావని ఆదుర్దాతో కూడిన ప్రశ్న

"పావనిగారున్నారాండి"

"నేనే ఏంకావాలి మీకు "

ఆ వచ్చిన వ్యక్తి విచారంగా పావని వైపు చూస్తూ-

'అమ్మా రోజీగారు మీకు తెలుసు గదా?"

"తెలుసు ఏమయింది? అమెరికా నుండి వచ్చిందా? యెప్పుడు?"

"వచ్చిందమ్మా ఆ రావటంలోనే దుర్ఘటన జరిగిపోయింది. ప్లేయిన్ అక్సిడెంట్ అయింది ప్రస్తుతం జి. హెచ్.లో వున్నారు. మిమ్మల్ని వెంటనే తీసుకు రమ్మని నన్ను పంపినారు. చాలా గడ్డు స్థితిలో వున్నారు." పావనికి దిక్కుతోచలేదు భగవాన్ దానిని కాపాడు అంటూ లోనికెళ్ళింది. యిద్దరు పిల్లల్నీ లేపింది రెండు క్షణాల్లో తలుపుకు తాళం పెట్టి కారులో కూచుంది

తెల తెల వారుతూండగా కారు ఆస్పిటల్‌లో ప్రవేశించింది. ప్రయాణంలో ఆ వ్యక్తిని యేమడగటానికీ ధైర్యం చాల లేదు తనేమని ఆలోచించింది యేం జరుగుతున్నది కలా నిజమా అనే భ్రాంతిలో పడిపోయింది పిల్లల్ని కారులోనే వుంచి ఆ వ్యక్తి దారి చూపగా రోజీని వుంచిన స్పెషల్ వార్డులో రోజీ మంచం వద్దకు చేరింది మంచంపై వున్న వ్యక్తి కాళ్ల నుండి తల వరకూ తెల్ల దుప్పటి కప్పి వేయబడి వుంది పావనికి నోట మాట రాలేదు కూడా వచ్చిన వ్యక్తిని చూచి ప్రక్క బెడ్ దగ్గరున్న నర్స్ దగ్గరకు వచ్చి అడిగింది "అరగంట క్రితమే ప్రాణం పోయింది. మా వల్ల చేయగలిగిందంతా చేశాము. ఫలితం లేకుండా పోయింది" అంటూ ముఖం పైని దుప్పటి తొలగించింది. రోజీ ముఖం ప్రశాంతంగా పసిబిడ్డ ముఖాన్ని గుర్తుకు తెస్తూ నిర్మలంగా వుంది.

"చూడండి పావని అంటే ఎవరో మీకు తెలుసా?" నర్సు ప్రశ్నించింది.

"నేనే నండి. రోజీ ఏమయినా చెప్పిందా?"

"చూడండి చివరి క్షణం వరకూ మీ పేరే కలవరిస్తూ వుండింది. మీరు వస్తే యీ కవరు మీకంద జేయమని చెప్పింది" అంటూ దిండు క్రింద నుండి పెద్ద కవరును తీసి పావని చేతి కిచ్చింది నర్సు.

నిన్న వుదయం నుండి తనకు కల్గిన మానసిక సంఘర్షణా, ఆహారమూ సరిగ్గా లేకపోవడమూ, రాత్రంతా ప్రయాణమూ, యిక్కడికి చేరగానే రోజీ కడసారి చూపు గూడ దక్కకపోవటమూ... పావని నిస్త్రాణయ్యి కూలబడి పోయింది. అయినప్పటికీ రోజీ పైన గల అవ్యాజమయిన మమకారం యేమి రాసిందో చూడాలనే ఆశను తొలగించలేక కాస్త సంబాళించుకొని కవరు చించింది. కవరులో నుంచి ఒక చిన్న వుత్తరమూ, ఒక పత్రమూ బయట పడ్డాయి

జరిగిన కథ-11 : రైలు యాక్సిడెంట్‌లో విజయ్‌కి చూపు పోయింది. దినేష్ ఆనందరావు పెద్ద పెళ్ళిలు జానకిని వివాహం చేసుకున్నాడు. జానకి, దినేష్‌ల దాంపత్య జీవితం సుఖంగా గడిచిపోతోంది. బాస్ ట్రాన్సుపోర్టు కంపెనీకి ఇంటర్వ్యూకి వెళ్ళిన పావనికి ఆ కంపెనీ బాస్‌గా మదన్ తారసపడ్డాడు, అక్కడ మదన్ చేసిన అవమానం భరించలేక పావని రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకోబోతే దినేష్ ఆమెని రక్షించి ఇంటికి తీసుకువస్తాడు. విజయ్ ఇల్లు వదలి వెళ్ళిపోయాడు. పావని ఏమైనసరే తను పతితనంతో చావకూడదనుకుంటుంది పిల్లల్ని చంపకూడదనుకుంటుంది. [illegible] తన బిడ్డలు సుఖప్రదంగా జీవించగలిగితే [illegible]

ప్రియమయిన పావనీ

చివరి దశలో నా జీవితం యెలా ముగుస్తుందో నాకు బాగా తెలుసు. అందుకే నేను యీ జాబు చాలా రోజులు క్రితం రాసి పెట్టుకొన్నాను. అమెరికా వెళ్ళే ముందు నీ కివ్వాలనే మీ వూరు వచ్చేను. కాని నిన్ను చూచి యీ లెటరు యివ్వడానికి జంకాను. యెందుకంటే నేను బయటికి మాట్లాడేదంతా నిజం కాదు నేను కోరుకున్న జీవితం నాకు లభించలేదు. నిర్బంధంగా యీ రకమయిన జీవితంలోకి నెట్టబడ్డాను. యీ దుర్భరమయిన వేదనను కప్పిపుచ్చుకుందుకే నేను చాలా గొప్పగా వున్నట్లు నటించాను యీ నగ్న సత్యం నీకు తెలిసింతర్వాత నాకు నీ ముఖం చూపించ కూడదనుకున్నాను. అమెరికా వెళ్లి తిరిగి రాకూడదనుకున్నాను కాని అలా చేయలేమేమో అని జంకాను యెందుకంటే యిక్కడ నా కడుపున పుట్టిన నా వరాల పంట విజయ మూడేండ్ల పాప వుంది ఆ పాప యెలా కలిగిందో, విజయ అని పేరెందుకు పెట్టుకొన్నానో వివరించడం అప్రస్తుతం అనుకుంటాను. యిందులో వున్న యింటి రిజిస్టరు పత్రం అడ్రసులో ఒక ఆయా వద్ద నా పాప పెరుగుతున్నది ఆ యిల్లూ, నాకు బ్యాంకులో గల అయిదు లక్షల డబ్బూ నీకు చెందాలని వీలునామా రాసి రిజిస్టరు చేసి యున్నాను. విజయ్, నీవు యిద్దరూ చదువుకున్న వారే గనుక నా కడసారి కోరిక తీరుస్తారనే నమ్మకంతో యిలా చేసాను దీనికి నీ మనుస్సు అంగీకరించక పోయినా నేనే యీ లోకంలో లేనందు వల్ల నా కోరక నెరవేర్చక తప్పదు. నా దారి నీ దారి వేరయినప్పటికి యిద్దరమూ తృప్తి కరమయిన జీవితం గడపలేక పోయినాము యీ డబ్బూ యీ యిల్లూ దారి తప్పిన వారికీ, కాలు జారిన వారికీ పునర్జన్మ కలిగించి సమాజపు కఠోర కర్కశ దంష్ట్రల క్రింద నలిగి పోకుండా కాపాడేందుకు వుపయోగించండి మీ బిడ్డలూ నా బిడ్డా అనే తేడా లేకుండా అందరూ మన బిడ్డలే అనుకునేటట్లు మీకు వీలయినంతలో నా ఆశయాన్ని నెరవేర్చుతారని కోరుతాను. నన్ను నమ్ముకొని నా బిడ్డను యింత కాలమూ కంటికి రెప్పలా కాపాడుతున్న ఆయాను చివరి వరకూ కాపాడండి. వుత్తములయిన మీ భార్యాభర్తలకు ఎక్కువగా చెప్పవలసిన పనిలేదు పిల్లలకు నా ఆశీస్సులు

తుది నమస్కారాలతో

యిట్లు

రోజీ

ఉత్తరాన్ని చివరి వరకూ చదివిన పావని –

"భగవంతుడా నా ఆఖరి దీపాన్ని కూడా ఆర్పివేశావ్. నీ కళ్ళు చల్లబడ్డాయా? తృప్తిగా పండుగ చేసుకో" అంటూ భోరున ఏడుస్తూ రోజి



పావని

శవంపై వాలింది ఒకప్పటి కాలేజి బ్యూటీ కష్టాలతో నలిగి కృశించిన, ఇద్దరు బిడ్డల తల్లి కాదు కాదు ముగ్గురి బిడ్డల తల్లి పావని

*   *   *   *   *

బాగా ఆలోచించి పావని ఓ నిర్ణయానికి వచ్చింది సామానంతా సర్దింది.

"అమ్మా ఆకలి."

'నా తెలివి మండిపోనూ, రండమ్మా రండి" అంటూ అన్నంపెట్టి కూతుర్ని తన ఒడిలో కూర్చోపెట్టుకొని అన్నం తినిపించింది

"మమ్మీ"

"ఏమ్మా"

"డేడీ ఎక్కడ?" ఆ చిన్న మనసు అడిగిన ప్రశ్నకు పావని సమాధానం చెప్పలేక తికమకపడింది కన్నులు వెంట నీరు.

"మమ్మీ" కన్నీరు తుడుస్తూ అంది

". . ."

"కోపం వచ్చిందా మమ్మీ"

"అబ్బేలేదమ్మా నా బంగారు తల్లిపై నాకు కోపమా" మూతి తుడిచి మంచినీళ్ళు తాగించింది. పక్కవేసి పిల్లల్ని నిద్రపుచ్చింది. పావని మనసు సముద్రంలోని పౌర్ణమి అలల్లా ఒకటే ఆలోచనలు. తానేం చెయ్యాలి. తనభర్త ఏమయినట్లు, ఉన్నాడా? ఇక ఆలోచించలేకపోయింది. కనుల వెంట వెచ్చని నీరు జారింది. లోకం గురించి బాగా అనుభవం సంపాదించింది. భర్తగురించి రకరకాల ప్రశ్నలు, ఊరు మారినా అదే షమస్య ఎంతసేపు ఆలోచించిందో తనకే తెలియదు. తొలికోడి కూసింది బాగా ఆలోచించి నిర్ణయించింది అదేసరయినది. గుచ్చి గుచ్చి అడిగే ఈ లోకాన్ని తప్పుకోవటానికి అదే సరయిన మార్గం అలానే లేచింది. బిడ్డల్నిలేపి బట్టలేసింది.

"ఎక్కడికమ్మా మనం వెళ్ళేది"

"ఊరికి"

"ఏ ఊరికి"

"బాబూ విసిగించకు త్వరగా బైలుదేరాలి". తానూ బైలుదేరింది సూట్‌కేసు తీసుకుంది రోజి బిడ్డను ఎత్తుకొని ముందుకు నడిచింది

ఆటోవచ్చి ఎయిర్‌పోర్టు ముందాగింది డబ్బులు చెల్లించి లోనికి నడిచింది.

"బొంబాయి వెళ్ళే విమానం బైలుదేరటానికి సిద్ధంగా ఉంది" అనే మాటలు చెవిన పడగానే పిల్లల్ని తీసుకొని లోనికి నడిచింది పావని అంతే కష్టంసుడోర్ తెరిచి బైటకువస్తున్న వ్యక్తిని చూసి అలానే మంత్రించినదానిలా నిలబడి పోయింది ఇద్దరి కళ్ళూ మూగగా మాట్లాడుకున్నాయి ఇద్దరి కన్నుల్లో కన్నీరు పొంగింది.

"పావనీ

"ఏమండి' ఒక్కసారిగా అతని పాదాలపై వాలిపోయింది పావన్ని పైకి లేవనెత్తి, ఒక్కసారి ఆమెవంక చూశాడు మాసిన చీర, దువ్వని తలా, ముఖాన బొట్టులేదు కష్టాలు ఆమెను బాగా కృంగదీశాయనే విధంగా వుంది ముఖం తనవైపే అదోలా చూస్తున్న అతన్ని పరీక్షగా చూసింది చక్కని డ్రస్సుతో చందమామలా అందంగా మెరిసిపోతున్నాడు

'నన్ను క్షమించు పావనీ" ఆమెను గట్టిగా కౌగలిలోకి తీసుకుంటూ అన్నాడు విజయ్

"అవేం మాటలండీ"

"మీ మానాన్న మిమ్మల్ని కష్టాల్లో వదిలేసాను స్వార్థంగా" అతని కంఠం పెగల్లేదు

"ఏమండి మీకళ్ళు"

"వచ్చాయి ఆత్మహత్యకని బైలుదేరిన నాకు ఓ దేవుడి అండ దొరికింది చావటం తప్పని నన్ను మనిషిని చేసి తనతో తీసుకెళ్ళి ఎంతో కష్టపడి నాకు చూపును ప్రసాదించాడు. అంతేనా? నాకు మంచి ఉద్యోగం, స్థితి కల్పించాడు, మిమ్మల్ని తీసుకు వెళ్ళటానికే వచ్చాను "

"ఇంత కాలం కనీసం ఒక్క ఉత్తరమయినా?"

'క్షమించు పావని. ఒక్కసారిగా మిమ్మల్ని ఆశ్చర్యపర్చాలని ఆలోచించానేగాని" బాధగా చూశాడు"

"మీకు చూపును ప్రసాదించిన ఆ దేవుణ్ణి నేనూ చూడాలండి

"వెళదాం ఆ దేవుడివల్లే మనకష్టాలు తీరి, నేను మళ్ళీ మనిషిని కాగలిగాను అక్కడికే వెళ్ళిపోదాం "

"మమ్మీ ఎవరు ఈ అంకుల్?" రోజికూతురి ప్రశ్నతో ఈ లోకంలో కొచ్చారు ఇద్దరూ. విజయ్ తన బిడ్డల్ని దగ్గరకి తీసుకొని-

"పావని ఈ పాప"?

"నేను చెప్పటంకన్నా, ఇందా" అంటూ ఉత్తరం అందించింది. వేగంగా దాన్ని విప్పి చదువుతున్న విజయ్ ముఖంలో రంగులు మారాయి ఉత్తరం చదివి "పావనీ రోజి మనకిక"

"లేదండి ఆ దేవత మనల్ని వదిలి వెళ్ళిపోయింది" పావని కన్నులవెంట నీరు వేగంగా జారింది

"లేదు పావని రోజిలాంటి దేవతకు చావులేదు. ఎప్పుడూ మనతో నే ఉంటుంది" పావని కన్నీరు తుడిచాడు

"మమ్మీ ఈ అంకు లెవరు?" మళ్ళీ రోజి కూతురు ప్రశ్న ఒక్కసారిగా పాపను పైకెత్తి ముద్దు పెట్టుకొని,

"నేనమ్మా మీ డాడీని" విజయ్ నోటినుంచి వచ్చిన ఆ మాటవిని ఆశ్చర్యంగా చూసింది పావని.

"డాడీయా! మమ్మీ"?

"ఔనమ్మా".కన్నీరు తుడుచుకుంటు అంది పావని.

"డాడీ డాడీ" అంటూ పిల్లలు ముగ్గురూ చాలా ఆనందం వెలిబుచ్చారు.


"పద పావని"

"ఎక్కడి కండీ"

"నాకు చూపునూ జీవితాన్ని ప్రసాదించిన ఆ దేవుణ్ణి చూదొద్దూ"

"ఔను పదండి" విజయ్ చిన్నపాపనెత్తుకున్నాడు. సూట్‌కేసు తీసుకున్నాడు. పావని పిల్లల్ని చెరో చేయిపట్టుకుంది, ముందుకు నడిచారు. ఈ ఊరూ, ఈ మనుషులను. ఈ కుళ్ళునూ వదలి దూరంగా ఆనందంగా వెళ్ళి పోతున్నారా భార్యాభర్తలు, పిల్లలూ సంతోషం నిండిన మనసులతో.

(అయి పోయింది)



అంకితం

నా నవల 'నేను అనాథనుకాను' పేర త్వరలో సినిమాగా మీముందుంచబోతున్న గీతాసుప్రియా సంస్థకు, దర్శకులు శ్రీ బి. యల్. వి. ప్రసాద్‌గార్కి.

–రచయిత

కార్టూనిస్టులకు సూచనలు !

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి !

★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి ! కార్టూన్ **మీదే** పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తి ర స్క రిం ప బ డే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నిగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.





ఎవరు ఏడ్వాలి?

ఇచ్ఛాపురపు రామచంద్రం



అంత వరకూ నడుస్తున్న అతని పాదాలు - అతని ప్రమేయం లేకుండానే ఒక్కసారాగి పోయే సరికి-

అతను త్రుళ్లి పడ్డాడు. ఆశ్చర్య పోయాడు అప్పుడు గమనించాడు.

తను ఆగినది - సూర్యారావ్ యింటి ముందు. చేదుగా అటు చూశాడు.

ఆయిల్లు యింకా అలాగే ఉంది కాని- దానిలో యిప్పుడు- సూర్యారావ్ ఉండడం మానేశాడు అలాగ అతనుండడం మానేసి ఆరు నెలలు దాటు తోంది

సూర్యారావ్ మంచి మనిషి మంచి స్నేహితుడు తన ప్రాణమిత్రుడు

ఆరోజులలో రోజూ అరగంటయినా అతనింటికి వొచ్చి కబుర్లు చెప్పుకుంటే తప్ప తోచేదికాదు

శ్యామల మాత్రం?

ఎంత మంచిదని! తనూ సూర్యారావూ అర్ధరాత్రి వరకూ అర్థంలేని మాటలు మాట్లాడేసుకుంటూ కూర్చున్నా - విసుక్కునేది కాదు, వినేది!

గంటకోసారి టీ యిచ్చేది మగవాడి సిగరెట్ నసహ్యించు కోని కొంచెం శాతం ఆడవాళ్లలో శ్యామల వొకతె. ఆలస్యమయితే - అక్కడ భోజనం చేయనిదే తనని యింటికి వెళ్లనిచ్చేది కాదు.

వాళ్ళది - ప్రేమ వివాహమట. అది తనకు తెలియదు కానీ చాలా అన్యోన్య దాంపత్య మని మాత్రం తెలుసు. ఒకరంటే ఒకరికి ప్రాణమే. వాళ్లకి పిల్లలు లేరు. ఇంకా అతనికిరవైతొమ్మిదీ ఆమెకిరవై నాలుగేగా! ఎప్పుడో పుట్టక పోరు. వాళ్ల దాంపత్యం చూస్తూంటే తన కప్పుడప్పు డనిపించేది - మగవాడు పెళ్లి చేసుకున్నాక కూడా జీవించ డానికి సుఖపడడానికీ అవకాశం ఉండొచ్చునని.

ఆ సాయంత్రం.... త్వరలో జరపబోయే జనరల్ బాడీ మీటింగుకి సెక్రటరీ రిపోర్టు తయారు చేసే కార్యక్రమంలో పడ్డారిద్దరూ. తను మంచి సెక్రటరీ అనిపించుకో గలిగాడంటే ముఖ్య కారణం సూర్యా రావే. ఆఫీసులో ....బయట.... ఎక్కడయినా తన కుడి భుజమే అతను.

అర్ధరాత్రయింది రిపోర్టు సంతృప్తి కరంగా తయారయ్యే సరికి. అక్కడే భోజనం చేసి - రూముకి వొచ్చి -పడుకున్నాడు.

ఉదయం ఆలస్యంగా లేచి, ఆఫీసుకి బయలుదేర బోతూంటే.. .

పిడుగులాంటి వార్త తను నమ్మలేక పోయాడు భయంతో కుప్ప కూలి పోయాడు శ్యామల ముఖం ఎలా చూడడం?

దుఃఖం భరించ లేక పోయాడు... ఎలాగో వెళ్లాడు సూర్యారావింటికి.

సూర్యారావు - నిశ్చలంగా . నిద్రపోతున్నట్లు పెదవులమీద చిరునవ్వుతో . నమ్మ బుద్ధి కాలేదు ఎక్కడో ఏదో పొరపాటు జరిగి ఉంటుందనిపించింది. లేక పోతే . రాత్రి అర్ధరాత్రి వరకూ తనతో మాట్లాడుతూ . పనిచేసిన సూర్యారావు . తెల్లవారే సరికి చచ్చి పోవడ మేమిటి?

తను - సాక్షి భూతంగానే మిగిలి పోయాడు- జరగవలసినవి ఎవరో జరుపు తూంటే. ఎంత మంచి వాడు సూర్యారావ్! మంచి వానికి మరణ మే సాక్షి అంటారు అందుకే కాబోలు . వినాదైన్యేన జీవితం, సునాయాసేన మరణంగా బతికిన కొంచెం ఏళ్ళూ హాయిగా బ్రతికేసి - చివరికి చిరునవ్వుతో చనిపోయాడే బాధా లేకుండా పాపీ చిరాయువవునో కాదో కాని పుణ్యాత్ములూ మంచివాళ్ళూ మాత్రం మహతొందరగా మరణిస్తారు అని రుజువు చేశాడు. అసలు - సూర్యారావ్ చనిపోవడ మేమిటి? చాలా ఆరోగ్య వంతుడు. వ్యసనాలు లేనివాడు. రోజూ వ్యాయామం చేసేవాడు. ఇంత హటాత్తుగా.... తన వెర్రి కాకపోతే చావుకి కారణముంటుందా? మృత్యువు హటాత్తుగా కాక పోతే మందలించి వొస్తుందా?

తనని తనే ఓదార్చుకో లేక పోయాడు. శ్యామలనేం ఓదార్చగలడు?

పదిరోజుల వరకూ - సూర్యారావు లేని ప్రపంచం శూన్యంగా తోచింది.

అప్పుడు కలిగింది - జ్ఞానోదయం. ఎంతయినా అతను తనకి మిత్రుడు మాత్రమే. శ్యామలకి - భర్త, జీవిత సర్వస్వం.

ఆ సాయంత్రం.... దిగులు చెందిన హృదయంతో నడిచాడటు.

బయట వెలుగు గానే ఉంది కానీ ఆ యింట్లో మాత్రం చీకటి గానే ఉంది.

ఔను... ఆ యింటి వెలుగు ఆరిపోయింది శాశ్వతంగా

"ఎవరది?"

'నేనే' విశ్వాన్ని."

"మీరా!. . రండి. . కూర్చోండి .. వారు ... లేరు శాశ్వతంగా. లేరు .. ఎన్నటికీ, రారు .." ఏడ్చేసిందామె. అసలే శోకదేవతలా.... మూర్తీభవించిన విషాదంలాగ ఉందామె.

అతనికి చాలా దుఃఖం వొచ్చింది. కాని -కర్తవ్యమూ, బాధ్యతా జ్ఞాపకం చేసుకుని హృదయాన్నదుపులో ఉంచుకున్నాడు

'ఊరుకోండి పోయిన వాళ్ళదృష్ట వంతులు. ఎప్పటి కయినా అందరమూ పోవలసిన వాళ్లమే కాని.. ఆక్షణం వరకూ బతకాలి. పోయిన వాళ్ళతో మనం పోలేము."

ఆమె ఏడుస్తోంది - తలను మోకాళ్ళ మధ్య ఉంచుకుని.

విశ్వమూ కొంచెం సేపు మౌనంగా ఉండి పోయాడు బరువు హృదయంతో

ఈ కొంచెం సేపటిలోనూ అతను చాలానే గ్రహించ గలిగాడు

శ్యామల తరపు వాళ్ళు కాని.... సూర్యారావ్ తరపుగానీ ఎవరూ వొచ్చినట్లు లేరు. అథవా.... వొచ్చినా - వెంటనే వెళ్లి పోయినట్లున్నారు- దహనం జరిగిన వెంటనే - శ్మశానం నుంచి సరాసరి రైలుకే.

ఇంకొకటి కూడా గ్రహించాడు. ఇంటి ఆర్థిక పరిస్థితి కూడా ఏమీ సౌఖ్యంగా లేదని. ఇన్సూరెన్సంటే - చూద్దాం... చేద్దాం అని వాయిదాలు వేసేశాడు సూర్యారావు బతికున్నన్నాళ్ళూ. ఎక్కువ సర్వీసు లేదు కనుక గ్రాట్యుటీ కూడా ఎక్కువరాదు. మెడికల్ బెనిఫిట్సూ తదితరములూ వొచ్చినా అవి శ్యామలకి ఆట్టేకాలం సరిపోవు బతకడానికి.

"మీరు ఉద్యోగం చేయడమే నయమను కుంటాను- అన్ని విధాలా. మీకు అవసరమూ, అర్హతలూ, అవకాశాలూ అన్నీ ఉన్నాయి. రూలు ప్రకారం మీకు అపాయింట్ మెంట్ వొస్తుంది. ఎంతో జీవితం ఉంది ముందు...."

మొదట - తల అడ్డంగా ఊపింది. తరువాత ఓ పావు గంట నచ్చజెప్పక అంగీకరించింది, సూర్యా

రావంటే అందరికీ అభిమానం ఆపైన తను గట్టిగా ప్రయత్నించడం... నెల తిరిగే సరికి శ్యామలకు అపాయింట్ మెంట్ వొచ్చింది. ఆ రోజు - ఆమెను ఆఫీసుకి తీసుకు వెళ్లేందుకు తనే వొచ్చాడు "సిద్ధంకండి".

"నేను సిద్ధమే "

అతను తెల్లబోయాడు "ఇలాగా! ఇలాగేనా?"

ఆమె - తల వొంచుకుంది

అతను - సందేహిస్తూనే అన్నాడు. 'దుఃఖాన్ని హృదయంలో దాచుకోవాలనీ, సంతోషాన్ని పంచుకోవాలనీ అనేవాడు సూర్యారావ్. నువ్వు నవ్వితే నీతో పాటు నలుగురూ నవ్వుతారు. కాని- నువ్వేడిస్తే నీతో వొక్కరూ ఏడవరని కూడా అనేవాడు. అందుకే సూర్యారావ్ అందరికీ హితుడయ్యాడు. అందరికీ జ్ఞాపకం ఉండి పోయాడు '

తన ఉద్దేశం ఆమె కర్థమయినట్లే ఉంది లోపలికి వెళ్లి. . ముఖం కడుక్కుని చీరె మార్చుకు వొచ్చింది. మునుపటి కంటె కొంత నయంగా కనిపిస్తూంది తన జీవిని దాచుకోవలసి వొచ్చింది సూర్యారావ్‌ని ఎంతగానో ప్రేమించిన శ్యామల - యీ ెె ెం తయారవడానికి తక్కువ బాధపడి ... బలిపశువు కావాలని అలంకరించుకుంటుందా?

అది - అప్పటి . ఆరునెలల క్రిందటి కథ.

ఆడవాళ్ళు అతి త్వరగా మారిపోతారనీ.. చివరకు వాళ్ల ప్రేమలు కూడా నీటి బుడగలే అని - బ్రహ్మచారయిన తనకి తెలియదు. ఆఫీసులో ఆమెను ఎక్కువగా పలకరించడం ఆమెకే మంచిది కాదనీ, ఒంటరిగా ఉండే ఆమె యింటికి సాయంత్రాలు వెళ్లడం - ఆమెక్షేమం కోరిన వారు చేయవలసిన పనికాదనీ - తను ఆమెకి కొంచెం దూరంగా ఉంటూ వొచ్చాడు. సూర్యారావ్ మరణం తోనే తన సెక్రటరి పదవి వొదిలేశాడు

ఒక్క నెలలో శ్యామల - చాలా ... అసహ్యంగా మారి పోయింది

ఆడవాళ్ళు ఎంత తొందరగా = ఎక్కువగా - మారి పోగలరు!

గాడీ డిజయినులున్న చీరెలు . ముఖాన బొట్టు జడ మెడలో నగలు అన్నిటికీ మించి - అందరితోనూ గలగల నవ్వుతూ పూసుకుని పలికరింపులు వొక్క - తనతో తప్ప

కొత్త బిచ్చగాడు పొద్దెరగడని . కొత్తగా వొచ్చిన స్వేచ్ఛ హద్దులూ అపాయాలూ ఎరుగదు కాబోలు ఆమె - సూర్యారావనే భర్తని మరచి పోయినట్లే.. అసలు తనకి పెళ్లనేదే కానట్లే - ప్రవర్తిస్తూంటే తనకి ఆడవాళ్ళ మీదుండే విశ్వాసాలూ విలువలూ నశించి పోసాగాయి క్రమ క్రమంగా ఆఫీసులో తను వినే మాటలు.

"శ్యామల నాతో కాఫీ తాగింది గురూ!"


"ఆమె నాతో సినిమాకి వొస్తానంది

"నిన్న - అరగంట వాదించుకున్నాం ఫీక్సీలో సీరియల్ గురించి".

"శ్యామల చాలా ఫాస్ట్."

"ఐ లైక్ హర్"

అలాగ. గూఢార్థాలతో ... నీచంగా. ఆమె గురించి.. ఆఫీసులో నలుగురూ అనుకుంటుంటే తనకి గుండె కుతకుతలాడేది. ఆమె - సూర్యారావ్‌కి చాలా ద్రోహం చేస్తున్నట్లు బాధ వేసేది. అంతలోనే.. శ్యామలదీ తప్పు కాదేమో అనిపించేది. సూర్యారావ్ యిప్పుడు లేడు చచ్చి పోయాడు చనిపోయిన వాళ్ల కోసం బతికున్న వాళ్ళు చనిపోనూ లేరు, చనిపోనక్కర్లేదు ఆమె జీవితం



ఆమెయిష్టం స్వేచ్ఛా జీవి ఒంటరి తనెవరు ఆమెను శాసించడానికి?

అలాగ ఆలోచించ బోయేవాడు కాని మనస్కరించేది కాదు సూర్యారావ్ జ్ఞప్తులలోకి వొచ్చేవాడు.

అందుకే ఆమెకు తను కావాలని దూరమయ్యాడు

కాని యిప్పుడు.. ఒక్కసారి ఆమె ముందుకి వెళ్ళి గతం జ్ఞాపకం చేసి . సూర్యారావ్‌ని గుర్తు చేసి, మందలించాలన్న-

ప్రలోభానికలొంగి పోయాడు విశ్వం

ఆ యింటి వేపు నడవ కుండా ఉండలేక పోయాడు

వరండాలోనే - లోపలినుంచి మాటలు వినపడుతూంటే

ఆగిపోయాడు ఆకంఠం రామగోపాల్‌ది. రామ్‌గోపాలంటే కొలీగ్ అతనికి చాలా మంచి పేరేమి లేదు

వెనక్కి తిరిగి వెళ్ళి పోవాలనిపించింది కాని.. అదేక్షణంలో రామ్‌గోపాల్ బయటకు వొచ్చాడు అతని వెనుకే శ్యామల. రామ్‌గోపాల్ తనని చూసి కూడా చూడనట్టు చాలా హడావిడిగా.. ఎవరో తరుము కొస్తున్నట్టు వెళ్ళిపోయాడు

'రండి చాలా కాలానికి " ఆహ్వానించిదామె

"రాకూడని సమయంలో వొచ్చినట్టున్నాను. ..." ముల్లులాగ అన్నాడు

"లేదు మంచి సహయానికే .. రావలసిన సమయానికే వొచ్చారు ప్లీజ్... వొక్కనిముషం .",

నీతి – అవినీతి

పాలల్లో
నేడు
నీళ్ళు కలిశాయి
నీతి
అవినీతి సంగమించాయి!
పాలల్లో కలిసిన నీళ్ళను
రేపు
పెరుగు ప్రక్కకు నెట్టేస్తుంది!
నీతి
అవినీతి అవిశ్రాంత పోరాటంలో
నీతి
అవినీతిని నెట్టేసి
నిలకడగా నిలుస్తుంది!

—అడిగోపుల వెంకటరత్నమ్

ఎవరు మారాలి?

కూర్చోమని కుర్చీ చూపి –లోపలికి వెళ్ళింది

ఎందుకో అతని కర్థ మయినట్లనిపించింది. కోపం రాలేదు కానీ జాలి వేసింది

ఆమె టీ పట్టుకుని వొచ్చింది. ఒకనిముషంలో కాదు అరు నిముషాలలో. ఆమెను చూసిన అతనికి సారి కోపం వొచ్చింది.

మనుషులు చెడ్డవాళ్ళయినా క్షమించ వొచ్చు కానీ – అబద్ధాలాడే వాళ్ళూ నటించే వాళ్ళూ ఎంత మాత్రమూ క్షమార్హులు కారు– అనుకున్నాడు మనసులో టీ – అతనికి రుచించడం లేదు విషంలా అనిపిస్తూంది

మీరు వొచ్చి చాలా కాల మయింది నాకు ఉద్యోగం వొచ్చే వరకూ ఏం వొచ్చారో వారు చనిపోయాక. ఆతరువాత ."

అతను తన చాలా కోపాన్ని దిగమింగు కుందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు ఆ మాటకొస్తే – తనెవరు? ఆమె ఎవరు? 'సూర్యారావనే వంతెన కూలిపోయాక– ఆమెకీ తనకి మధ్య ఏ సంబంధం మిగిలిందని తన కామెను మందలించే అధికారం కానీ అవసరం కానీ మిగిలి ఉంది?


"నేను సూర్యారావ్‌ని మరచిపోలేక పోయాను– మి అంత త్వరగా" ఏదో బలహీనత ... ఆ చివరి – విషపు బాణం లాటి మాటను అనకుండా ఆపలేక పోయింది. ఆమె గుండెలలోకి గురిచూసి వేయ కుండా నిలువనిచ్చింది కాదు


ఆమెకళ్ళల్లోకి నీళ్ళు వొచ్చాయి ఐనా – చిరునవ్వు నవ్వింది –అతని అజ్ఞానానికో ెందర పాటుకో జాలి పడుతున్నట్టు 'నేన మరిచి పోలేదు– నిజంగా మీరు నమ్మగలిగితే అంది


"మిమ్మల్ని చూసే వారు నమ్మలేర్నాట


"నన్ను చూస్తున్న వారు – నమ్మాలి నిజాన్ని నమ్మదలచుకుంటే

"అంటే?" అతని కర్థం కాలేదు శ్యామల









ఏమిటంటున్నది? ఆమె ఎంత అబద్ధాలకోరూ. నటి. నంగనాచి ఐపోయింది! కాకపోతే యీ వేషము నటనా ఏమిటి? ఆఫీసులో.. అందరి ఘుంగ- .కిల. కలకల... మాటలు.. గలగల నవ్వులు . ర. గురంగుల చీరెలు" అలంకారాలు సీతాకోక చిలుక.. ఔను ఆఫీసులో శ్యామల – సీతాకోక చిలుక. ఇప్పుడు .. తనని వంచించడానికి గొంగళి పురుగు వేషం వేసింది నిరాభరణంగా... తెల్లచీరెలో... బొట్టూ అవీ లేకుండా. నిజంగా – విధవలాగ . నటన!

'మీరు – నన్ను చూస్తున్నారుగా." అందామె – యింకా తనని మోసం చేయడానికే పూనుకున్నట్లు.

"ఒక అంగ్లోక్తి ఉంది. ఒకరు – వొకరిని – వొకసారి వంచించ గలరు ఒకరు – అందరినీ – ఒక సారి మోసగించ గలరు కాని ఒకరు అందరి నీ అన్ని సార్లూ మోసగించ లేరు."

మోసం అనేదాన్ని నేర్పింది మీరే దాని వెనుక వొచ్చే పరిణామాల గురించి చెప్పనయినా చెప్ప కుండా... హెచ్చరించ నయినా హెచ్చరించకుండా" బాణం లాగ తగిలిందామె మాట అతనికి. "నేనా!" నిర్విణ్ణుడయ్యాడు.

"మీరే !... నేను నాలాగ... నిజమయిన నాలాగ ఉండేదాన్ని – మీరానాడు అలాగ– ఆ సలహా... అజ్ఞ. యివ్వకపోతే...."

"నేనేం సలహా .. అజ్ఞ యిచ్చాను?"

'మొట్ట మొదటి రోజు – ఆఫీసులో చేర బోడానికి. నేను నాలాగా బయలు దేరబోతే – మీరే మన్నారు?"

"ఏమన్నాను?" నిజంగానే అతనికి జ్ఞాపకం లేదు.

"దుఃఖాన్ని హృదయంలో దాచుకోవాలి. ప్రదర్శించ కూడదు. నువ్వు నవ్వితే నీతో నలుగురు నవ్వుతారు కానీ నీ ఏడుపుతో ఒక్కరూ శ్రుతి కలరు. ఈ ప్రపంచంలో అహ్లాదకరంగా కనిపించడం ప్రతి మనిషి విధీ. రూపం – ఎదుటి వారికి నీరసం కలగ జెయ్యకూడదు..."

అతను త్రుళ్ళి పడ్డాడు నిజమే. అలా అన్నట్లే గుర్తు. కాని .

"దాని అర్థం యిది కాదు–"

"ఏది కాదు?"

"భర్త చనిపోయిన మీరు – ఏమగవాడి వెనుక నయినా పడడానికి సిద్ధమే అన్నట్లు.. "

'విశ్వం!" భరించ లేనట్లరిచిందామె. "అర్థం చేసుకో లేక పోయింది నేను కాదు."

"మరెవరు?"

"మీ –– మగజాతే."

"అంటే?"

"వాతావరణాన్ని నిరుత్సాహ పరచకుండా.... కొంచెం అలంకరించుకుని... ఆనందం నటిస్తూ... నలుగురితో నూ సరదాగా ఉండడమనే నా అభిప్రాయాన్ని... నటనను.. అర్థం చేసుకోలేక పోయారు ఆఫీసులో వాళ్ళు అపార్థం చేసుకుని... "

... "రామ్‌గోపాల్ ఒక ఉదాహరణ".

విభ్రాంతుడై చూస్తున్నాడు విశ్వం.

"నేనేదో మగవాడికోసం వాచిపోయి – వాళ్ళ వెంట పడుతున్నట్లు తీసుకుని ... యింటికి కూడా వొచ్చేస్తుంటే..."

తప్పెవరిదన్నట్లు చూసింది శ్యామల – సూటిగా.

ఆమెకంఠంలోని... కళ్ళలోని... నిజాయితీ– ఆమె అసలు స్వరూపం యిదే అని చాలా నొక్కి చెబుతున్నా – కాదేమో .. ఆఫీసులో కనిపించేదే... సీతాకోక చిలుకదే అసలు రూపమేమో అన్న అనుమానం యింకా అతన్ని ఏ మూలో పట్టి పీడిస్తూనే ఉంది.

ఆ సంఘర్షణలోంచి...ఏది సత్యం? ఏదసత్యం? అన్న మీమాంసలోంచి... వొక... మానవత్వంతో కూడిన... సానుభూతితో నిండిన... సత్యంతో ప్రకాశిస్తున్న సలహా వొకటి... అతని ప్రమేయమూ ప్రయత్నమూ లేకుండానే బయట పడింది.

"శ్యామలా!" మెల్లగా పిలిచాడతను.

అమె అతని ముఖంలోకే చూస్తోంది... యీసారేం సలహా యిస్తాడో అన్నట్లు.

"ఈ మాటలు నేను లోగడ చెప్పే ఉంటాను అవే మళ్ళీ చెబుతూన్నా వాటి అర్థమూ వేరే, సందర్భమూ వేరే. సరిగా అర్థం చెసుకొండి దయచేసి.

పోయిన వాళ్ళతో పోలేము. పోము. బతకాలి. తప్పదు. బతకవలసి వొచ్చినప్పుడు ఎవరికోసం వాళ్ళు బతక గలరే కాని – చనిపోయిన వాళ్ళ కోసం ఎవరూ బతకలేరు అనవసరం కూడా అలాగ.

శ్యామలా! సూర్యారావ్ చనిపోయాడు
మీరు – జీవించి ఉన్నారు.

మీ జీవితం మీదే కాని మరెవరిది కాదు. పురుషాహంకారం నుంచి బయటకు వొచ్చి చెబుతున్నాను. మనస్ఫూర్తిగా. మీ జీవితాన్నీ భవిష్యత్తునీ మీ యిష్టం వొచ్చినట్లు మలుచు కొండి. ఆస్వతంత్రమూ, అధికారమూ, హక్కూ– అన్నీ మీకున్నాయి. ఈ లోకం అద్దంలాంటిది మనుషుల ప్రతిబింబాలు తారుమారుగా. కుడి ఎడమగా. . ఎడమ కుడిగా అలాగే కనిపిస్తాయి యీ అద్దంలో. డోంట్‌కేర్.

మీరు – ఎవరో చేసిన బొమ్మ కారు. జీవమున్న మనిషి. కోరికలు....యిష్టాలు.. అయిష్టాలు.. అన్నీ కలిగిన మనిషి మీరు. మీ జీవితం మీదే తప్ప యితరుల దెంతమాత్రమూ కాదు.

దయచేసి – గతం మరచి పొండి నేను వొస్తాను..

ఆమెఅభ్యర్థనను కూడా వినిపించు కోకుండా – గబగబ యివతలికి వొచ్చేశాడు విశ్వం. అతనికి చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. తనే ఆశ్చర్య పోయేంత గా తను ఎదిగి పోయినట్లనిపిస్తూ... చిత్రంగా ఉంది.

ఒక మంచి పని చేసినట్లు మనసుకి సంతోషంగా ఉంది. నిర్మలంగా అయిన హృదయంతో... అతను నడవ సాగాడు.

ఎదురుగా .. నిండుగా ఉదయిస్తున్న పున్నమి చంద్రుడు. మెల్లగా వొస్తున్న వెన్నెల. □

హైదరాబాద్ నోట్‌బుక్

ముఖ్యమంత్రి దర్శనీయాలు :-

మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావు పెక్కు తీర్థ యాత్రలు చేశారు, విదేశాలు పర్యటించారు అక్కడి అందాలు ఆకళింపుకొన్నారు పరిశుభ్రతకు పరవశులయి వుంటారు అక్కడ వీధిలో ఒక్క మురికి కాయితం ముక్క పడితే, వెంటనే తొలగించే విధానానికి విస్తుపోయి వుంటారు అలాటి వారు మన జంటనగరాలలోని కొన్ని ప్రాంతాలను కొన్ని వేళల్లో అన్ని ప్రాంతాలను అన్ని వేళల్లో చూడడం అవసరం ఆయన దృష్టి ప్రసరిస్తే, ఆ ప్రాంతాలు అపూర్వమైన అందాలు సంతరించుకొంటాయేమో! ఎందుకంటే, ప్రతి అంతర్జాతీయోత్సవానికీ, ప్రతి జాతీయోత్సవానికీ, జంట నగరాలు బాగు పడడం సంప్రదాయం అంతే కాక, పెద్ద వారు ఎవరైనా విజయం చేస్తే, వారు పర్యటించే ప్రాంతాలు పరిశుభ్రం కావడమూ ఆచారం పండగలకు ఇళ్ళు అలికి అలంకరించినట్టు పెద్దలు వస్తే, జంట నగరాలలో కొన్ని ప్రాంతాలు కళ కళలాడుతాయి కనుక ముఖ్యమంత్రి వారాని కొకసారి, లేక నెలకొక సారి ఒక ప్రాంతాన్ని తిలకిస్తే బాగుంటుంది అలాటి ప్రాంతాలను కొన్నింటిని నా జ్ఞాపకం కొద్దీ పేర్కొనడం భావ్యమని భావిస్తున్నాను ఆయనకు స్వాగత మిస్తూ, ఆబిడ్స్ సర్కిల్ మొగల్ నాంపల్లి స్టేషన్ రోడ్డుకు పోయే దారిలోని స్వాగత్ హొటల్ పక్క సందు దృశ్యంతోనే ప్రారంభిద్దాం ఆ సందులోని మురికి సందునుంచి వచ్చే చెడు కంపు దశదిశలు వ్యాపిస్తుంటాయి మన పురాణాలు తెలిపిన 84 లక్షల జీవరాశులలో అటవీ మృగాలు తప్ప తక్కిన జీవరాశులన్నీ అక్కడే పుడుతాయి, పెరుగుతాయి, గిడుతాయి దానితో ప్రేక్షకులకు జీవ శాస్త్ర విజ్ఞానం, సహజీవన సామరస్య మూల్యం మొదలయిన అమూల్య విషయాలు తెలుస్తాయి. అక్కడి నుంచి మరొక ప్రాంతం బహదూర్‌పురా అక్కడ ఒక వైపు మరమ్మతవుతున్న వాహనాల భాగాలు, వాటి నుంచి కారుతున్న తైలాలు, సాంకేతిక నిపుణులు వదలి పెడుతున్న తుక్కు. ఇరుగు పొరుగు వారు వేస్తున్న పెంట కుప్పలు - ఈ అపూర్వ ద్రవ్య సమ్మేళనం వల్ల ఉద్భవించే అపూర్వ దుర్గంధం ఆఘ్రాణిస్తే ఇక పునర్జన్మ గంధం వుండదని నా తత్త్వ వేత్త మిత్రుడు ఒకడన్నాడు గాంధీ నగర్‌కు వెళ్ళుదాము అక్కడ ఒక స్కూలు ఎదుట పార్కు ఉంది పార్కులో సగం ఆక్రమించుకొన్న పరిశ్రమ వేత్తలు పిడకల పరిశ్రమ పెట్టారు పిడకలు ఒక వైపు ఎండిన పిదప, మరొక వైపు ఆరడానికి తిప్పి పెడతారు. వాటిలో లుకలుకలాడే పురుగులు మనకు ఈ సంసారంలో చిక్కుకున్న జీవుల ఆవేదనను వివరిస్తాయి. జీవుడు స్వతః పరమాత్మ అంశ కాని, ఆ పరమాత్మ భౌతిక శక్తి అయిన మాయతో మోహితుడై సంసారంలో చిక్కుకొని, పేడలోని పురుగులాగ విలవిలలాడుతాడట. ఈ విషయాలను ముఖ్యమంత్రి స్వయంగా చూస్తే, ఆచార్య నిరపేక్షంగా అనుభవ వేదాంతం సంపాదించ వచ్చు బర్కత్‌పురాలో కీర్తి శేషులు శ్రీ అంజయ్య ఇంటి పరిసరాలలో, బాలల అకాడెమీకి వంద గజాలలో ఒక పార్కు ఉంది. పార్కుల ఉద్దేశం ఇళ్ళు ఇరకాటంగా కడితే కలిగే అనారోగ్యాన్ని తొలగించడానికి మధ్యన ఆరుబయలు, పసి వారికి ఆటస్థలం, పెద్దలకు వాహ్యాళి స్థలం మొదలయిన సౌకర్యాలు కలిగించడం. ఈ పార్కు చుట్టూ పెంటకుప్ప తొట్టు కొంత భాగంలో ఏదో పరిశ్రమ - పిడకల వంటిదే. ఆ పార్కును మూసివేస్తే, మరి పది ఇళ్ళు కట్టవచ్చుగదా! ఆ పార్కు నాకు పంచాగ్ని మధ్యంలో తపస్సు చేసే తపసిలా కన్పిస్తుంది మానవుడు తనను ఎన్ని కష్టాలు చుట్టు ముట్టినా పట్టించుకోకుండా తన పనులు తాను కొన సాగించాలని, ఆత్మకు ఏదీ అంటదని, పరమాత్మ విస్ఫులింగమైన జీవుడు ఎప్పటికీ ఆరిపోడని ఈ పార్కు మనకు నిరూపిస్తుంది. ఎవరైనా ఒక్కసారి చార్‌మినార్ నుంచి 84 వ బస్సుదారిలో పురానాపుల్‌కు యాత్ర చేయాలి. దానితో ఏ జన్మకూ నరకయాత్ర చేయనక్కరలేదు నా పిచ్చిగాని ఈ జన్మలో చేస్తే ఇక నరకమే లేనప్పుడు, ఏజన్మకూ అని అనడం ఏం సబబు? హైదరాబాద్ నగర నడి బొడ్డులోని మొఅజ్జం జాహీ మార్కెట్ మీదుగా, అక్కడి జాంబాగ్ పళ్ళ దుకాణాలు చూచి మీర్ ఆలం మండీకి పోదామా? జాంబాగ్ పళ్ళదుకాణాల ప్రాంతం ఎన్ని ప్రభుత్వాలు మారినా, మారదు. కుళ్ళిన పళ్ళ పోగులు, వాటిని భక్షిస్తున్న శ్వసూకర గార్దభాదులు, అక్కడ తిష్టవేసి పళ్ళు అమ్ముతున్న వ్యాపారులు ఆ మురికి పెంటల మీదే టోకు వ్యాపారం బేరమాడుతున్న బేహారులూ- అబ్బబ్బ- అబ్బబ్బ ఏమి దృశ్యం. శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిందతే - అన్నారు పెద్దలు. జామబాగ్ మార్కెటం దృష్ట్వా పునర్జన్మ నవిందతే - అని నేనంటాను. ఎందుకంటే అక్కడి వాసనలు మన త్రికాలాల దురితాలను రూపు మాపి ముక్తినికి ప్రసాదిస్తుంది. ముక్తినికి పునర్జన్మ ఏది? మూసీనది హైదరాబాద్ నగర మంతటా వయ్యారంగా తిరుగుతూ ఎంతో అందాలు చిందుతున్నది. కాని, దానిని మనం మురుగు కాల్వగా మార్చాము. దాని గట్టుమీదే భవనాలు కడుతున్నాము. అక్కడ కాపురం వున్న వారి జీవితంలో ఇమే గంధాః- సుగంధాః- అని సకలారాధనలు జరుగుతుంటాయి నిరంతరం ఆ గాలిపీలుస్తున్న దోమల్ గూడ మొదలు దిల్‌సుఖ్ నగర్ వరకు వసించే వారికి రకరకాల రోగాలు వస్తాయంటే ఆశ్చర్యమేముంది? కాని, ఈ రోగాల వల్ల భావ రోగాలు సమసి పోతాయని, వారికి నిత్యత్వం తప్పదని అనిపిస్తుంది మదీనా బిల్డింగ్ నుంచి, చార్‌మినార్ వరకు ఇరుపక్కల వున్న సందులలో ముఖ్య మంత్రి ఒకసారి పర్యటించాలి. అడుగడుగుకు పెంట కుప్పలే. అవి - తీసి వేసే దిక్కు లేక రోడ్లంతా వ్యాపిస్తూ ఉంటాయి. వాటిని తొక్కుతూ పోవాలి. వర్షాకాలంలో చూడాలి వాటి సొంపు. కంపు. పిల మండల వరకు పాదాలు మురికిలో దిగిపోతూ నడుస్తున్నప్పుడు స్కేటింగ్ చేసి నట్టుంటుంది బహదూర్‌పురా నుంచి ఉప్పరపల్లికు వెళ్ళేదారిలో నడుద్దాం ఏమిరోడ్డు ! ఏమి రోడ్డు! బస్సులో ప్రయాణం ఒంటెద్దు బండి ప్రయాణాన్ని తలపిస్తుంది ప్రతి అడుక్కూ గతుకే, చిన్నది, పెద్దది కిషన్ బాగ్ దాటి ముందుకు సాగితే, కుడి వైపున ఒక పాత దిగుడు బావి వుంది అక్కడ రోడ్డు రెండు బళ్ళు ఒకేమారు వెళ్ళలేనంత ఇరుకు చీకట్లో బస్సు పొరపాటున ఆ బావిలో పడిపోతుందేమోనని, నేను అటు వైపు వెళ్ళినప్పుడంతా గుండెలు అరచేతో పట్టుకొని కూర్చుంటాను. దిల్‌సుఖ్ నగర్ బస్సు టెర్మినస్సు, కూకట్‌పల్లి బస్సు టెర్మినస్సులు ఆదర్శ ప్రాయాలు గతుకులు గుంటలు మాత్రమే కాదు, శ్రీనాథుడు వర్ణించినట్టు - పసి బాలుర శౌచాదులు వడలు, మురుకులు, జీళ్ళు అమ్మేవాళ్ళు అక్కడే ఎటుపోతాయో తెలియక అడ్డదిడ్డంగా కదలే బస్సులు, ఆత్రంగా వున్న ప్రయాణీకులు అడిగినా, బతిమాలినా చెప్పని రవాణా అధికారులు, పిల్లల ఏడ్పులు - రణరంగాలులా వుంటాయి. కొంచెం వ్యవస్థ చేస్తే ఎంత బాగుండును? రోడ్ల మరమ్మతు ప్రహసనం గురించి ముఖ్యమంత్రికి రెండు మాటలు మనవి చేయాలి రోడ్ల మరమ్మతు వారికి, టెలిఫోన్ విద్యుచ్ఛాఖల వారికి ఏనాడూ సయోధ్య ఉన్నట్టు కనిపించదు రోడ్డు మరమత్తుకాగానే తవ్వడానికి పూనుకుంటారు కొన్ని చోట్ల మరమ్మతు బలేగా వుంటుంది! కంకర, గరుసు లారీలలో వచ్చి పడుతాయి. రోడ్డు మరమ్మతు వాళ్ళు వాటిని రోడ్డు వార్లలో చదరంగా, దీర్ఘ చతురస్రా కారంగా పోగులు చేస్తారు. అంతే, అవి నెలల తరబడి అట్లాగే వుండి, వీధుల నిండా పరుచుకొని పోతాయి. దానంతట అదే మరమ్మతు అవుతుంది. పరుచుకున్న గరుసు మనుష్యుల, వాహనాల తొక్కిడికి అణగి పోతుంది. రోడ్ రోలర్ అవసరమే లేదు. ఇదంత జరగడానికి సంవత్సరం పడుతుంది. కాని, దానికి సంబంధించిన అధికారులు కదలరు, మెదలరు. కానున్నది కాక మానదు- అనే విధిసిద్ధాంతాన్ని నమ్మినట్లున్నారు. విధి బలీయం కదా! ఇది భగవద్గీతలో చెప్పిన, కర్మ అకర్మ వికర్మలను మనకు కరతలామలకం చేస్తుంది. వికర్మ చేయకపోవడం నైష్కర్మ్యమవుతుందా? అదే సాధన చేస్తున్నారేమో రోడ్ల శాఖ వారు ఇక సికిందరాబాద్ లోని మోండా మార్కెట్ కథేవేరు అది దేనికి ప్రతి రూపమో నిర్ణయించ లేక పోతున్నాను. ఏమైనా జంటనగరాల మురికి సందులు పౌరులకు తత్త్వ బోధచేస్తూ, ముముక్షువులను చేస్తున్నందుకు తత్త్వ చింతకులందరూ కృతజ్ఞత చూపాలి. ముఖ్యమంత్రి వాటిని సందర్శిస్తే, వారి కృతజ్ఞత సఫలమవుతుంది.

ఉపశ్రుతి :-

చూచారా, మనకు ఫస్టు మార్కు వచ్చింది? అన్నారు మిత్రు లొకరు. దేంట్లో?- అన్నాను. నిరక్షరాస్యతలో - , అన్నాడు ఆయన. దాంట్లోనే కాదు, అపరిశుభ్రతలోను, రోగాలలోను మనదే ఫస్టు మార్కు!- అన్నారు నా మరొక మిత్రులు,

-తిరుమల రామచంద్ర

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

సీరియల్స్

విమలాగణేశ్ గారి "పావని" సీరియల్ చాలా బాగున్నది. విజయ, పావనిల కష్టములు తొలిగి సుఖముగా వుండవలెనని కొరుకుంటున్నాను.

–జి నరసింహస్వామి, సత్తెనపల్లి

★ ★ ★

'బ్యూటీ క్వీన్ రాధ" ముఖచిత్రం (7–13 నవంబర్ 86) తో వెలువడిన మన పత్రిక చాలా అందంగా ముస్తాబయి మాకందింది. క్రొత్త సీరియల్ "ఒడిలో చెలి మోహనరాగం"లో పల్లెటూరి వాతావరణం చాలా చక్కగా వివరించారు.

–పోలోజు వెంకటాచారి, హైదరాబాదు

★ ★ ★

కొత్త సీరియల్ 'ఒడిలో చెలి మోహనరాగం' ప్రారంభం కానే నన్ను ఆకట్టు కుంది మంజీర, పక్షిల కథ సుఖాంతం అవ్వాలి

–మ చింశెటి శినివాసు, పురుషోత పల్లి

★ ★ ★

సర్వాలంకార భూషితురాలైన 'రాధ' ముఖచిత్రం రమణీయంగా ఉంది. "కరిగిన శిల" ముగింపు మాకెంతగానో నచ్చింధి "ఒడిలో చెలి మోహనరాగ్గం" ప్రారంభంలో నే మమ్మల్ని ఆకట్టుకుంది.

–కొండమ్మూరి శ్యామ,గుత్తెనదిపి

★ ★ ★

సంకెళ్లివరికి సీరియల్ చాల బాగున్నది. పావని, కరిగిన శిల, నిశ్శబ్ద సంగీతం సీరియల్స్ కూడ నన్ను అకట్టు కొన్నవి. అవి చదువుచుంటె మనసులో చెప్పలేని బాధ ఒక ప్రక్క, ఒక ప్రక్క ఏమౌ తుంది అని ఆరాటుము.

–కాళిశెట్టి నాగారాజకుమారి, రామసముద్రం

★ ★ ★

"అష్ట లక్ష్మి వైభవం"లో రాధ ముఖ చిత్రంతో వెలువడిన సంచిక చూడ ముచ్చటగా ఆనందాన్ని కలుగ జేస్తోంది.

"నిశ్శబ్ద సంగీతం" పాఠకుల హృదయాలను అకట్టుకుంటోంది. ఈ సంచికతో ఆడదాని జీవితం గురించి రచించిన ఐదు వాక్యాలు స్త్రీ లో కానికి కను విప్పు కలిగింప చేస్తాయి.

–తిగావరపు నాగలక్ష్మి, గుల్లపూడి

★ ★ ★

అందాల నటి మరియు అభిమానతార అయిన "రాధ" ముఖ చిత్రం కల ఈ వారం పత్రిక ఆకర్షణీయంగా ఉంది.

"ఒడిలో చెలి మోహనరాగం" సీరియల్ శైలి ఆకట్టుకుంది.

–సాయిని రాజా, నేలకొండపల్లి

★ ★ ★

రాధ ముఖచిత్రంతో వెలువడిన 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' చాలా బాగుంది. 'కరిగిన శిల' ముగింపు చాలా బాగుంది. "ఒడిలో చెలి మోహనరాగం" సీరియల్ ప్రారంభం చాలా బాగుంది."పావని" చాలా ఇంట్రెస్టింగ్ గావుంది.

–సుతారం పోతులూరయ్య, స్వరాజ్యం, చెరువుకొమ్ముపాలెం

★ ★ ★

ఈ వారం ప్రారంభమయిన "ఒడిలో చెలి మోహన రాగం" మా యింటిల్లిపాదిని అకట్టుకుంది. ఆరంభంలో నే ఇంత అహ్లాదం గా ఉన్న ఈ సీరియల్ ముందు ముందు ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో, ఎంతగా మమ్మల్ని అలరిస్తుందో అనిపిస్తోంది. శైలి చాలా బావుంది.

–కె. మధుసూదనరావు, నెల్లూరు ☐



దూరదర్శనం

లత

శనివారం (8–11–86) ఒకటి నలభై అయిదుకే దృశ్యమానం ప్రారంభం అవుతూనే 'ఘర్ బాహర్' అనే కార్యక్రమం దృశ్యమానమవుతుంది. ఆలీ బకర్ అనే ఆయనా అరుణ అనే మనస్తత్వ శాస్త్రజ్ఞులు దాంపత్యంలో అవక తవకలు మంచి చెడులూ మధుర సంసారం వగైరాల గురించిన చర్చ ఇది– మొగుళ్ళ కళ్ళకు గంతలు కట్టి ప్రశ్నలడిగింది నిర్వాహకురాలు 'అది మాత్రం స్త్రీలకి ఉషారయిన పని, బాగానే ఉంది. ఒక అట్ట మీద 'నో' అని ఒక వైపూ 'యస్' అని ఒక వైపూ ఉంది. భార్యలు అవి చూపించారు నిర్వాహకురాలికి. దాన్ని బట్టి ఆవిడ మగధీరుల మనస్తత్వం అంచనా వేసింది. ఈ కార్యక్రమం యొక్క ప్రయోజనం టి వి. వారు ఏమని ఊహించారో వారికే తెలియాలి– ఆడవాళ్ళు తెలివిగా భర్త మంచి వాడనే చెప్పారు. గంతలూ అట్టలూ ప్రయోగించి భార్యా భర్తలు సంసారంలో సమానం అని తేల్చారు. ఈ కార్యక్రమం , కాలం గడపటానికి టి. వి. నిర్వాహకులకు తోచిన కార్యక్రమం. తరువాత అడవాళ్ళు మేకులు కొట్టడం– మొగవాళ్ళు చపాతీలు ఒత్తటం కూడా చూపించారు. సెలవు దినాల్లో పని మార్పిడి అన్న మాట ఇది ఇంటా – బయటా కార్యక్రమం.

యూత్ ఫోరం – యువ మంచ్. భారత యువతీ యువకుల గురించి –– సైకిలు మీద గ్రామ గ్రామాలు తిరిగి దేశ దర్శనం చేయటం– ఏదో గ్రామంలో విశ్రాంతి తీసుకోటం. గాంధీ అడుగు జాడల్లో బాబా అనే ఆయన నడుస్తున్నాడు. సైకిలు మీద గాంధీ బొమ్మ బాగుంది. నా ఉద్దేశ్యం గాంధీజీయే సైకిలు తొక్కారు. బాబా రూపం అనంతరం క్రాఫుతో బాగానే కనపడింది. ఇది యువమంచ్. ఈ సైకిలు యాత్ర వలన భారత యువకుల్లో ఆత్మ విశ్వాసం కలుగుతుందని బాబాగారి విశ్వాసం – ఏమైనా గాంధీజీ సైకిలు తొక్కటం బొమ్మలో నయినా ఇదే మొదటి సారి చూపటం అభివందనం గాంధీజీకి.

ఎంగల్‌తాయి భారత తాయి ఎంగల్ నాడు భారత నాడు. అని నినాదం అయిన తరువాత గుజరాతీ గంతుల నృత్యం చూపించారు. అన్ని భాషలూ సమానం మరి. ఈ కార్యక్రమాన్ని గురించి ముందు పరిచయం చేయటం అవసరం గనక చేస్తున్నాను.

"ఖరి ఖరి " సీరియల్ నాటిక– ఈ కార్యక్రమం స్టేఫ్రీ సప్లయి చేసే జాన్సన్ కంపెనీవారు సమర్పిస్తున్నారు స్టే ఫ్రీ అంటే స్త్రీల అవసర వస్తువు, అర్ధం అయిందను కుంటాను – యజమానులు లేనప్పుడు వచ్చిన దౌర్జన్యపు అతిధులకు పని వాళ్ళు బుద్ధి చెప్పటం ఈ వారపు కథ – రామ్‌దిన్ అనే నౌకరు చాలా తెలివైనవాడు– కాని నిజంగా ఒచ్చిన చుట్టాన్ని గుర్తు పట్టలేక కొంచం అవమానంగా మాట్లాడతాడు– కాని చివరకి బొంబాయిలో చుట్టం అంటే నమ్మటానికి లేదు అంటాడు రామదిన్ - వాడిని నోరు మూయమంటారు. చివరకి ఇంకా ఉంది.... అని ఈ భాగం ముగించాయి రచన –లారి – ఒక అరడజను భాటియాలు కలిసి దీన్ని మనకి ఇస్తున్నారు.

"మర్చంట్ ఆఫ్ వెనిస్" సీరియల్ నాటిక షేక్స్‌పియర్ నాటికల పుస్తకం మీద ఆయన బొమ్మతో ప్రారంభమయింది. పట్ట భద్రులందరికి షేక్స్ పియర్ సుపరిచిత మహా కవి నాటక కర్త. ప్రపంచ ఖ్యాతిగన్న ఈ మహానాటక కర్త నాటకాల్లో వెనిసు వర్తకుడు చాలా ప్రసిద్ధ మయినది అంటోనియో పెళ్ళికోసం షైలాక్ దగ్గర అప్పు తీసు కోటం. పోర్షియా ఆవేదన. క్రిష్టియన్స్ అంటే షైలాక్‌కి ఉన్న అసహ్యం. అతని కూతురు డబ్బుతో సహా ప్రియుడితో లేచి పోవటం – వరకూ ఈనాడు దృశ్యమానమయింది. షేక్స్ పియర్ అభిమానులూ ఆంగ్ల భాషా పరిచయం ఉన్న వారందరూ ఆనందించేట్టు ఈ మంచి నాటకాన్ని ప్రారంభించిన టి. వి వారు అభినందనీయులు అప్పుడప్పుడు వారు మంచి కార్య క్రమాలు ఇస్తారనటానికి ఋజువు "మర్చంట్ ఆఫ్ వెనీస్". ☐

కనమలూరు వెంకట శివయ్యకి ఉత్తమ సేవా పతకం



తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ శ్రీ కనమలూరు వెంకట శివయ్యకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తమ సేవా పతకం లభించింది. రాష్ట్రావతరణోత్సవాల సందర్భంగా నవంబరు 1న శ్రీ వెంకట శివయ్యకి ఆ పతకాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అందజేసారు. ఉద్యోగ ధర్మాన్ని పవిత్ర భావంతో నిర్వహిస్తూ అసామాన్య కృషి చేసినందుకు ఆయనకి ఈ పతకం లభించింది.

అవీ-ఇవీ-అన్నీ

రసమయి అఖిల భారత స్థాయి నాటికల పోటీలు

సాహితీ సాంస్కృతిక సంస్థ 'రసమయి' తృతీయ వార్షికోత్సవాల సందర్భంగా తెనాలిలో అఖిల భారత స్థాయిలో నాటికల పోటీలు 1987 ఫిబ్రవరి 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరుగుతాయి. 5వ రోజున రసమయి తృతీయ వార్షికోత్సవ వేడుకలు, "విశిష్ట వ్యక్తి - 1986 అవార్డు "ప్రదానం, ద్వితీయ "తెలుగు సినిమా అవార్డుల" ప్రదానంతో పాటు, నాటికల పోటీలలో విజేతలకు కూడా బహుమతులు ఇవ్వటం జరుగుతుంది. ప్రాథమిక పరిశీలనలో ఎన్నికయి, ప్రదర్శనకు నోచుకున్న ప్రతి నాటికకూ 600/- రూపాయల పారితోషికం యివ్వబడుతుంది. ఇదికాక ఉత్తమ ప్రదర్శనకు 1250/- రూపాయలు, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు 1,000/- రూపాయలు నగదు పారితోషికమే కాక, శాశ్వత షీల్డులు కూడా యివ్వటం జరుగుతుంది. ఇవికాక ఉత్తమ దర్శకుడు, రచయిత, నటుడు, నటి, హాస్యనటుడు, క్యారెక్టర్ ఏక్టర్ బహుమతులు కూడా ఉంటాయని ఆ సంస్థ నిర్వాహకులు తెలియ చేస్తున్నారు. ఈ పోటీలలో పాల్గొన దలచిన నాటక సమాజాల వారు చివుకుల రామేశ్వర్, ప్రధాన కార్యదర్శి, రసమయి, తెనాలి-522201 అన్న చిరునామాకు రాసి వివరాలని తెలుసుకోవచ్చు.

మినీ కథల పోటీ

మినీ కథ రచన ప్రోత్సహించాలనే అభిప్రాయంతో "తిరుపతి ఇండియన్ బాలె థియేటర్" వారు సంక్రాంతి సందర్భంగా మినీ కథల పోటీ నిర్వహిస్తున్నారు. మొత్తం మూడు బహుమతులు ఉంటాయి. విజేతలని సత్కరిస్తారు. తెలుగు జీవన విధానాలకు దర్పణం పట్టే ఇతివృత్తం కలిగిన కథల్ని 3-4 అర తావులకు మించకుండా డైరెక్టర్, ఇండియన్ బాలె థియేటర్, బేరి వీధి, తిరుపతికి డిసెంబరు 30లోగా పంపవలసినదిగా కోరుతున్నారు. వివరాలకి పై చిరునామాకి రాం చ్చు. □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667


"పున్నమి చంద్రుడు"లో
సుహాసిని

ANDHRA SACHITRA VARA PATRIKA
28 November 4, December, 86

